# SYNOPSIS OF THE Ph.D THESIS

## TOPIC

# NALGONDA ZILLA GRAMANAMAMULU

## CHARITRAKA BHASHA PARISEELANA


*By*

**GANTEPANGU SRINIVASU**

*Supervisor*

**Dr. PILLALAMARRI RAMULU**


A thesis submitted to the University of Hyderabad
in full period of the requirement for the award of
Doctor of Philosophy in Telugu


**DEPARTMENT OF TELUGU**
SCHOOL OF HUMANITIES
UNIVERSITY OF HYDERABAD
HYDERABAD-500046.


**JUNE - 2009**

పిహెచ్.డి. పట్టా కోసం

1

హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖకు సమర్పించిన

సిద్ధాంత వ్యాససార సంగ్రహం

# నల్లగొండ జిల్లా గ్రామనామములు

# చారిత్రక–భాషా పరిశీలన


పరిశోధకుడు

**గంటెపంగు శ్రీనివాసు**

పర్యవేక్షణ

**పిల్లలమర్రి రాములు**

**తెలుగు శాఖ**

**హైదరాబాదు విశ్వవిద్యాలయం**

**హైదరాబాదు**

# పరిశోధన - పరిచయం

1

## పరిశోధనాంశం : నల్లగొండ జిల్లా గ్రామనామములు

## చారిత్రక - భాషా పరిశీలన

మన విశ్వవిద్యాలయాలలో తెలుగు భాషా సాహిత్యాలపై పరిశోధనలు చాలా జరుగుతున్నాయి. పరిశోదకులు వివిధ అంశాల మీద సిద్ధాంత గ్రంథాలు సమర్పిస్తున్నారు. విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలను అన్నింటిని పరిశీలించటం వలన, తెలుగులో సాహిత్యం ఆధారంగా వివిధ అంశాల మీద చాలా పరిశోధనలు జరుగుతున్నాయి. తెలుగులో భాషా విషయక పరిశోధనలు చాలా తక్కువగా జరుగుతున్నాయి.

భారతదేశంలో స్థలనామములకు సంబంధించి మొదట పాశ్చాత్యులు చాలా కృషి చేసినారు. దక్షిణ భారతదేశంలో మెకంజీ, బ్రాన్ ఫిల్, కాల్డ్వెల్, సి.పి. బ్రౌన్ మొదలైన పాశ్చత్యులు స్థలనామములకు సంబంధించిన వ్యాసములను 19వ శతాబ్దములోనే ప్రచురించినారు.

స్థలనామములు కేవలం ఊర్ల పేర్లేకాకుండా నాడులూ, వాగులూ, నదులూ, కొండలూ, కోనలూ, అడవులూ మొదలైన భౌగోళిక రూపాలకు వివిధ భాషలలో అనాదిగా ఉన్నపేర్లు. వీటి వలన స్థలనామ విజ్ఞానానికి చాలా ఉపయోగం ఉంటుంది. గ్రామాల పేర్లు వాడుకలో కేవలం గుర్తులు. అదే విధంగా జనాభాసేకరణ; విద్యా, వైద్య సౌకర్యాలు, పన్నుల వసూళ్ళు, పంటల రాబడి లెక్కింపు, ఓటర్ల గుర్తింపు మొదలైన వాటిలో గ్రామాలు ఒక సమాజం భాషను, నాగరికతను, సంస్కృతిని తెలియచేసే అపూర్వ సాధనాలుగా తెలుస్తున్నది.

మనుష్యుల పేర్లయినా, ఇంటి, స్థలాల, ఊర్ల పేర్లయినా వందల, వేల సంవత్సరాల వివిధ సామాజిక స్థితి గతులకూ, అవసరాలకూ అనుగుణంగా ఉద్భవించినవి. ఒక భాష మాట్లడే ప్రాంతంలోని భౌగోళిక, నైసర్గిక పరిస్థితులనూ, ప్రజల మానసిక ప్రవృత్తులనూ, భాషా వ్యవస్థనూ, నాగరికతనూ; సాంఘిక, రాజకీయ చరిత్రలనూ, సంస్కృతిని పేర్లు ప్రతిబింబిస్తాయనీ, వాటి శబ్దార్థ పరిశోధనల ద్వారా ఆయా పరిశోధకులు తెలియచేసిన చారిత్రక, సామాజిక, భాషా విశేషాలు తెలుస్తున్నవి.

ఇటువంటి స్ఫూర్తితోనే నేను ఎం.ఫిల్‌లో "కోదాడ మండల గ్రామనామములు-పరిశీలన"
1 అనే లఘు సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించి పట్టాను పొందినాను. అదే స్ఫూర్తితో నల్లగొండ జిల్లాలోని అన్ని మండలాలలోని గ్రామనామముల పరిశీలన చేయాలని నిర్ణయించుకున్నాను.

## పూర్వ పరిశోధనల వివరాలు

1. మాణిక్ ప్రభు, పి. మెదక్ జిల్లా గ్రామనామములు
   ఉస్మానియా విశ్వవిద్యాలయం. హైదరాబాదు. 1985.
2. వరప్రసాద్, డి. క్రిష్ణా జిల్లాగ్రామనామములు-చారిత్రక, సామాజిక, భాషా పరిశీలన. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, 1997.
3. విశ్వనాథరెడ్డి, కేతు. కడప ఊర్ల పేర్లు.
   శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం. తిరుపతి. 1976.

ఈ పరిశోధనలన్ని వివిధ జిల్లాల గ్రామనామములపై జరిగినాయి. ఈ పరిశోధనల వలన ఆయా జిల్లాల చారిత్రక, సామాజిక, భాషా విశేషాలు తెలిసినాయి. అదే స్ఫూర్తితో నేను కూడా నల్లగొండ జిల్లాలోని గ్రామనామముల చారిత్రక, భాషా విశేషాలు తెలియచేసినాను.

## ప్రస్తుత పరిశోధన-ఆవశ్యకత

నల్లగొండ జిల్లాలోని మొత్తం గ్రామనామములను సమగ్రంగా సేకరించడం, వాటి లేఖనాలను ప్రామాణికం చేయడం వలన, పరిపాలనా నిర్వహణలో చాలా ఉపయోగం ఉంటుంది. అదే విధంగా వాటి భాషా, చారిత్రక పరిశీలన వలన జిల్లా సమగ్ర చరిత్ర రచనకు దోహదపడుతుంది.

తెలంగాణాలోని 10 జిల్లాలలో 3 జిల్లాలలోని గ్రామనామముల పరిశోధన పూర్తి అయింది. తెలంగాణలోని అన్ని జిల్లాలలో గల గ్రామనామముల పరిశోధన పూర్తి అయితే, వాటిని తులనాత్మకంగా అధ్యయనం చేయటం ద్వారా మొత్తం తెలంగాణ భాషా, సామాజిక చరిత్ర తెలుస్తుంది.

అదే విధంగా తెలంగాణ, రాయల సీమ, ఆంధ్రలోని అన్ని జిల్లాల గ్రామనామముల
1 పరిశోధన పూర్తి అయితే, ఆ గ్రామనామములను అన్నింటిని తులనాత్మకంగా అధ్యయనం చేయటం ద్వారా మొత్తం ఆంధ్రప్రదేశ్ భాషా, సామాజిక చరిత్ర తెలుస్తుంది. ఈ క్రమంలో నల్లగొండ జిల్లాలోని గ్రామనామముల చారిత్రక, భాషా విశేషాలు తెలుసుకోవడానికి ప్రస్తుత పరిశోధన చాలా అవసరం.

## పరిశోధన పరిధి

పూర్వ పరిశోధనల ద్వారా ఆయా జిల్లాల చారిత్రక, సామాజిక, భాషా విశేషాలు తెలిసినాయి. జరిగిన పూర్వ పరిశోధనలను అన్నింటిని, వారు పాటించిన ప్రమాణాలను పరిశీలించినాను. అదే విధంగా నల్లగొండ జిల్లాలోని గ్రామనామముల చారిత్రక, భాషా విశేషాలను అధ్యయనం చేయడం నా పరిశోధనకు పరిధిగా నిర్ణయించుకున్నాను.

## పరిశోధన విధానం

ఈనాడు వివిధ దేశాలలో, వివిధ భాషలలో స్థలనామ పరిశోధన జరుగుతూ ఉంది. స్థల నామ సేకరణ, వర్గీకరణ, వివరణలు విడివిడిగా, సామూహికంగా, ప్రత్యేక సంఘాల, పత్రికల ద్వారా పెద్ద ఎత్తున సాగుతున్నది. అదే విధంగా నిఘంటువులు, వ్యాకరణాలు వెలువడుతున్నాయి. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలలో, వివిధ జిల్లాలలోని గ్రామనామములపై పరిశోధనలు జరుగుతున్నాయి. అదే విధంగా ఆయా జిల్లాలలోని గ్రామనామములపై జరిగిన పూర్వ పరిశోధనల చారిత్రక, భాషా విశేషాలను పరిశీలించినను. అదే విధంగా నల్లగొండ జిల్లాలోని అన్ని గ్రామనామముల చారిత్రక, భాషా విశేషాలను తెలియచేయాలనే ఉద్దేశ్యంతో నా పరిశోధనను ఏడు భాగాలుగా విభజించుకున్నాను.

## అధ్యయన ప్రణాళిక

1. ప్రస్తావన
2. నల్లగొండ జిల్లా స్వరూపం
3. నల్లగొండ జిల్లా గ్రామనామములు-భాషా పరిశీలన

4. గ్రామనామములు-భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక పరిశీలన

1 5. గ్రామనామ ప్రథమావయవ వ్యుత్పత్తి నిఘంటువు

6. గ్రామనామ ద్వితీయావయవ వుత్పత్తి నిఘంటువు

7. సారాంశము.

అనుబంధం. 1 (ఉపయుక్త గ్రంథ సూచి)

అనుబంధం. 2 (నల్లగొండ జిల్లా మ్యాపు)

## 1. ప్రస్తావన

ఈ అధ్యాయంలో గ్రామనామముల పరిశోధన ఆవశ్యకతను, పరిశోధన ఆశయములను, గ్రామనామముల పరిశోధన చరిత్రను, నామ విజ్ఞానమును, గ్రామనామముల పరిశోధనా వికాసమును, పరిశోధనను-ప్రణాళికను, నిఘంటు నిర్మాణ పద్ధతి మొదలైనా అంశాలను స్థూలంగా వివరించాను.

## 2. నల్లగొండ జిల్లా స్వరూపం

ఈ అధ్యాయంలో నల్లగొండ జిల్లా స్వరూప స్వభావాల క్రింద భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక అంశాలను వివరించాను. భౌగోళికాంశాల క్రింద నల్లగొండ జిల్లా వైశాల్యం, సరిహద్దులు, జలవనరులు, అటవీప్రాంతం, వర్షపాతం, పంటలు మొదలగు అంశాలను వివరించాను. సాంస్కృతికాంశాల క్రింద ప్రధాన వృత్తులు, వ్యవసాయం, పరిశ్రమలు, కులం, మతం, గ్రామదేవతలు, పుణ్యక్షేత్రాలు మొదలైన అంశాల్ని ప్రస్తావించాను. నల్లగొండ జిల్లా చరిత్ర క్రింద ఈ ప్రాంతాన్ని పాలించిన రాజవంశాలు, ఈ జిల్లా గ్రామనామ రూప కల్పనపై చూపిన ప్రభావాన్ని కూడా చర్చించాను.

## 3. నల్లగొండ జిల్లా గ్రామనామములు-భాషాపరిశీలన

ఈ అధ్యాయంలో ఈ జిల్లా గ్రామనామములను భాషాపరంగా-సంధి, రూప నిర్మాణ పరిశీలన, నిర్మాణ పరిశీలన, అర్థ పరిశీలన అనే అంశాల క్రింద అనుశీలించి విశ్లేషించాను.

ఈ జిల్లాగ్రామనామ సంధి స్వరూపానికి సంబంధించి వివిధ సంధి కార్యాలను వివరించాను.
1 సవర్ణదీర్ఘ, గుణ, విసర్గ సంధులు కొన్ని గ్రామనామములలో కనిపిస్తున్నప్పటికి అది అతిస్వల్పం. న, ట, క, య, ఆగమాలు, పు ఆదేశ, సరళాదేశ, గసడదవా దేశం వంటివి విలక్షణంగా కనిపిస్తాయి. వర్ణాగమం, వర్ణలోపం, వర్ణాదేశం, వర్ణసమీకరణం వంటి అనేక భాషాంశాలను కూడా సంధిలో చర్చించాను. బహువచనం వివిధ హల్లులకు పరమైనప్పుడు కలిగే మార్పులను విశదీకరించి చూపించాను.

గ్రామనామ రూప నిర్మాణ పరిశీలన అనే అంశంలో గ్రామనామాలలోని తత్సమ, తద్భవ, దేశ్య, అన్య దేశ్య పదజాలం గురించి వివరించాను. తద్భవాలలో సర్వసాధారణంగా కనిపించే నామాలే ఉన్నాయి.

గ్రామ నిర్మాణ పరిశీలన అనే అంశంలో ఈ జిల్లాగ్రామనామములను నిర్మాణదృష్ట్యా వర్గీకరించి వాటిని శాఖాచిత్రాలలో ప్రదర్శించాను. గ్రామనామములలోని కారకశ్లేషను కూడా శాఖా చిత్రాలలో చూపించాను. అసమస్త రూపాలలో భూ, జంతు, కుల, వృక్ష వాచకాలు ప్రత్యేకంగా కనిపిస్తాయి.

అర్థపరిశీలనలో ఈ జిల్లా గ్రామనామములను అర్థపరంగా ఎన్ని విధాలుగా వర్గీకరించవచ్చో వివరించాను ఈ వర్గీకరణ ద్వారా ఈ జిల్లా గ్రామనామములలో వ్యక్తి, వృక్ష, కుల, ఇంటిపేర్లు ఉన్న గ్రామనామములన్నీ కలిపితే సగానికి పైగా ఉన్నట్లు తెలుస్తుంది.

## 4. భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక పరిశీలన

ఈ అధ్యాయంలో గ్రామనామములలో ప్రతిఫలించే భాషేతర అంశాలైన భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక విశేషాలను స్థూలంగా చర్చించాను. పర్వత, భూ, జల, అటవీ, వృక్ష, జంతు సూచక గ్రామ నామములను భౌగోళికాంశములో పరిశీలించాను. వీటిలో వృక్ష సూచక గ్రామ నామములే ఎక్కువగా ఉన్నాయి.

ఆల, కల్లు, కొండ, కోడు, గడ్డ వంటి నైసర్గిక సూచక ద్వితీయావయవాలు తక్కువ సంఖ్యలో ఉన్నాయి. వీటిలో అధిక సంఖ్యను కలిగినవి జనపద సూచకాలే. పల్లితో-89, వరంతో-47, ఊరుతో-31, పేటతో-14, పురంతో-10, పాడుతో-6, పాలెంతో-6,

గూడెంతో-4 గ్రామ నామములు పై ద్వితీయ అవయవాలను కలిగి హెచ్చు సంఖ్యలో
1 కనిపిస్తున్నాయి.

సాంస్కృతికాంశాలలో కుల, మత, వృత్తి, జాతి, దేవతా సూచక గ్రామ నామములను పరిశీలించాను. ఈ పరిశీలనలో వివిధ వృత్తులకు సంబంధించిన కుల నామములే అధికంగా కన్పిస్తాయి.

మత సూచక గ్రామ నామములను అనుసరించి చూస్తే హిందూమత ప్రాధాన్యతే అధికమని చెప్పవచ్చు. బౌద్ధ, జైనమత సూచక గ్రామనామములు ప్రాచీన రాజవంశాల, ఆధునిక జమీందారీ వంశాల ప్రాబల్యాన్ని గ్రామనామముల ఎలా చూపుతున్నాయో వివరించాను.

## 5. గ్రామనామ ప్రథమావయవ వ్యుత్పత్తి నిఘంటువు

ఈ అధ్యాయంలో 1171 గ్రామనామములకు సాధ్యమైనంత వరకు ప్రథమావయవ వ్యుత్పత్తిని పరిశీలించి, అర్థపరంగా అది ఏ వర్గీకరణకు చెందుతుందో ఆ సూచీని పేర్కొన్నాను. ఇతర జిల్లాల గ్రామనామముల వ్యుత్పత్తుల్ని, శాసనాలను పరిశీలించడం ద్వారా అర్థ నిర్ణయాలు చేశాను.

## 6. గ్రామనామ ద్వితీయావయవ వ్యుత్పత్తి నిఘంటువు

ఈ అధ్యాయంలో నల్లగొండ జిల్లా గ్రామనామములలో గుర్తించిన 64 ద్వితీయ అవయవాల్ని అర్థ పరంగా అవి ఏ సూచీలో తెలిపాను, ఆయా ద్వితీయావయవాలతో కూడిన ప్రథమావయవాలు అర్థపరంగా ఏ సూచీలో గుర్తించి, ఒక్కో సూచీ క్రింద వచ్చిన గ్రామ నామముల సంఖ్యను పేర్కొన్నాను. సర్వసాధారణంగా కనిపించే-పురం, ఊరు, పల్లె,గూడెం లతో పాటు-పూడి, రాల, రేని, వల్లి, వాయి, వీడు వంటివి మిగిలిన చోట్ల కానరాక తమ ప్రత్యేకతను చాటుకొంటున్నాయి. ఆడ,ఆక లకు మూల రూపాలుగా శాసనాధారాల్ని బట్టి వాడ, పాకల్ని నిర్ణయం చేశాను. కాలనీ, పాలెంలు ఆంగ్ల భాషా ప్రభావంతో; ఆబాద్ వంటివి ఉర్దూ భాషా ప్రభావంతో ఏర్పడినాయి.

ఈ జిల్లా గ్రామనామములను సాధ్యమైనంత మేరకు లభించిన ఆధారాలతో పరిశీలించి
1 నిర్మాణ స్వరూప నిర్ణయానికి, వ్యుత్పత్తి వివరణకు సాధ్యంకాని గ్రామ నామములని అస్పష్టాలుగా పేర్కొన్నాను. తగిన చారిత్రక ప్రమాణాలు, భాషాధారాలు లభ్యమైననాడు అవి పరిష్కృతాలు కావచ్చునని భావించవచ్చు.

## 7. సారంశము

ఈ అధ్యాయంలో ముందటి 6 అధ్యాయములలో తెలియచేసిన గ్రామనామముల పరిశీలనను క్లుప్తంగా వివరించినాను.

అనుబంధము. 1 (ఉపయుక్త గ్రంథసూచి)

అనుబంధము. 2 (నల్లగొండ జిల్లామ్యాపు)

1

# ఉపయుక్త గ్రంథములు

## తెలుగు


1. ఆంధ్రనామ సంగ్రహం. వావిళ్ళ రామస్వామి శాస్త్రి అండ్ సన్స్, మద్రాసు. 1949.
2. ఆంధ్రప్రదేశ్ దర్శిని. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్. 1976.
3. కృష్ణమూర్తి, భద్రిరాజు(సం) తెలుగు భాషా చరిత్ర. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి, హైదరాబాద్. 1979.
4. కోదండ రామిరెడ్డి, మరుపూరు(సం) మాండలిక పదకోశము. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి, హైదరబాద్. 1970.
5. చంద్రశేఖర రెడ్డి, ఉగ్రాణం. నెల్లూరు జిల్లాగ్రామనామములు-భాషా, సామాజిక పరిశీలన. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం. తిరుపతి. 1989.
6. జయప్రకాష్, ఎస్.పరిశోధన విధానం. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్. 2000.
7. బ్రౌన్, సి.పి. ఇంగ్లీషు-తెలుగు బ్రౌణ్య నిఘంటువు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి, హైదరాబాద్. 1954.
8. మాణిక్‌ప్రభు, పి. మెదక్ జిల్లా గ్రామ నామములు. ఉస్మానియావిశ్వవిద్యాలయం, హైదరాబాద్. 1985.
9. రాజగోపాల్, ఎమ్.వి(సం). ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిక్ట్ గెజిటీర్-నల్లగొండ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్. 1971.
10. రాధాకృష్ణ, బూదరాజు.ప్రాచీనాంధ్ర శాసనాలు (క్రీ.శ.1100 వరకు) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి, హైదరాబాద్. 1971.
11. రాధారాణి, పి. శ్రీకాకుళం జిల్లా గ్రామ నామములు-చారిత్రక, భాషాపరిశీలన. హైదరాబాద్. 1997

12. వరప్రసాద్, డి. క్రిష్ణా జిల్లా గ్రామనామములు-చారిత్రక, సామాజిక, భాషా
1 పరిశీలన. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటి. హైదరాబాద్. 1997.

13. విశ్వనాథరెడ్డి, కేతు. కడప ఊర్లపేర్లు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం. తిరుపతి. 1976.

14. శ్రీహరి, ఆర్. నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం. పతంజలి పబ్లికేషన్స్, హైదరాబాద్.

## ENGLISH

1. Censes of India. A sutvey Report on village mafus bandar. Nalgonda District. 1961.
2. George, K.M.place names of Southern India.1986
3. Mackenzie. G. A manual of the Nalgonda District in the presi dency of Madras(1883). Reprint A.P.District gazetteer. Hyderabad. 1992.
4. Parabrahma Sastry, P.V. (ed). Inscriptions of Andhra Pradesh (Nalgonda District) vol.I. Epigraphical Series no. 21.
   The Govt of A.P.(General Editor : Dr.V.V.krishna)

# NALGONDA ZILLA GRAMANAMAMULU CHARITRAKA-BHASHAPARISEELANA

*By*

**GANTEPANGU SRINIVASU**

*Supervisor*

**Dr. PILLALAMARRI RAMULU**

Dissertation submitted to the University of Hyderabad, for the award of the degree of Doctor of Philosophy in TELUGU

**JUNE-2009**

# నల్లగొండ జిల్లా గ్రామ నామములు
# చారిత్రక - భాషా పరిశీలన

పరిశోధన

**గంటెపంగు శ్రీనివాసు**

పర్యవేక్షణ

**డా. పిల్లలమర్రి రాములు**

తెలుగులో పిహెచ్.డి పట్టం కోసం

హైదరాబాదు విశ్వవిద్యాలయం వారికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం

**జూన్-2009**

Department of Telugu
School of Humanities
University of Hyderabad
Hyderabad-500046.

Date:

**CERTIFICATE**

This is certify that I, **Gantepangu Srinivasu**, have carried out this research work embodied in the present dissertion titled ***Nalgonda Zilla-Gramanamamulu - Charitraka Bhasha Pariseelana*** for the full period prescribed under Ph.D. Ordinances of the University of Hyderabad

I declare that to the best of my knowledge no part of this dissertion was earlier submitted for the award of a research degree to any university.

Signature of the
Supervisor

Signature of the
Candidate
Reg. No.01HTPH01

Signature
Head, Dept. of Telugu

Signature
Dean,
School of Humanities



1

# కృతజ్ఞతలు

నన్ను 'అక్షరం' చేసిన మట్టిపలక, బలపం అమ్మ వెంకమ్మ (మణెమ్మ)కి, నాన్న సోమయ్య గారికి......

నా చిన్నప్పటి నుండి నా చదువులో సహాయం చేసిన, చేస్తున్న జన్మనిచ్చిన తల్లి, తండ్రికి, కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు....

నల్లగొండ జిల్లా గ్రామ నామములపై పరిశోధన చేస్తే బాగుంటుందని సూచిండమే కాకుండా, ఈ రంగంలో పరిశోధన సాగించడానికి అనుక్షణం తగిన సూచనలు ఇచ్చి ముందుకు నడిపించిన గురువుగారు, డా|| పి. రాములు గారికి....

ఈ యూనివర్శిటీలో ఎం.ఏ నుండి నా చదువులో ధైర్యాన్నిచ్చి, నన్ను ప్రోత్సహిస్తూ వస్తున్న పూర్వ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటి హెడ్, ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, సంస్కృత భాషా పండితులు గురువు గారు ఆచార్య రవ్వా శ్రీహరి గారికి....

నాలో ఉన్న ఉత్సుకతను గమనించి పరిశోధకునిగా తీర్చిదిద్దాలని ఎం.ఫిల్ పరిశోధనలో 'కోదాడ మండల గ్రామ నమములు పరిశీలన' అనే అంశాన్నిచ్చి నన్ను నిలబెట్టిన తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు, ప్రముఖ భాషా శాస్త్రవేత్త, ఆచార్య పరిమి రామనరసింహం గారికి.....

విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా మొదటి క్లాసుకి వెళ్ళినప్పటి నుండి ఇప్పటివరకు నాలోని భయాన్ని పోగొట్టి, ప్రేమతో నన్నాదరించి, నా విద్యాభివృద్ధిని కాంక్షించిన ఆచార్య యస్. శరత్ జ్యోత్స్నా రాణి గారికి.....

ఏం మిత్రమా! బాగున్నావా అంటూ ప్రేమతో నన్నాదరించి, ఎం.ఏ పూర్తి కావటానికి సహాయాన్ని అందించిన ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి...

ఎప్పుడు కనిపించినా బాగున్నావా! అంటూ ఎం.ఏ నుండి నన్నాదరించి, సహాయం చేసిన ప్రముఖ విమర్శకుల, ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య గారికి....

ఎం.ఏ నుండి నన్నాదరించి, మనస్సులోని బాధలను మరిపించే విధంగా చిరునవ్వుతో, ప్రేమతో సహాయం చేసిన ఆచార్య నడుపల్లి శ్రీరామ రాజు గారికి.....

ప్రేమతో, ఆప్యాయంగా పలుకరిస్తూ, భవిష్యత్ జీవితానికి సంబంధించిన సూచనలిస్తూ వస్తున్న ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారికి, ఆచార్య అరుణ కుమారి గారికి....

ప్రేమతో పలుకరిస్తూ, సహాయం చేస్తున్న అధ్యాపక బృందం ఆచార్య రామకృష్ణ గారికి, డా॥ రామకృష్ణ శాస్త్రి గారికి, డా॥ డి. విజయలక్ష్మి గారికి, డా॥ పి. పవన్ కుమార్ గారికి, డా॥ భుజంగ రెడ్డి గారికి, డా॥ అద్దంకి శ్రీనివాసు గారికి ....

యూనివర్శిటిలో ఎం.ఏ నుండి ప్రేమతో నన్నాదరించి, భవిష్యత్ జీవితానికి సంబంధించి తగిన సూచనలిస్తూ, సహాయం అందిస్తున్న ప్రముఖ దళిత రచయిత డా॥ దార్ల. వెంకటేశ్వర రావు గారికి....

తెలుగు శాఖలోని నాన్ టీచింగ్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి గారికి, శ్రీధర్ గారికి, కిషన్ కి.....

నేను జన్మించినప్పటి నుండి ప్రేమతో నన్నాదరించి, పెంచి పెద్ద చేసిన, నా భవిష్యత్ చూడకుండా, ఈ లోకం నుండి వెళ్ళిపోయిన నాయనమ్మ గంటెపంగు వెంకమ్మకి, గంటెపంగు నర్సయ్యకి.....

అన్న లేని లోటును పూరించిన, విశ్వవిద్యాలయంలో ఎం.ఏ నుండి ప్రేమతో నన్నాదిరంచి, సలహాలు, సూచనలిస్తూ, భవిష్యత్ జీవితానికి సంబంధించి సహాయం అందిస్తున్న ప్రముఖ దళిత రచయిత, ప్రస్తుత తెలంగాణ యూనివర్శిటి తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ గుండెడప్పు కనకయ్య గారికి....

నా చదువులో, పరిశోధనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం చేసిన, చేస్తున్న విశ్వవిద్యాలయం ఉద్యోగులు ప్రసన్న కుమార్ గారికి, కృష్ణ సార్‌కి, ఐసయ్య గారికి, రత్నం సార్‌కి, ఈశ్వరయ్య గారికి, రమేష్ గారికి, శర్మ గారికి,

నారాయణ గారికి, నాగరాజు సార్‌కి, సర్రాజ్ గారికి, అనంత కృష్ణన్ సారికి, కోటేశ్వర రావు గారికి, అన్సారీ సార్‌కి, శంకర్ గారికి, భాషా గారికి, రాజయ్య గారికి, చిట్టి బాబు గారికి, సెబాస్టియన్ గారికి, స్వామి దాసు గారికి, అబ్రహం గారికి, పద్మిని గారికి, ప్రసన్న సింగ్ గారికి, విశ్వవిద్యాలయంలోని అన్ని యూనియన్ల సభ్యులందరికి...

విశ్వవిద్యాలయంలో ఎం.ఏ నుండి పరిచయం అయి పిహెచ్.డి థీసిస్ డి.టి.పి కొరకు, ఇతర అవసరముల కొరకు ఆర్థికంగా సహాయం చేస్తున్న మిత్రుడు డా. అరుణ్ (పిహెచ్.డి. పొలిటికల్ సైన్స్)కి.....

విశ్వవిద్యాలయంలో ఎం.ఏ నుండి పిహెచ్.డి వరకు చదువులో పరిచయం అయిన మిత్రుడు థామస్‌కి, వసంతయ్యకి, కిషోర్‌కి, లక్ష్మీపతికి, విజయ భాస్కర్‌కి, జయరాజుకి, అబ్బాస్‌కి, సంగీత రావుకి, మురళికి, భిక్షపతికి, వెంకట్రామయ్యకి, సువార్తబాబుకి, సత్యనారాయణకి, సూర్యారాజ్‌కి, విశ్వవిద్యాలయంలో పరిచయం అయిన తమ్ముడు రవీందర్‌కి, రాజేందర్‌కి, నాగరాజుకి, శరత్‌కి, ధనరాజ్‌కి, కుమార్‌కి, శ్రీ గణేష్‌కి, విజయ్ నాయక్, బానునాయక్‌కి వాచ్యానాయక్‌కి, విజయ్‌కి, రత్న శేఖర్‌కి, హరినాథ్‌కి, శ్రీనివాసరావుకి......

విశ్వవిద్యాలయంలో స్టుడెంట్ యూనియన్ల సభ్యులందరికి....

విశ్వవిద్యాలయంలో జీరాక్స్, షాప్, కాంటిన్‌ల మిత్రులందరికి....

నా హృదయపూర్వక కృతజ్ఞతలు.....

దేవుని కృపతో.....

## <u>అంకితం</u>

తమ రక్తాన్ని.... చెమటగా మార్చి,

నన్ను చిన్నప్పటి నుండి ఎంతో ఓపికగా చదివిస్తున్న

నా కన్నతల్లి వెంకమ్మ (మణెమ్మ)కి, నా తండ్రి సోమయ్యకి,

నా కన్నీటితో అంకితం.....

– గంటెపంగు. శ్రీనివాసు

1

# విషయ సూచిక

## సంకేతములు -1

## సంకేతములు -2

I ప్రస్తావన

1. గ్రామ నామముల పరిశోధన 1-7
2. నామ విజ్ఞానం 7-8
3. గ్రామ నామముల పరిశోధనా వికాసం 8-11
4. గ్రామ నామముల పరిశోధన-ప్రణాళిక 11-12
5. సేకరించిన గ్రామ నామముల జాబితాలు 13-13
6. మ్యాపులు 13-13
7. శాసనములు 13-13
8. నిఘంటు నిర్మాణ పద్ధతి 13-15

II నల్లగొండ జిల్లా స్వరూపం

1. జిల్లా విభాగం ఏర్పాటు 16-18
2. భౌగోళికం 18-25
3. చారిత్రకం 25-29
4. సాంస్కృతికం 29-33

III నల్లగొండ జిల్లా గ్రామ నామములు-భాషాపరిశీలన

1. సంధి పరిశీలన, సంధి స్వరూపం 34-34
2. సంస్కృత సంధులు 34-35
3. తెలుగు సంధులు 35-43
4. గ్రామ నామముల రూప నిర్మాణ పరిశీలన 43-46
5. గ్రామ నామముల నిర్మాణ పరిశీలన 47-53
6. గ్రామ నామముల అర్థ పరిశీలన 54-60

**IV గ్రామ నామములు-భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక పరిశీలన**

1. భౌగోళిక విశేషములు 61-64
2. సాంస్కృతిక విశేషములు 64-65
3. చారిత్రక విశేషములు 66-69

**V గ్రామ నామ ప్రథమావయవ వ్యుత్పత్తి నిఘంటువు** 70-167

**VI గ్రామ నామ ద్వితీయావయవ వ్యుత్పత్తి నిఘంటువు** 168-182

**VII సారాంశము** 183-185

అనుబంధము-1

ఉపయుక్త గ్రంథ సూచి 186-190

అనుబంధము-2

నల్లగొండ జిల్లా మ్యాపు 191

1

# <u>సంకేతములు - 1</u>

1. • గ్రామనామ ప్రథమ, ద్వితీయావయవాలను వేరుచేయడానికి వాడబడినది.
2. – పదాంశావధి
3. ~ రూపాంతరం
4. [ ] శాసన రూపాలను తెలుపడానికి ఈ గుర్తు వాడబడినది.
5. >< చారిత్ర నిష్పత్తి సూచనకు గుర్తు. మొనవైపు ఉన్నది అర్వాచీనం. మరో వైపున్నది ప్రాచీనం
6. ? సందేహాస్పదం

# సంకేతములు - 2

## I.తెలుగు

1. గ్రా.ప్ర.ని : గ్రామనామ ప్రథమావయవ నిఘంటువు
2. గ్రా.ద్వి.ని : గ్రామనామ ద్వితీయావయవ నిఘంటువు
3. తె.ఒ.మా : తెలుగు ఒరియా మాష్టరు
4. తె.వ్యు.కో : తెలుగు వ్యుత్పత్తి కోశము
5. పర్యా : పర్యాయ రూపం
6. పున : పునర్నామం
7. పూ.రు : పూర్వ రూపం
8. బ్రౌన్ : బ్రౌన్ నిఘంటువు
9. మాం.వృ.కో : మాండలిక వృత్తి పదకోశము
10. శ.ర : శబ్ద రత్నాకరము
11. శా.శ.కో : శాసన శబ్ద కోశము
12. శా.రూ : శాసన రూపం
13. సె. : సెన్సెస్
14. సూ.ని : సూర్య రాయాంధ్ర నిఘంటువు

## II.ఇంగ్లీషు గ్రంథములకు సంకేతములు

1. C.T.S.I - castes and tribes of south India.
2. D.E.D - Dravidian Etymological Dictionary.
3. D.E.D.S - Dravidia Etymological Dictionary suppliment.
4. E.I - Epigraphica India.
5. M.A.M.P - Manual of the Administration of the Madras presidency.

6. S.I.I - South Indian Inscriptions.
7. T.L - Tamil Lexicon.

## III. భాషలు

1. ఆం : ఆంగ్లం
2. ఉ : ఉర్దూ
3. ఒ : ఒరియా
4. సం : సంస్కృతం
5. ప : పర్షీ
6. బెం : బెంగాలీ
7. స : సవర
8. హిం : హిందుస్థానీ
9. కొ : కొడగు
10. కోలా : కోలామి
11. గోం : గోండి
12. త : తమిళం
13. తు : తుళు
14. ప్రా : ప్రాకృతం
15. మ : మళయాళం
16. మరా : మరాఠి
17. క : కన్నడం
18. దే : దేశ్యం

# ప్రస్తావన

# I. ప్రస్తావన

## 1.గ్రామ నామముల పరిశోధన

### i. పరిశోధన ఆవశ్యకత

మన విశ్వ విద్యాలయములలో తెలుగు భాషా సాహిత్యలపై పరిశోధనలు చాలా జరుగుతున్నాయి. పరిశోధకులు వివిధ అంశాల మీద సిద్ధాంత గ్రంథాలు సమర్పిస్తున్నారు. విశ్వ విద్యాలయాలలో జరిగే పరిశోధనల అన్నింటిని పరిశీలించుట వలన తెలుగులో సాహిత్యం ఆధారంగా వివిధ అంశాల మీద చాలా పరిశోధనలు జరుగుతున్నాయి. తెలుగులో భాషా విషయక పరిశోధనలు చాలా తక్కువగా జరుగుతున్నాయి.

భారత దేశములో స్థల నామములకు సంబంధించి మొదట పాశ్చాత్యులు చాలా కృషి చేశారు. దక్షిణ భారతదేశములో మెకంజీ, బ్రాన్ ఫిల్, కాల్డ్వెల్, సి.పి.బ్రౌన్ మొదలైన పాశ్చాత్యులు స్థల నామములకు సంబంధించిన వ్యాసములను 19వ శతాబ్దములోనే ప్రచురించారు.

స్థల నామములు కేవలం ఊర్ల పేర్లే కాకుండా నాడులూ, వాగులూ, నదులూ, కొండలూ, కోనలూ, అడవులూ మొదలైన భౌగోళిక రూపాలకు వివిధ భాషలలో అనాదిగా ఉన్న పేర్లు. వీటి వలన స్థల నామ విజ్ఞానానికి చాలా ఉపయోగం ఉంటుంది.

గ్రామాల పేర్లు వాడుకలో కేవలం గుర్తులు. అదే విధంగా జనాభా సేకరణ, విద్యా, వైద్య సౌకర్యాలు, పన్నుల వసూళ్ళు, పంటల రాబడి లెక్కింపు, ఓటర్ల గుర్తింపు మొదలైన వాటిలో గ్రామాల పేర్లు కేవలం పరిపాలనా ప్రమాణములు. కాని ఒక చరిత్రకారుడో, పురాతత్త్వ శాస్త్రవేత్తో, భాషా శాస్త్రజ్ఞుడో వాటిని తమ శాస్త్ర దృక్పథముల ద్వారా పరిశీలించటం వలన, ఆ గ్రామాలు ఒక సమాజం భాషను, నాగరికతను, సంస్కృతిని తెలియచేసే అపూర్వ సాధనాలుగా తెలుస్తున్నది.

గ్రామ నామముల పరిశీలన అనేది స్థల నామ విజ్ఞానము అనే శాస్త్రానికి సంబంధించిన అంశం. ఈ పరిశీలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పూర్తి అయితే ప్రధానంగా మూడు విధాల ప్రయోజనాలు ఉన్నాయి.

i. రెవెన్యూ గ్రామములు మరియు హామ్లేట్ (మజారా) గ్రామముల యొక్క మొత్తము గ్రామ నామముల సేకరణ జరుగుతుంది.

ii. ఈనాటి గ్రామ నామముల లేఖనముల ప్రామాణికతకు ఉపయోగం ఉంటుంది.

iii. స్థానిక చరిత్ర (గ్రామ చరిత్ర) రచనకు సహకరించును.

స్థలనామ పరిశోధన ప్రాధాన్యమును భాషా శాస్త్రవేత్తలు అందరూ గుర్తించారు. భాషా శాస్త్రజ్ఞులే కాకుండా పురాతత్వ శాస్త్రవేత్తలు, చరిత్రకారులు, భౌగోళిక చరిత్ర కారులు, భూగర్భ, జంతు, వృక్ష, మానవ జాతి శాస్త్రజ్ఞులు కూడా ఈ పరిశోధనా ప్రాధాన్యతను తమ మూల పరిశోధనలకు సహకరించునని గుర్తించారు. స్థల నామములు భాషకు సంబంధించిన రూపాలు కాబట్టి వాటి పరిశీలన అంటే ఒక సమాజము భాషా పరిశీలన. ఈ కారణము వలనే చరిత్ర కలిగిన ఏ భాషా ప్రాంతంలోని స్థల నామములు అయినా పూర్వ చరిత్రను తెలిపే శిలాజములుగా వివిధ శాస్త్రజ్ఞులు గుర్తించారు.

మనుష్యుల పేర్లు, ఇంటి పేర్లు, స్థలముల పేర్లు, ఊర్ల పేర్లయినా వందల, వేల సంవత్సరాల వివిధ సామాజిక స్థితి గతులకూ, అవసరాలకూ అనుగుణంగా ఉద్భవించినవి. ఒక భాష మాట్లాడే ప్రాంతములోని భౌగోళిక, నైసర్గిక పరిస్థితులనూ, ప్రజల మానసిక ప్రవృత్తులనూ, భాషా వ్యవస్థనూ, నాగరికతనూ; సాంఘిక, రాజకీయ చరిత్రనూ, సంస్కృతిని పేర్లు ప్రతి బింబిస్తాయనీ, వాటి శబ్దార్థ పరిశీలనము ఒక శాస్త్రము అని తెలుస్తున్నది.

ఒక ఉప ఖండపు పరిమాణము కలిగి, సంకీర్ణమూ, వైవిధ్య సంపన్నమూ అయిన వివిధ భాషా, వర్ణ, కుల వ్యవస్థలకు నిలయమైన భారత దేశపు స్థల నామములు అత్యంత ప్రాచీన చరిత్రనూ, సంస్కృతిని తెలుపును.

1

ద్రావిడ భాషలకు చెందిన తెలుగు ఊర్ల పేర్లను సంపూర్ణంగా అన్ని జిల్లాలలో సేకరించి చారిత్రక, సాంస్కృతిక దృక్పథం నుండి; సామాజిక, భాషా దృక్పథము నుండి, వ్యుత్పత్తి దృక్పథము నుండి వివరించుట వలన, ఊర్ల పేర్లలోని ప్రథమ ద్వితీయావయవముల వ్యాప్తి మరియు ఆ వృత్తులను పరిశీలించుట వలన, ప్రజల వలసలకూ, జాతుల పరస్పర సంసర్గమునకు; సాంఘిక, రాజకీయ, మత, కుల వ్యవస్థాది స్థితి గతులకూ సంబంధించిన అంశాలు చాలా తెలుస్తున్నాయి. వివిధ ప్రాంతాలలో ఒకే రకమైన పేర్లు ఎందుకు ఉన్నాయో అందుకు కారణాలు కూడా తెలుస్తాయి. గ్రామ నామములు కాలానుగుణంగా ఏ విధంగా రూపొందినాయో మరియు వాటి వికాస క్రమాన్ని, తద్వారా తెలిసే నాగరికతా వికాసక్రమాన్ని వివరించవచ్చు. అదే విధముగా సంపూర్ణ స్థల నామముల సర్వేకు సంబంధించిన ఇలాంటి పరిశోధనలు జరిగినపుడు మన ప్రాచీన చరిత్ర పునర్నిర్మాణము సాధ్యమవుతుంది.

తెలుగు గ్రామనామముల పరిశోధనా ప్రాధాన్యమును ఆంధ్ర భాషా చరిత్ర కర్త చిలుకూరి నారాయణ రావు గారు మొదట గుర్తించారు. గ్రామ నామముల పరిశీలనా ప్రాధాన్యతను చిలుకూరి నారాయణ రావు గారు ఈ క్రింది వాక్యాలలో తెలియచేశారు.

"ఈ గ్రామ నామముల చర్చ వలన అనేక విధములుగా ఉపయోగము

ఉంటుంది. ఈ చర్చ వలన శబ్దోత్పతి శాస్త్రమునకు చాలా ఉపయోగము ఉంటుంది. ప్రజల ఇతర దేశముల గమనమును లేదా వలసలను గురించి పరిశోధించు వారికి ఈ చర్చ చాలా సహకరించును. అదే విధముగా వివిధ జాతులు ఎంత వరకు దేశములో పలుకుబడి సంపాదించినవో తెలుస్తుంది. అదే విధముగా గ్రామములు, పట్టణములు, నిర్మాణము చేసిన గృహములను బట్టి, పూర్వుల అవసరములు ఏవో, ఎట్టి ప్రదేశములు వారి దృష్టిలో నివాసయోగ్యములో తెలుస్తుంది. ఏ రాజ వంశీయులు ఏ ప్రదేశములను చిరకాలము పరిపాలించిరో, ఎవరు ద్విగ్విజయ యాత్రచే తృప్తితో పోయిరో లేదా ఓడి వెను తిరిగి పోయిరో తెలుస్తుంది. అదే విధముగా ఘనులైన వ్యక్తుల యొక్కయు మరియు వంశముల యెక్కయు చరిత్రలు తెలుస్తుంది. అదే విధముగా వివిధ మతముల

1

ప్రవేశమును మరియు ప్రజల నాగరికత గురించి తెలుస్తుంది. అదే విధముగా భిన్న జాతుల కలయికను, సహవాసములను తెలుసుకొనవచ్చును".

స్థల నామ నిర్మాణ వ్యుత్పత్తులను పరిశీలించటం వలన భాషా చరిత్ర, సాంఘీక, రాజకీయ, మత వ్యవస్థాది స్థితి గతులు తెలుస్తాయి. ఒక భాషా ప్రాంతములోని స్థల నామములలో, మరో ప్రాంతపు భాషా లక్షణాలు కనిపించటం వలన వివిధ భాషలు మాట్లాడే సమూహాల కదలికలు, వలసల గురించి తెలుస్తుంది. బెంగాలు స్థల నామముల లోని ద్రావిడ భాషా లక్షణములను యస్.కె.చటర్జీ గుర్తించిన విధము దీనికి నిదర్శనం. పూరాతత్త్వ శాస్త్రవేత్తలు నిర్వహించే తవ్వకాలను స్థలనామములు, సహకరిస్తాయి. దానవుల పాడు (కడపజిల్లా), సాతానికోట (కర్నూలు జిల్లా)లో పురాతత్త్వశాఖ నిర్వహించిన తవ్వకాల వలన జైన, బౌద్ధమత చరిత్రలకు సంబంధించిన చాలా విశేషాలు తెలిశాయి.

ఒక ప్రాంతం యొక్క నైసర్గిక స్వరూపం తెలుసు కొనటానికి స్థలనామ పరిశోధన సహకరిస్తుంది. సమతల మైదానాలు, గుట్టలు, మిట్టలు, జల ఆధారాల వివరాలు, భూస్థితి తెలుసుకొనటానికి స్థల నామ పరిశీలన సహకరిస్తుంది.

ఏ ప్రాంతంలో ఖనిజాలు, లోహాలు లభ్యమవుతాయో తెలుసకొనటానికి ఖనిజ సూచక గ్రామనామములు చాలా సహకరిస్తాయి. వృక్ష, జంతు సూచక గ్రామనామముల ద్వారాఒక ప్రాంతములో గల వృక్షాలను, జంతువులను గురించి తెలుసుకొనటానికి వృక్ష, జంతు శాస్త్రజ్ఞులకు స్థలనామ పరిశోధన సహకరిస్తుంది.

స్థల నామములు ఒక భాషా ప్రాంతం చరిత్రను కలిగి ఉన్న ఆధారములని స్థలనామ శాస్త్ర వేత్తలు గుర్తించారు. స్థలనామ పరిశోధన వలన, ఒక సమాజంలోని భాషా, సాంస్కృతిక, చారిత్రక విశేషాలు తెలుసకోవచ్చు. భాషా శాస్త్ర వేత్తలు, పురాతత్త్వ శాస్త్ర వేత్తలు, చరిత్ర కారులూ, మానవ జాతి శాస్త్రజ్ఞులూ, జంతు మరియు వృక్ష శాస్త్రజ్ఞులు స్థల నామముల ప్రాధాన్యతను గుర్తించారు.

స్థల నామములలో కనిపించే చారిత్రక విశేషాలు స్థానిక చరిత్ర నిర్మాణమునకు

1

సహరిస్తాయి. స్థల నామములలో కనిపించే వంశాల, కుటుంబాల, వ్యక్తుల వలన, ఏ వంశం వారి పాలనా ప్రభావము, ఏ ప్రాంతం వరకు ఉన్నదో, ఏ రాజుల పాలనలో ఏ గ్రామము ఏర్పడినదో తెలుస్తుంది. చారిత్రక వంశాల, వ్యక్తుల మరియు పేరెన్నిక కలిగిన కుటుంబాల, వ్యక్తుల చరిత్రలు తెలుసుకొనటానికి స్థలనామ పరిశోధన చాలా సహకరిస్తుంది. భూ సూచక నామముల వలన ఏ రకము భూములు ఉన్నాయో, జల సూచక నామముల ద్వారా ఎలాంటి జల ఆధారముల ఏఏ ప్రదేశాలలో ఉన్నాయో తెలుసుకోవచ్చు. కొన్ని షెడ్యూల్డు జాతుల, గిరిజన జాతుల స్థావరముల పేర్ల ఆధారముగా చెంచు, సుగాలి, యానాది, కోయ, లంబాడి, గోండు మొదలైన జాతుల పరిశీలనలో మానవ జాతి శాస్త్రజ్ఞులకు స్థలనామ పరిశోధన చాలా సహకరిస్తుంది. ఏ ప్రాంతాలలో ఎటువంటి ఖనజాలు లభించునో, అక్కడి శిలలు ఎలాంటివో ఖనిజ సూచక నామముల వలన తెలుసుకోవచ్చు. అదే విధంగా ఒక ప్రదేశంలో ఏ వృక్షాలు, జంతువులు అధికంగా ఉన్నాయో లేదా అరుదుగా ఉన్నాయో జంతు, వృక్ష సూచక నామముల వలన తెలుసుకోవచ్చు.

వివిధ దేశములలో స్థలనామ పరిశోధనలు చాలా జరుగుతున్నాయి. స్థలనామ సేకరణ, వర్గీకరణ, వివరణలు విడివిడిగా, సామూహికంగా, ప్రత్యేక కూటములుగా, పత్రికల ద్వారా జరుగుతూన్నది. స్థలనామ పరిశోధకులు స్థలనామ నిఘంటువుల, వ్యాకరణ గ్రంథాలను రచన చేస్తున్నారు. ప్రాచీన జీవద్భాషలోని పదాలను స్థల నామములు కలిగి ఉంటాయని మరియు ఒక సమాజం యొక్క చరిత్ర, సంస్కృతిని తెలియ చేస్తాయని యూరోపియన్ స్థలనామ శాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా తెలియచేశారు.

### ii. పరిశోధన ఆశయములు

నల్లగొండ జిల్లాలోని మొత్తం గ్రామ నామములను సమగ్రంగా సేకరించడం, వాటి లేఖనములను ప్రామాణికం చేయడం వలన, పరిపాలనా నిర్వహణలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అదే విధంగా వాటి భాషా, సామాజిక పరిశీలన వలన జిల్లా సమగ్ర చరిత్ర రచనకు సహకరిస్తుంది.

1

అదే విధంగా తెలంగాణ, రాయలసీమ, ఆంధ్రలోని అన్ని జిల్లా గ్రామ నామముల పరిశోధన పూర్తి అయితే, ఆ గ్రామ నామముల అన్నింటిని తునాత్మకంగా అధ్యయనం చేయటం ద్వారా మొత్తం ఆంధ్రప్రదేశ్ భాషా, సామాజిక చరిత్ర తెలుస్తుంది.

### iii. గ్రామ నామముల పరిశోధన - చరిత్ర

ఒక సమాజంలోని పేర్లకు, ఆ సమాజ చరిత్ర - సంస్కృతులకూ ఉన్న సంబంధాన్ని గురించి ఒక శాస్త్రంగా అధ్యయనం చేస్తున్నారు. నామ పరిశోధనా రంగంలో(onamastic), పాశ్చాత్యులు చాలా కృషి చేశారు. పాశ్చాత్య దేశాలలో వ్యక్తి నామములు (personal names), ఇంటి పేర్లు (surnames), ప్రకృతి సంబంధమైన (Topographical) చెట్లు, గుట్టలు, నదులు మొదలైన వాటి పేర్ల మీద చాలా పరిశోధనలు జరిగాయి. వీటిలో చేరినదే స్థలనామ పరిశోధన (study of place names).

స్థల నామములు ఒక భాషా ప్రాంత చరిత్రను కలిగి ఉన్నాయని స్థలనామ శాస్త్రవేత్తలు గుర్తించారు. స్థలనామ పరిశోధన వలన ఒక సమాజంలోని భాషా, సాంస్కృతిక, చారిత్రక విశేషాలు తెలుసుకోవచ్చు.

భాషా శాస్త్ర వేత్తలు, పురాతత్త్వ శాస్త్రవేత్తలు, చరిత్ర కారులు, భౌగోళిక చరిత్ర కారులూ, మానవ జాతి శాస్త్రజ్ఞులూ, జంతు, వృక్ష శాస్త్రజ్ఞులు స్థల నామముల ప్రాధాన్యతను గుర్తించారు. స్థల నామ వ్యుత్పత్తుల పరిశీలన ద్వారా భాషా వికాసమే కాకుండా ఆ భాషకు ఇతర భాషలతో ఉన్న సంబంధం, వాటి పరస్పర ప్రభావం మొదలైన భాషా విశేషాలు తెలుస్తాయి. ఒక భాషా ప్రాంతంలోని స్థల నామములో, మరో ప్రాంతం భాషా లక్షణాలు కనిపించడాన్ని కృష్ణ పాద గోస్వామి, సునీల్ కుమార్ ఛటర్జీ, అహెూవర్, క్లిమెన్ మొదలైన స్థలనామ పరిశోధకులు నిరూపించారు. అదే విధంగా పురాతత్త్వ శాస్త్రవేత్తలు నిర్వహించే తవ్వకములను స్థల నామములు సహకరిస్తాయి.

స్థల నామ విజ్ఞానానికి ఒక శాస్త్ర ప్రతిపత్తి, అంతర్జాతీయ ఖ్యాతి లభించాయి.

1

1921లో ఆంగ్ల స్థలనామ సంస్థ ఇంగ్లాండులో స్థాపించబడి 44 సంపుటాలని ప్రచురించింది. 1929లో ఇంగ్లాండు, అమెరికాలో స్థలనామ పరిశోధన విస్తరిల్లినది. 1951లో అమెరికా నామ సంస్థ స్థాపించబడి 1952 నుంచి 'NAMES'అనే త్రైమాసిక పత్రికను ప్రారంభించింది. అమెరికా నామ శాస్త్ర వేత్తలు, యూరోపియన్ స్థలనామ శాస్త్రవేత్తలు ప్రధానముగా వ్యుత్పత్తి నిరూపకులు. ఈ స్ఫూర్తితో నల్లగొండ జిల్లా గ్రామనామముల గురించిన పరిశీలన ప్రస్తుత పరిశోధనలో జరిగింది.

## 2. నామ విజ్ఞానం

తెలుగులో భాషకు సంబంధించిన పరిశోధనలు కావ్య, పత్రికా రంగాలలోనే కాకుండా స్థల నామములు, వ్యక్తి నామముల మీద కూడా జరుగుతున్నాయి. నామ విజ్ఞానాన్ని ఇంగ్లీషులో 'ఒనమాస్టిక్స్' అంటారు. ఇది ఓనమా (పేరు) అనే గ్రీకు పదం నుండి ఏర్పడింది. స్థల నామముల మీద జరిగే పరిశోధనను 'టోపోనమీ' అని, వ్యక్తి నామములపై మీద జరిగే పరిశోధనను 'ఆంత్రోపోనమీ' అని అంటారు. 'టోపోనమీ' అనేది గ్రీకు పదం. టోపస్ అంటే స్థలం. 'ఓనమా' అంటే పేరు అని అర్థం. స్థల నామము అనే పదం విస్తృతార్థాన్ని సూచిస్తుంది. ఇందులో గ్రామ నామములే కాకుండా నాడులు, సముద్రాలు, నదులు, సరస్సులు, వంకలు, కొండలు, వృక్షాలు, అడవులు, జంతువులు మొదలైన అంశాలు చోటు చేసుకుంటాయి. స్థల నామములలో ఒక విభాగం గ్రామ నామములు. గ్రామ నామములు అంటే వాగులు, చెరువులు, సరస్సులు, నదులు, సముద్రాలు, వంకలు, కుంటలు, కొండలు, కోనలు, అడవులు, నాడులు, మొదలైన భౌగోళిక స్థలాలకు వివిధ భాషలలో అనాదిగా ఉన్న పేర్లు. ఇవి స్థల నామ విజ్ఞానానికి సహకరిస్తాయి.

గ్రామాల నామకరణమునకు అక్కడి భౌగోళిక స్థితి గతులు, రాజ వంశాలు, చారిత్రక పురుషులు, గ్రామ దేవతలు మొదలైన వాటితో పాటు సాంఘీక, రాజకీయ, మత పరిస్థితులు కూడా దోహదం చేస్తాయి. "స్థల నామములు వాడుకలో కేవలం గుర్తులు. ఒక చరిత్ర కారుడో, భాషా శాస్త్రవేత్తో వాటిని శాస్త్ర దృక్పథంతో పరిశీలించి వివరిస్తే, అవి ఒక సమాజానికి చెందిన భాషలు, నాగరికతను, సంస్కృతిని వెలికి

1

తీసే అపూర్వ సాధనములుగా గోచరిస్తాయి". (విశ్వనాథ రెడ్డి. కేతు; 1976:8). మానవ శాస్త్రజ్ఞులకు స్థలనామ పరిశోధన అత్యంత ప్రయోజనం కలిగిస్తుంది. గ్రామ నామముల గూర్చి జార్జ్, కె.ఎమ్ (1986:18) "place names are words: But words of special historical, linguistic, Anthropological and ethnological value.... The words Indicating place names have a story to tell. Not all of them in the same way. Some of these words are old, some are recent, some are more significant than others. Some confase, others throw light. Problem is to sort them out and discover the story". అన్న మాటలు అక్షర సత్యాలు.

స్థల నామములలో నిక్షిప్తమై ఉన్న నిగూఢ అంశాలను చారిత్రక నేపథ్యంలో, భాషా విజ్ఞానంతో పరిశీలించినప్పుడే, గ్రామ నామములు ఏర్పడటానికి దోహదం చేసిన హేతువులను శాస్త్రీయంగా గుర్తించగలుగుతాం. గ్రామ నామముల పుట్టుక, వికాసాల గురించి చేసే పరిశోధన, ఆ సమాజపు చారిత్రక, సాంస్కృతిక, భాషా విశే షాలను తెలియచేస్తుంది. అందుకే స్థల నామములను భాషా, చరిత్రల నిర్మాణ సామగ్రిగాను, ప్రాచీన భాషను, చరిత్రను, సంస్కృతిని నిక్షిప్తం చేసుకున్న శిలాజాలుగాను పరిశోధకులు భావిస్తున్నారు.

**i. గ్రామ నామముల పరిశీలన**

అ. ఒక భాషా సమాజపు పూర్వ చరిత్ర రచనకు

ఆ. ఒక సమాజంలోని కులం, మతం, వృత్తులు మొదలైన సాంస్కృ తిక సామాజికాంశములను తెలుసుకోవడానికి

ఇ. భాషా చరిత్ర రచనకు

ఈ. ఆ ప్రాంతపు భౌగోళిక స్థితి గతులను తెలుసుకోవడానికి

ఉ. మాండలిక భాషా లక్షణాలను తెలుసుకోవడానికి తోడ్పడుతుంది.

**3. గ్రామ నామముల పరిశోధనా వికాసం**

ఈనాడు వివిధ దేశాలలో, వివిధ భాషలలో స్థలనామ పరిశోధన జరుగుతోంది.

1

స్థలనామ సేకరణ, వర్గీకరణ, వివరణలు విడివిడిగా, సామూహికంగా, ప్రత్యేక సంఘాల, పత్రికల ద్వారా పెద్ద ఎత్తున సాగుతున్నది. అదే విధంగా నిఘంటువులు, వ్యాకరణాలు వెలువడుతున్నాయి.

19వ శతాబ్దిలో స్థలనామ పరిశోధన వివిధ దేశాలలో ప్రారంభమైనప్పటికి, ప్రధానంగా ఇంగ్లాండు, అమెరికాలలో స్థల నామ పరిశోధన విస్తరిల్లినది. యూరప్, అమెరికా పరిశోధకుల మధ్య స్థలనామ పరిశోధనా విధానాలలో కొంత భేదం ఉంది. యూరప్ స్థలనామ వేత్తలు ప్రధానంగా వ్యుత్పత్తి నిరూపణ, నిరుక్తతలపై దృష్టిని కేంద్రీకరించి పరిశోధన సాగించగా, అమెరికా స్థలనామ వేత్తలు ఒక ప్రణాళికతో పరిశోధన సాగిస్తున్నారు. పై రెండు పద్ధతుల్ని మేళవించి భారతీయ స్థలనామ వేత్తలు అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన భారతీయ స్థల నామములను నిర్దిష్టమైన ప్రణాళికల ద్వారా పరిశోధన సాగిస్తున్నారు.

1950లో అంతర్జాతీయ నామ సంస్థ ఏర్పడి Onoma, Biblio graphical and Information Bulletin అనే నామ విజ్ఞాన పత్రికను నడుపుతోంది.

1960కి పూర్వం భారతదేశంలో జరిగిన స్థలనామ పరిశోధన కేవలం ఔత్సాహిక ప్రయత్నంగా సాగింది. విశ్వవిద్యాలయ స్థాయిలో పూనా దక్కన్ కాలేజిలో ప్రఖ్యాత పురాతత్త్వ శాస్త్రవేత్త హెచ్.డి.సంకాలియా పర్యవేక్షణలో సామాజిక, భాషా శాస్త్ర దృక్పథంతో స్థల నామములపై ప్రథమ సిద్ధాంత వ్యాసాన్ని ప్రకాశ్ కుర్ల్ "A socio-Linguistic study of place names of saharanpur District(1965)". అనే అంశంపై పరిశోధించి డిగ్రీ పొందారు. 1979లో మైసూరు కేంద్రంగా 'భారతీయ స్థలనామ సంఘం' ఏర్పడింది.

గ్రామ నామములకు సంబంధించి దక్షిణ భారతదేశంలో కృషి చేసిన పాశ్చాత్యులు బ్రౌన్, మెకంజీ, కాల్డ్వెల్, వీరు 19వ శతాబ్దిలోనే స్థల నామములకు సంబంధించిన వ్యాసాలను ప్రచురించినప్పటికీ, ఇటీవలి కాలంలోనే ఎక్కువగా పరిశోధనలు జరుగుతున్నాయి.

1

ఆంధ్రులలో గ్రామనామ పరిశోధనా ప్రాధాన్యాన్ని గుర్తించిన వారిలో చిలుకూరి నారాయణ రావు గారు మొదటగా నిలుస్తారు. అనంతపురం జిల్లా గ్రామ నామముల గురించి తమ 'ఆంధ్ర భాషా చరిత్ర'లో (1937:647-667) పరిశీలనాత్మకంగా ఒక వ్యాసం రచించారు. వీరు గ్రామ నామములను అర్థపరంగా 19 వర్గాలుగా వర్గీకరించి శాస్త్రీయమైన పరిశోధనకు మార్గదర్శకులైనారు.

తెలుగు ఊర్ల పేర్లపై ఒక సంగ్రహ వ్యాసం ప్రసాద భూపాలుడు రచించినది (1938: 250-252) ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంలో ప్రచురితమైంది. 1943-1945 సంవత్సరాల మధ్య ఎ.యస్.త్యాగరాజు తెలుగు గ్రామ నామములపై వెలువరించిన వ్యాసాలు 'ఆంధ్రా హిస్టారికల్ రీసెర్చి సొసైటీ జర్నల్'లో ప్రచురించారు. ఈయన గ్రామ నామములను, పుట్టుకను, ప్రథమ, ద్వితీయావయవములలో జరిగిన మార్పులను గుర్తించారు. మేరు సోమయాజులు వరహాలు (1945), నాయని కృష్ణ కుమారి గారు (భారతి 1957:43-50) విశ్లేషణాత్మక వ్యాసాలను వెలువరించారు.

శాసనాలలోని భాషాంశములను పరిశీలించే సందర్భంలో శాసనాలకు సంబంధించిన గ్రామ నామ వ్యుత్పత్తుల్ని గూర్చి డా.బూదరాజు. రాధాకృష్ణ 'ప్రాచీనాంధ్ర శాసనములు' (1964)లో చర్చించారు. అదే విధంగా శాసనస్థ రూపాల్ని జిల్లాల వారిగా 9 జిల్లాలపై సేకరించి, శాసనస్థ గ్రామనామ రూపాలను చారిత్రక నేపథ్యంతో డా॥ ఎ.విజయ దత్తాత్రేయ శర్మ (1984) వ్యాసాల్ని వెలువరించారు.

డా॥ యస్.యస్. రామచంద్రమూర్తి (1975) 'ఆంధ్ర శాసనస్థ స్థల నామములు- పరిశీలన' అన్న అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని ఆంగ్లంలో రచించి పిహెచ్.డి డిగ్రీ పొందారు. విశ్వవిద్యాలయ స్థాయిలో 1970-75 మధ్య కాలంలో 'కడప ఊర్ల పేర్ల'పై కేతు విశ్వనాథ రెడ్డి సమగ్ర అధ్యయన దృష్టితో సిద్ధాంత వ్యాసం రచించి పిహెచ్.డి ని తెలుగులో మొదటగా పొందారు. ఆ తర్వాత యార్ల గడ్డ.బాల గంగాధర రావు (1981) అనంతరపురం గ్రామ నామములపై, డి.చెంగారెడ్డి (1983) చిత్తూరు జిల్లా గ్రామ నామములపై, ఉగ్రానం. చంద్రశేఖర్ రెడ్డి(1989) నెల్లూరు జిల్లా గ్రామ నామములపై పరిశోధన సాగించి పిహెచ్.డి డిగ్రీలు పొందారు.

1

మండల పరిధిని దృష్టిలో ఉంచుకొని ఎం.ఫిల్ పట్టం కొరకు మరి కొన్ని పరిశోధనా వ్యాసాలు గ్రామ నామములపై వివిధ విశ్వవిద్యాలయాలకు సమర్పించారు.

సామాజిక భాషా శాస్త్ర దృక్పథంతో విశ్వనాథ రెడ్డి చేసిన పరిశోధనలో అర్థ నిర్మాణం, రూప నిర్మాణం, సంధి పరిశీలన వంటి భాషాంశాలను, చారిత్రక, సామాజికాంశాలను పరిశీలించి భావి పరిశోధకులకు మార్గదర్శకులైనారు.

భారతీయ స్థలనామ సంఘం ఉపాధ్యక్షులు డా. యార్లగడ్డ బాల గంగాధర రావు ఆంధ్రదేశంలోని కొన్ని గ్రామ నామాల్ని సేకరించి, చారిత్రక నేపథ్యంతో వివరణాత్మకంగా 'ఒక ఊరి కథ' (1995) శీర్షిక క్రింద వెలువరించారు.

పై పరిశోధనల స్ఫూర్తితో నల్లగొండ జిల్లాలోని 59 మండలాలలో ఉన్న మొత్తం గ్రామ నామములను పరిశీలించడానికి నిర్ణయించుకున్నాను.

### 4. పరిశోధన-ప్రణాళిక

ప్రస్తుత పరిశోధనకు మండలాల వారి పరిపాలనా విధానాన్ని ప్రామాణికంగా స్వీకరించాను. దీనిని అనుసరించి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ, సూర్యాపేట, భువనగిరి, నల్లగొండ అనే రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. ఆ రెవెన్యూ డివిజన్లు 59 మండలాలుగా ఏర్పడినాయి. అకారాది క్రమంలో 59 మండలాలను కింద ఉదహరించాను.

1. అనుముల
2. ఆత్మకూర్ (యమ్)
3. ఆత్మకూర్ (యస్)
4. ఆలేరు
5. కట్టంగూర్
6. కనగల్
7. కేతెపల్లి
8. కోదాడ

19. చౌటుప్పల్
20. జాజిరెడ్డి గూడెం
21. తిప్పర్తి
22. తిరుమల .గిరి
23. త్రిపుర .వరం
24. తుర్క .పల్లి(యమ్)
25. తుంగ .తుర్తి

1

9.గరిడే.పల్లి

10. గుండాల

11. గుండ్ల .పల్లి

12. గుఱ్ఱం .పోడు

13. చండూరు

14. చందం .పేట

15. చింత .పల్లి

16. చిట్యాల

17. చిలుకూరు

18. చివ్వెంల

26. దామెర .చర్ల

27. దేవర .కొండ

28. నడి .గూడెం

29. నక్రె .కల్

30. నల్ల .గొండ

31. నాం .పల్లి

32. నారాయణ .పూర్

33. నార్కెట్ .పల్లి

34. నిడమ .నూర్

35. నూతన .కల్

36. నేరేడు .చర్ల

37. పెద్ద .వూర

38. పెద్ద .అడిసెర్ల .పల్లి

39. పెన్ .పహాడ్

40. పోచం .పల్లి

41. బీబీ .నగర్

42. భువన .గిరి

43. బొమ్మల రామ.వరం

44. మట్టి .గూడ

45. మఠం .పల్లి

46. మునగాల

47.మును .గోడు

48. మిర్యాల .గూడ

49. మోత్కూర్

50. మోతె

51. మేళ్ళ .చెఱువు

52. యాదగిరి .గుట్ట

53. రాజా .పేట

54. రామన్న .పేట

55. వలి . గొండ

56. వేముల . పల్లి

57. శాలి . గౌరారం

58. సూర్యా . పేట

59. హుజూర్ . నగర్

పై మండలాలలోని మొత్తం గ్రామాల సంఖ్య 1171. ఈ గ్రామాల అన్నింటిని నా పరిశోధనకు స్వీకరించాను.

1

**5. సేకరించిన గ్రామ నామముల జాబితాలు**

i. నల్లగొండ జిల్లా కలెక్టర్‌చే నల్లగొండ జిల్లా గెజిటీర్ (1991)లో ప్రచురింపబడిన మండలాల వారీగా ఇవ్వబడిన గ్రామ నామముల పట్టిక.

ii. సెన్సస్ హాండ్ బుక్ - 1961

iii. సెన్సస్ హాండ్ బుక్ - 1981

iv. నల్లగొండ జిల్లా గెజిటీర్ ఆధారంతో, ఈ జిల్లా గ్రామ నామములకు సంబంధించిన నామాంతరములు, భిన్న వర్ణ క్రమాలు, పుట్టు పూర్వోత్తరాలు మొదలైన విషయాలను సేకరించడం జరిగింది.

**6. మ్యాపులు(Maps)**

i. తాలూకా వారీ మ్యాపులు (1961,1991)

ii. సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూ (1963) వారిచే ముద్రించబడిన పటం.

**7. <u>శాసనములు</u>**

i. south Indian Inscription

ii. Epigraphica India

**8. నిఘంటు నిర్మాణ పద్ధతి**

నల్లగొండ జిల్లాలోని 1171 గ్రామ నామములకు అకారాది నిఘంటువు తయారు చేయడం జరిగింది. ఈ జిల్లా గ్రామ నామములలో కన్పించే 71 గ్రామ నామముల ద్వితీయావయవాలకు అకారాదిగా ప్రత్యేక నిఘంటువు తయారు అయింది.

ప్రథమావయవ నిఘంటువు: నిఘంటు నిర్మాణంలో జిల్లా గెజిట్‌లోని గ్రామనామాలని ప్రధాన ఆరోపాలుగా గ్రహించి, ఇతర పట్టికల్లో రూపాంతరాలు ఉన్న వాటిని పర్యాయనామాలుగా ప్రధాన ఆరోపం క్రింద ఇచ్చాను.

పూర్వ పరిశోధనల ప్రణాళికా పద్ధతినే ఈ గ్రామనామ పరిశీలనలో ఉపయోగించుకున్నాను.

1

i. ప్రథమ, ద్వితీయావయవాలను వేరు చేయడానికి(.) గుర్తు వాడటం జరిగింది.

ii. వరుస సంఖ్య తరువాత గ్రామ నామం, దాని ప్రక్కనే మండలం పేరు, దాని ప్రక్కనే ప్రధాన ఆరోపం అయిన గ్రామం అర్థ దృష్ట్యా ఏ వర్గీకరణకి చెందుతుందో (వృక్ష సూచి, వ్యక్తినామ సూచి మొదలగునవి) దాని ప్రక్కనే తెలియచేశాను.

జన వ్యవహారంలో సంబంధ, గౌరవ, సర్వనామ సూచకాలైన వాండ్ల ~ వాళ్ళ (వాడు-లు-అ) లేదా వారి (వారు-ఇ) మొదలైన వాటికి; ఏకవచన రూపాలైన వాని (వాడు-ఇ), గాని (గాడు-ఇ) మొదలైన వాటికి; బంధు వాచకాలైన అక్క, అమ్మ, అన్న, అప్ప, అబ్బ, అయ్య, తాత మొదలైన వాటికీ; దిగ్వాచకాలైన తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం, ఎగువ, దిగువ, నడిమి, మొదలగు వాటికీ; పౌర్వా పర్య సూచకాలైన పాత, కొత్త మొదలైన వాటికీ; పరిమాణ సూచకాలైన పెద్ద, చిన్న, పొట్టి, చిట్టి రూపాలకు; నైసర్గిక సూచకాలైన కమ్మ, రెడ్డి, కాపు, గొల్ల, చాకలి, వైశ్య, బ్రాహ్మణ మొదలైన వాటికి; కుల నామ బంధాలైన రావు, రాజు, నాయుడు మొదలైన వాటికి నిఘంటువులో వ్యుత్పత్తులు వివరించలేదు. ఉరఫ్ నామాలకు వ్యుత్పత్తి చెప్పక, పునర్నామాల చర్చ క్రింద ఇవ్వడమైంది. వ్యవహారంలో లేని రూపాలకు, ప్రాచీన రూపాలకు, వ్యుత్పత్తి తెలియని రూపాలకు, అర్థ విపరిణామం చెందిన రూపాలకు, అన్య భాషా రూపాలకు మాత్రమే వ్యుత్పత్తులు ఇవ్వబడినాయి. అదే వ్యక్తి నామాలకు సంబంధించి వివిధ ఆకారాల ద్వారా, క్షేత్ర పర్యటన ద్వారా లభించిన చరిత్రను వ్యుత్పత్తుల క్రింద తెలిపారు. పూర్వ పరిశోధనల ప్రణాళికా పద్ధతినే ఈ గ్రామనామ పరిశీలనలో ఉపయోగించుకున్నాను.

గ్రామ నామంలోని ప్రథమ, ద్వితీయావయవాల మధ్య (.) గుర్తు; గ్రామ నామానికి, మండల నామానికి మధ్య(:) గుర్తు; మండల నామానికి, సంబంధార్థ నామబంధ సూచికి మధ్య (;) గుర్తులు వాడినాను.

1

ఉదహారణకి

| క్ర.సం. | గ్రామ నామం | మండలం | సంబందార్థ నామబంధం |
|---|---|---|---|
| 1. | రామా.పురం : | నడి.గూడెం; | వ్యక్తినామ సూచి |

పరిశోధకులు పేర్కొన్న వ్యుత్పత్తి వివరాలు, అభిప్రాయాన్ని '.....' మధ్య పేర్కొని దాని ప్రక్కనే రచయిత పేరు, సంవత్సరం, పుట సంఖ్య (....)లో పేర్కొనడం జరిగింది.

ద్వితీయావయవ నిఘంటువులో ద్వితీయావయవ వ్యుత్పత్తి, దానితో జిల్లాలో గల గ్రామ నామాల సంఖ్య పేర్కొని, అర్థ సూచీని పేర్కొనడం జరిగింది. ప్రథమావయవం ఆధారంగా ఆయా సూచీల క్రింద చేరే గ్రామ నామాల సంఖ్యను తెలిపాను.

ఈ జిల్లాలోని మూడు గ్రామాలలో లభించిన మూడు శాసనాల వివరాలు తెలియచేశాను. కోదాడ మండలంలోని ఆ మూడు గ్రామాలు అనంతరగిరి(పి-42), గణపవరం(పి-43), తొగర్రాయి(పి-44).

ప్రధాన ఆరోపానికి సంబంధించిన శాసన రూపాన్ని వివరణ క్రింద ఇచ్చి, ప్రక్కన శాసన కాలం, శాసనకర్త పేరు, శాసన సంఖ్య, సంపుటి, పంక్తి సంఖ్య మొదలగునవి తెలిపాను.

1

# నల్లగొండ జిల్లా స్వరూపం

# I. నల్లగొండ జిల్లా స్వరూపం

## 1. జిల్లా విభాగం ఏర్పాటు

" ఈ జిల్లాలో ప్రాముఖ్యత గల పట్టణం నల్లగొండ కావడంతో దీన్ని నల్లగొండ జిల్లాగా వ్యవహరిస్తున్నారు. పూర్వం దీన్ని నీలగిరి అని పిలిచేవారు. అల్లా ఉద్దీన్ బహమనీషా (1347-58) పాలన అంతమయ్యే నాటికి దీనిని నల్లగొండ అని వ్యవహరించడం మొదలు పెట్టారు. ఈ జిల్లా 16 25 -17 50 ఉత్తర అక్షాంశ రేఖలకు, 78 40 -80 5 దక్షిణ దీర్ఘాంశ రేఖలకు మధ్య ఉంది. ఈ జిల్లా విస్తీర్ణం 14,240 చ.కి.మీ. అంటే ఇది రాష్ట్ర వైశాల్యంలో 5.17 శాతం. రాష్ట్ర జనాభాలో 4.28 శాతం కలిగి ఉంది. ఈ జిల్లాకు ఉత్తరాన మెదక్, వరంగల్లు జిల్లాలు; తూర్పున ఖమ్మం, కృష్ణా జిల్లాలు; దక్షిణాన మహబూబ్‌నగర్ జిల్లా; పశ్చిమాన రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు ఉన్నాయి" . (ఆంధ్రప్రదేశ్ దర్శిని, 1976:1027)

### i. జిల్లా అవతరణ

"ఈ జిల్లా 1905వ సంవత్సరానికి ముందు వరంగల్ సుబాలో భాగంగా ఉండేది. తర్వాత దీనిని నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట, దేవుల పల్లి, దేవరకొండ మొదలైన తాలుకాలతో పాటు మెదక్ సుబాలో చేర్చారు. అదే సంవత్సరంలో ఈ జిల్లా చేరియాల, కోదాడ తాలూకాలను కూడా తన పరం చేసుకుంది. కోదాడ పేరును పోచంచర్లగా మార్చినారు. వరంగల్ జిల్లాలోని వర్ధన్న పేట తాలుకాకు చెందిన అనేక గ్రామాల్ని చేరియాల తాలూకాకు అప్పగించినారు. ప్రధాన కార్యాలయాల్ని జనగాంకు మార్చినారు. ఖమ్మం, సూర్యాపేట, మిర్యాలగూడ తాలూకాలలో కొంత భాగాన్ని సంగ్రహించి హుజూర్ నగర్ అనే కొత్త తాలూకాను ఏర్పాటు చేశారు. తర్వాత 1950వ సంవత్సరం వరకు జిల్లాలో భువనగిరి తాలూకాలో ఉన్న 120 గ్రామాలతో రామన్నపేట తాలూకాను ఏర్పాటు చేయడం తప్ప పెద్ద మార్పులేమి జరుగలేదు. 1950వ సంవత్సరములో భువనగిరి తాలూకాలోని మరో 9 గ్రామాలను హైదరాబాద్ జిల్లాలోని మేడ్చల్ తాలూకాకు బదిలీ చేశారు. ఈ సంవత్సరములోనే భువనగిరి తాలూకాలోని

1

మరో 5 గ్రామాలను మెదక్ జిల్లాలోని గజ్వేల్ తాలూకాకు కలిపి; మెదక్, సిద్ధిపేట తాలూకా నుండి ఒక గ్రామాన్ని హైదరాబాద్ జిల్లాలోని ఇబ్రహీం పట్నం తాలూకా నుండి 3 గ్రామాల్ని, మేడ్చల్ తాలూకా నుండి 14 గ్రామాల్ని, తూర్పు హైదరాబాద్ తాలూకా నుండి 26 గ్రామాల్ని భువనగిరిలో భాగంగా చేశారు.

1951-61 మధ్య కాలంలో జిల్లా సరిహద్దుల విషయంలో కొన్ని మార్పులు జరిగాయి. 1953 లో జిల్లా జనగాం తాలూకాను వరంగల్ జిల్లాకు ఇచ్చి వేసింది. 1958లో హాఫీజ్ పురం అనే రామన్న పేట తాలుకాలోని గ్రామాన్ని, హైదరాబాద్ జిల్లా ఇబ్రహీంపట్నం. తాలూకాలోని గ్రామాన్ని హైదరాబాద్‌కు బదిలీ చేశారు. దీనికి ప్రతిఫలంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి తాలూకాకు చెందిన మదన్ పూర్ అనే గ్రామంతో పాటు, కృష్ణా జిల్లాలోని మునగాల పరగణా క్రింద ఉన్న 23 గ్రామాలను సంగ్రహించింది. ఇదే సంవత్సరంలో గుంటూరు జిల్లా పల్నాడు తాలుకా నుండి 5.చ.కి.మీ స్థలాన్ని సంగ్రహించింది. మిర్యాలగూడ తాలూకాకు బదిలీ చేయబడిన ఈ స్థలం నాగార్జునసాగర్ నిర్మాణ విషయాలకు సంబంధించి తీసుకోబడిన నిర్ణయం. పరిపాలనా సౌకర్యార్థం 1959లో సూర్యాపేట తాలూకాలోని బేతవోలు గ్రామాన్ని హుజూర్‌నగర్ తాలూకాకు బదిలీ చేశారు. ఆ తరువాత ఇప్పటి వరకు సరిహద్దుల విషయంలో జిల్లాలో మార్పులేమి జరుగలేదు. ఆంధ్ర ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కొరకు తాలూకా విధానాన్ని రద్దు చేసి, 1985లో ఈ జిల్లాను 59 రెవెన్యూ మండలాలుగా విభజన చేశారు. ఈ జిల్లాలో 4 రెవెన్యూ విభాగాలు నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట, మిర్యాలగూడలో ఉన్నాయి". (ఆంధ్ర.ప్ర.ద, 1976:1030)

ii. "నల్లగొండ జిల్లా మొత్తం జనాభా 28,52,092. 1981-91 మధ్య జనాభా పెరుగుదల 25.11 శాతం. ఇందులో పురుషులు 14,53,905 (50.98శాతం), స్త్రీలు 13,98,187 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో గ్రామ ప్రాంతాలలో 25,13,639 (88.13శాతం) మంది, పట్టణ ప్రాంతాలలో 3,38,453 మంది నివసిస్తున్నారు. స్త్రీ, పురుష నిష్పత్త 962. జన సాంద్రత చ.కి.మీ. 200. కార్మికులు 12,92,277 మంది ఉన్నారు. వ్యవసాయదారులు 4,16,879 మంది

1

ఉన్నారు. షెడ్యూల్డు కులాల జనాభా 5,04,206 (17.68శాతం), షెడ్యూల్డు తెగల వారి జనాభా 2,75,638. ఇది జనాభాలో 9.66 శాతం"
(ఆంధ్ర.ప్రదేశ్.దర్శిని, 1976:1032-1033).

**2. భౌగోళికం**

నల్లగొండ జిల్లాను భౌగోళిక స్వరూపాన్ని బట్టి రెండు భాగాలుగా విభజించవచ్చు.

i.అటవీ ప్రాంతం ii. మైదాన ప్రాంతం.

**i. అడవులు**

"ఈ జిల్లాలో 858.30 చ.కి.మీ. భూమి అరణ్యమయం. ఇది జిల్లా వైశాల్యంలో 6.03 శాతం. ఇతర జిల్లాలతో పోలిస్తే ఇక్కడి భూమి అంత సారమైనది కాదు. ఎక్కడ చూసినా రాళ్ళతో ఉండి వర్షం కూడా సరిగా పడని నిస్సారమైన భూమిలో, వర్షం ఉన్నా లేకపోయినా ఎండకి తట్టుకోగలిగే మొండి పంటల్ని పండిస్తారు. భువనగిరి ప్రాంతంలో ఉండే పెద్ద పెద్ద కొండ రాళ్ళలాంటివి ఈ ప్రాంతంలో అక్కడక్కడ కనిపిస్తాయి".

**ii. పర్వతాలు :**

"ఈ జిల్లా పశ్చిమ వాయవ్య (North west) దిశ నుండి ఆగ్నేయ దిశకు కొద్దిగా వాలి ఉంటుంది. జిల్లాలోని ఒక పర్వత శ్రేణి వివిధ తాలూకాలలో నుండి నల్లగొండ, దేవరకొండ మీదుగా మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట తాలూకా వరకు వ్యాపించి ఉంది. మరో పొట్టి పర్వత శ్రేణి దిండి నది దరిదాపుల్లో ప్రారంభమై జిల్లా ఈశన్య దిశలోని ఎల్లల వరకు వ్యాపించి ఉంది. పై పర్వత శ్రేణిని విభజిస్తూ నల్లపహాడ్ అనే మరో పర్వత శ్రేణి దిండి, పెద్ద వాగు వరకు వ్యాపించి ఉంది. వాయువ్య దిశగా ఉన్న నాల్గవ పర్వత శ్రేణి పస్నూర్ పశ్చిమ భాగం నుండి వాయువ్య దిశగా సిరికొండ వరకూ వెళ్ళి అక్కడ ఆనుకోని మలుపు తిరిగి తూర్పు దిశగా 19 కి.మీ. పయనించి నారాయణపూర్, ఇబ్రహీంపట్నం దాటిన తరువాత వేముల కొండ వైపుకు విస్తరించింది. ఈ పెద్ద శ్రేణులుగాక జిల్లా అనేక పర్వతాలతో నిండి ఉంటుంది" (ఆ.ప్ర.ద, 1976:1027-1028).

1

### iii. శీతోష్ణస్థితి

"నైఋతి ఋతుపవనాల వలన తప్ప మిగిలిన కాలాలలో ఇక్కడ వర్షం చాలా తక్కువ. సంవత్సరాన్ని నాలుగు భాగాలుగా విభజిస్తే డిసెంబర్ నుండి ఫిబ్రవరి వరకు చలి; తరువాత జూన్ నెల వరకు వేడి(వేసవి), అక్టోబర్ నుండి నవంబర్ నెల వరకూ వర్షాలు వెనుకబడే కాలాలుగా పేర్కొనవచ్చు. మే నెలలో చాలా వేడిగా ఉంటుంది. ఈ నెలలో అత్యధిక ఉష్ణోగ్రత 40 . ఒక్కో రోజు ఇది 45 కి పెరుగుతుంది. తక్కువ ఉష్ణోగ్రత 28 ఉంటుంది. డిసెంబర్ నెలలో చాలా చల్లగా ఉంటుం ది. ఈ నెలలో అత్యధిక ఉష్ణోగ్రత 30 , తక్కువ ఉష్ణోగ్రత 16 ఉంటుంది. చలి కాలంలో కొన్ని రోజులు రాత్రి ఉష్ణోగ్రత 10 వరకు పడిపోతుంది" (ఆంధ్ర.ప్రదేశ్.దర్శిని, 1976:1028).

### iv. వర్షపాతం

"నైఋతి ఋతుపవనాల కంటే ఈశాన్య ఋతుపవనాల వలనే ఎక్కువ వర్షం పడుతుంది. మామూలు వర్షపాతం 742 మి.మీ, నైఋతి ఋతుపవనాల వలన 554 మి.మీ. (జూన్ నుండి సెప్టెంబర్ వరకు), ఈశాన్య ఋతుపవనాల వలన 120 మి.మీ, శీతాకాలంలో 8 మి.మీ. 1992-93 సంవత్సరములో నైఋతి ఋతుపవనాల వలన 334 మి.మీ.లు, ఈశాన్య ఋతుపవనాల వలన 103 మి.మీ.లు, వేసవి కాలంలో 68 మి.మీ.లు వర్షపాతం నమోదైంది. ఇది అసలు కంటే 32 శాతం ఎక్కువ" (ఆ.ప్ర.ద, 1976:1028).

### V. జల వనరులు (నదులు)

"కృష్ణా, మూసి, ఆలేరు, దిండి, కనగల్, పెద్దవాగు ఇంకా హాలియా నదులు ఈ జిల్లాలో ప్రవహిస్తాయి. (ఇక్కడి జానపదులు అహల్య నదిని హాలియా నదిగా వ్యవహరిస్తారు). ఈ నదుల్లో జిల్లా దక్షిణ సరిహద్దు నుండి ప్రవహించు కృష్ణానది ముఖ్యమైనది. దేవరకొండ తాలూకాలోని ఎల్లేశ్వరం వద్ద నల్లగొండ జిల్లాలోకి ప్రవేశించి తూర్పు వైపుగా 85 కి.మీ. ప్రయాణించి కృష్ణాజిల్లాలో ప్రవేశిస్తుంది. తరువాత

1

పేర్కొనదగిన నది మూసి. ఇది కృష్ణా నదికి ఉపనది. ఇది వాయవ్య దిశ నుండి ఈ జిల్లాలోకి ప్రవేశించి తూర్పు వైపుగా 85 కి.మీ. ప్రయాణించి కృష్ణా జిల్లాలో ప్రవేశిస్తుంది. తరువాత పేర్కొనదగిన నది మూసి. ఇది కృష్ణానదికి ఉపనది. ఇది వాయవ్య దిశ నుండి ఈ జిల్లాలోకి ప్రవేశించి తూర్పు వైపు 64 కి.మీ. దూరం ప్రవహించి, 153 కి.మీ. తర్వాత ఆలేరు నదిలో కలిసి వాడపల్లి వద్ద కృష్ణతో సంగమిస్తుంది. పెద్దవాగు, దిండి నదులు దేవరకొండ తాలూకాలో ప్రవహించి కృష్ణాలో కలుస్తాయి. హాలియా నది నల్లగొండ తాలూకాలోని నారాయణపూరుకు పశ్చిమాన ఉన్న కొండల్లో పుట్టి ఆగ్నేయ దిశగా 132 కి.మీ. ప్రవహించి కొనగల్ గ్రామం వద్ద కొనగల్ నదితో పాటు కృష్ణానదిలో కలుస్తుంది. ఆలేరునది భువనగిరి తాలూకాలో ప్రవహించి మూసీనదిలో కలుస్తుంది" (ఆంధ్ర.ప్రదేశ్ దర్శిని, 1976:1028).

### i. ప్రాజెక్టులు

"మూసీనదిపై 1759లో నిర్మించిన ఆసిఫ్‌నగర్ ప్రాజెక్టు పురాతనమైనది. 1907-08 సంవత్సరంలో దీనిని మరమ్మత్తు చేశారు. ఇప్పుడు ఉన్న కాలువ పానుగంటిని పాలించిన ఉదయరాజు త్రవ్వించాడని తెలుస్తుంది. పానుగంటిలో ఉన్న ఉదయ సముద్రం అనే పెద్ద చెరువుకు నీటి సరఫరా చేయడానికని ఇప్పటి ఈ ప్రాజెక్టు నిర్మించడానికి ముందే, ఆయన ఆ కాలువ త్రవ్వించాడని ప్రతీతి. నల్లగొండకు వాయవ్యంగా 48 కి.మీ. దూరంలో రామన్నపేట తాలూకాలోని నెమలి కలువ గ్రామం దగ్గరలో ప్రాజెక్టు ఉంది. ఇది కుడివైపు నుండి ప్రారంభమై 93 కి.మీ. వంకరటింకరగా పయనిస్తూ నల్లగొండ, రామన్నపేట తాలూకాలలో ఉన్న 24 గ్రామాలలోని 3,880 హెక్టార్ల భూమిని సాగు చేస్తున్నది. పానగల్లులోని పెద్ద చెరువులో కలిసేముందు, ఇది ఆ దారిలోనే ఉన్న 18 చిన్న చెరువులకు కూడా నీరందిస్తుంది".

"16వ శతాబ్దంలో మూసీనదిపై శాలిగౌరవరం అనే మరో ప్రాజెక్టును కూడా నిర్మించారు. ఆసిఫ్‌నగర్ ప్రాజెక్ట్ ప్రవాహానికి 19 కి.మీ. దిగువన రామన్నపేట తాలూకాలోని పల్లివాడ గ్రామ సమీపంలో ఈ ప్రాజెక్టు ఉంది. దీనిని కూడా 1907-08 సంవత్సరంలోనే మరమత్తు చేశారు. దీని క్రింద 1620 హెక్టార్ల భూమి సాగవుతుంది.

1

కృష్ణా నదికి మరో ఉపనది అయిన దిండిపై దిండి ప్రాజెక్టు నిర్మించారు. ఇది దేవరకొండ తాలూకాలోని గుండ్లపల్లి దగ్గర ఉంది. దీనిని దేవరకొండ నుండి 38 కి.మీ. దూరంలో దిండి, కృష్ణాల సంగమ స్థలానికి 64 కి.మీ. ఎగువన 1943లో నిర్మించారు. దేవరకొండ తాలూకాలోని 19 గ్రామాలలో 6575 హెక్టారుల భూమికి దిండి ప్రాజెక్టు నీరు అందిస్తుంది".

"జిల్లాలో ఉన్న మరో ప్రాజెక్టు మూసీనదిపై కట్టినారు. ఇది సూర్యాపేట తాలూకాలోని సోలిపేట గ్రామం దగ్గరలో ఉంది. హైదరాబాద్, మచిలీపట్నం జాతీయ రహదారి మీద ఉన్న టేకుమట్ల వంతెనకు 10 కి.మీ ఉత్తరాన, మూసీ కృష్ణాల సంగమ స్థలానికి 64 కి.మీ. ఎగువన నిర్మించబడినది. ఈ ప్రాజెక్టు క్రింద 16,600 హెక్టార్ల భూమి సాగవుతుంది".

**నాగార్జున సాగర్**

"ఆనాటి హైదరాబాద్ సంస్థానం, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణానదిపై ఒక ప్రాజెక్టును నిర్మించాలని 1903వ సంవత్సరం నుండి అనుకుంటూ ఉండేవి. ఈ తలంపు 1955 నాటికి ఒక రూపం ధరించింది. నల్లగొండ జిల్లాలోని నందికొండ గ్రామానికి 2 కి.మీ. దూరంలో నాగార్జునసాగర్ ఉంది. ఇక్కడ నదివెడల్పు 914.142 మీటర్లు. శూన్య వాదానికి మూల పురుషుడు, బౌద్ధమతానికి చెందిన ఆచార్య నాగార్జునుని పేరు ఈ ప్రాజెక్టుకు పెట్టినారు. 1955 డిసెంబర్ 10వ తారీఖున జవహర్ లాల్ నెహ్రూ దీనికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలోనే ఆయన బహుళార్థ సాధక ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారు".

"1247 మీ. ఎత్తు కట్టిన ఈ 'డ్యాం' ప్రపంచంలో అన్నింటి కన్నా ఎత్తు కలిగినది. దీనిని కట్టడం ద్వారా 284.9 చ.కి.మీ వైశాల్యం గల రిజర్వాయరును ఏర్పరిచారు".

"ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని సరఫరా చేయడానికి రెండు కాలువలు త్రవ్వినారు. 202 కి.మీ. పొడవున్న కుడికాలువను జవహర్ కాలువ అని, 179 కి.మీ. పొడవున్న ఎడమ కాలువను లాల్ బహదూర్ కాలువ అని వ్యవహరిస్తున్నారు. కుడి కాలువ

1

ద్వారా గుంటూరు, కర్నూలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో 4.76 లక్షల హెక్టార్ల భూమి, ఎడమ కాలువ ద్వారా నల్లగొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలలో 3.92 లక్షల హెక్టార్ల భూమి సాగవుతుంది".

"కాలువల త్రవ్వకం, డ్యాం కట్టడం 1976 నాటికే పూర్తయినా ఇంకా పిల్ల కాలువల త్రవ్వకం లాంటి పనులు కొన్ని మిగిలిపోయాయి. జూన్, 1983 నాటికి ఎడమ కాలువ సాగు శక్తిని 4,13,213 హెక్టార్లకు, కుడికాలువ సాగుశక్తిని 2,94,624 హెక్టార్లకు పెంచారు. 1983వ సంవత్సరాంతానికి డ్యాం మీద రూ. 68.80 కోట్లు, కుడికాలువ మీద రూ. 169.85 కోట్లు, ఎడమ కాలువ మీద రూ. 244.65 కోట్లు ఖర్చు చేశారు" (ఆంధ్ర.ప్రదేశ్. దర్శిని, 1976:1035-1036).

## vi. ఖనిజములు

"సున్నపురాయి నిల్వలు అత్యధికంగా ఉన్న జిల్లా కావడంతో సిమెంటు ఉత్పాదనలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానాన్ని ఆక్రమించినది. రాష్ట్రంలో ఉన్న మొత్తం సున్నపురాయి నిక్షేపాలు 1,38,580 లక్షల టన్నుల్లో, ఈ జిల్లాలో ప్రవహిస్తున్న కృష్ణానది ఉత్తరం ఒడ్డున ఉన్న భూభాగంలో 28,000 లక్షల టన్నులు సున్నపురాయి ఉన్నట్లు అంచనా వేశారు".

"ఈ సున్నపురాళ్ళు సాధారణంగా చాలా పెద్దవిగా ఉంటాయి. కాని అప్పుడప్పుడు పసుపు రంగులో ఉండి, పలచగా ఉండే రాళ్ళు కూడా బయటపడతాయి. వజీరాబాద్ (ఓడపల్లి) పశ్చిమ భాగం నుండి అడవి దేవుల పల్లి దక్షిణ భాగం వరకు ఉన్న 16 కి.మీ. దూరంలోకి 8 కి.మీ. వెడల్పున ఉన్న భూభాగంలో ఈ సున్నపు రాయి నిక్షేపాలు ఉన్నాయి. ఈ రాళ్ళు బూడిద, తెలుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం, గోధుమవన్నె, ఇంకా రక్తనీలపు రంగులలో ఉండే సున్నపురాయి పెదవీడు తూర్పు వైపు నుండి హుజూర్‌నగర్ తాలూకాలో రామాపురం నైఋతి దిక్కు వరకు దొరుకుతుంది".

"1989-90 సంవత్సరంలో 2,694 టన్నుల సున్నపు రాయిని, 19,750 టన్నుల క్వార్ట్‌జ్‌ను ఉత్పత్తి చేయుటం జరిగినది''. (ఆంధ్ర.ప్రదేశ్. దర్శిని,1976:1028-1029).

1

### vii. వన్యరక్షణ కేంద్రం

"నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు కృష్ణానది పొడవునా 3,568 చ.కి.మీ. విస్తీర్ణంలో వ్యాపించియున్న రిజర్వు అడవి, దేశంలోని వన్య సంరక్షణ కేంద్రాలన్నింటి కంటే పెద్దది. విస్తీర్ణంలో ఈ కేంద్రం ప్రపంచంలో అన్నిటికంటే పెద్దది. గుజరాత్‌లోని గిర్ అడవులు 500 చ.కి.మీ. స్థలం మాత్రమే ఆక్రమించగలిగాయి. దరిదాపు 200పులులు ఈ కేంద్రంలో వేటగాళ్ళ బారి నుండి బయటపడి సుఖంగా బ్రతుకుతున్నాయి. అంతరించి పోతాయనుకున్న పులులు ఇప్పుడు వాటి సంతాన అభివృద్ధిని చేసుకుంటున్నాయి. 1937లో వాటి సంఖ్య 36 కాగా, 1076 నాటికి ఈ సంఖ్య 138 కి పెరిగినది. అలాగే 1979లో ఈ సంఖ్య 148 కాగా, 1984 సంవత్సరము నాటికి ఈ సంఖ్య 164కి చేరినది".

"ఈ ప్రాంతంలో మొసళ్ళకు కూడా పునరావాస సౌకర్యమేర్పరచినారు. ముఖ్యంగా వన్యమృగాలు నివసిస్తున్న 1200 కి.మీ. విస్తీర్ణాన్ని శ్రీశైలం జాతీయ ఉద్యానవనంగా (Srisailam National partk) ప్రకటించాలని ఒక యోచన ఉన్నది. అంతరించి పోతున్న వన్యమృగాల సంతతని వృద్ధిచేసి, వాటికి సంరక్షణ కల్పించడం ఈ జాతీయ వనం ప్రథమోద్దేశం. ఈ అవసరాన్ని గుర్తించి భారత ప్రభుత్వం 'ప్రాజెక్ట్ టైగర్' పథకాన్ని ప్రకటించినది".

### viii. రోడ్డు, రైలు మార్గాలు

"ఈ జిల్లాలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్డు, రవాణా మార్గాలు ఉన్నాయి. హైదరాబాద్ నుండి విజయవాడ వరకు ఉన్న 9వ నెంబరు జాతీయ రహదారి ఈ జిల్లాలో ముఖ్యమైనది. ఈ జిల్లాలోని దాదాపు ప్రతి గ్రామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (APSRTC)కి సంబంధించిన బస్సులు నడుస్తున్నాయి'.

'హైదరాబాద్, కాజీపేట మార్గంలో ఉన్న భువనగిరి నుండి నల్లగొండ ద్వారా మాచర్ల–గుంటూరు మార్గంలో ఉన్న నడికుడి వరకు 150 కి.మీ. పొడవు గల బ్రాడ్‌గేజి మార్గాన్ని నిర్మించినారు. హైదరాబాద్ నుండి కాజీపేట వెళ్ళే రైళ్ళు జిల్లాలో 33 కి.మీ. దూరం ప్రయాణం చేస్తాయి. ఈ మార్గం 1986లో నిర్మించారు". (ఆంధ్ర. ప్రదేశ్.దర్శిని, 1976:1036).

1

## iX. వ్యవసాయం

"జిల్లాలో ఎక్కువగా ఎర్ర నేలలు ఉన్నాయి. ఇవి ఎక్కువగా ఇసుక కలిసిన అడుసు భూములు. కొన్నిచోట్ల బంకమన్నుతో నిండిన నేలలు ఉన్నాయి. పల్లపు ప్రాంతాలలో పత్తి పంటకు అనువైన నల్ల భూములు కూడా కన్పిస్తాయి. ఈ భూములు కృష్ణా నదీ  పరిసర ప్రాంతములలో ఎక్కువగా ఉన్నాయి. ఎర్ర నేలలు లవణ క్షార రహితమై ఉంటాయి. నల్ల భూములలో క్షారాలతో పాటు త్వరగా కరిగిపోయే లక్షణమున్న లవణాలు కూడా ఉంటాయి. పిల్ల కాల్వల ద్వారా నీటి సరఫరా చేస్తే ఈ ఎర్ర నేలలు వరి పంటకు అనువుగా ఉంటాయి. అన్ని రకాల వర్షాధార పంటలకు ఈ నేల పని కొస్తుంది. బంకమన్నుతో నిండి ఉన్న నల్ల భూములలో ఎర్ర నేలల కంటే ఎక్కువ సారం ఉంటుంది.

"ఈ భూములు రబీ, ఖరీఫ్ పంటకు చాలా అనువుగా ఉంటాయి. ఈ నేలలలో సున్నపు కార్బొనేటు ఎక్కువగా ఉంటుంది. గడచిన మూడు సంవత్సరాలలో జిల్లాలోని భూమిని వినియోగించిన తీరు ద్వారా ఈ విషయములు తెలిసినాయి".

"సాగు క్రింద ఉన్న విస్తీర్ణంలో 65.68 శాతం ఆహార పంటలకు ఉపయోగిస్తున్నారు. సగటున 6.82 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తున్నారు". (ఆంధ్ర. ప్రదేశ్.దర్శిని;1976:1033).

## X. పరిశ్రమలు

"సిమెంట్ ఉత్పాదనలో నల్లగొండ జిల్లా స్థానం రాష్ట్రంలో ప్రథమం. సంవత్సరానికి 5.64 లక్షల టన్నుల సిమెంటు ఇక్కడ ఉత్పత్తి అవుతుంది. సంవత్సరానికి 60,000 టన్నుల సిమెంటు ఉత్పాదక శక్తి కలిగిన కర్మాగారాలు, 4.3 లక్షల టన్నులు ఉత్పాదక శక్తి కలిగిన కార్మాగారం ఒకటి ఇక్కడ ఉన్నాయి".

"మిర్యాలగూడ వద్ద ఉన్న రాశి సిమెంటు కర్మాగారం ఉత్పాదక శక్తి 3 లక్షల టన్నుల నుండి 8 లక్షల టన్నుల వరకు ఉంటుంది. ఇంకా కొన్ని సిమెంటు కర్మాగారాలు నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ జిల్లాలో ప్రతి సంవత్సరంల సుమారు 18 లక్షల

1

టన్నుల సిమెంటు ఉత్పాదన జరిగే అవకాశము ఉన్నది”.

(ఆంధ్ర.ప్రదేశ్. దర్శిని, 1976:1037).

## 3. చారిత్రకం

“నల్లగొండ పట్టణంను అతి ప్రాచీన కాలంలో నీలగిరి అని పిలిచేవారు. రెండు నల్ల రాతి కొండల మధ్య ఉండటం వలన నల్లగొండ అనే పేరు వచ్చి ఉండవచ్చు. ‘దీవి కొండలు’ పేరు నల్లకొండలుగా మారి ఈ పట్టణానికి నల్లగొండ అనే పేరు వచ్చి ఉండవచ్చునని చెప్పవచ్చును. పులకేశి వంటి గొప్ప చక్రవర్తులను సైతం వీరోచితంగా ప్రతిఘటించి స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొని మహాసామ్రాజ్యాన్ని నిర్మించి, దక్షిణ పథాన్ని అజేయంగా ఏలిన శాతవాహన రాజుల పాలనలో ఒకప్పుడు ఈ ప్రాంతం ఉండేది. తర్వాత ఆంధ్ర రాజుల వంశానికి చెందిన కదంబవంశ శాఖవారు పానగల్లు రాజధానిగా ఈ ప్రాంతాన్ని స్వతంత్రంగా పరిపాలించారు. చాళుక్య రాజైన కీర్తివర్మ వీరిని జయించడంతో కొంత కాలం చాళుక్యుల పాలనలో ఉంది”.

“చాళుక్యుల పతనానంతరం కాకతీయ సామ్రాజ్యంలో భాగమైనది. చివరి రోజుల్లో కాకతీయ చక్రవర్తుల రాజప్రతినిధులు పానగల్లు నుండి నల్లగొండకు మారినారు. తర్వాత బహమనీ రాజులతో వీరోచితంగా అనేక యుద్ధాలు చేసిన జలాల్‌ఖాన్‌కు నల్లగొండ రాజధానిగా ఉండేది. కొంతకాలం తర్వాత గోలుకొండ కుతుబ్ షాహిలు తిరిగి నల్లగొండను జయించారు. కుతుబ్ షాహిలలో చివరి వాడైన తానీషాను బందీ చేసి, 1687లో ఔరంగజేబు దక్కన్ ప్రాంతాన్ని హస్తగతం చేసుకోవడంతో ఈ ప్రాంతం కూడా మొగలాయిల అధికారం క్రిందకొచ్చి, దక్కన్ సుబా(రాష్ట్రం)లో భాగంగా ఉండేది. మొగలాయిల రాజప్రతినిధి నిజాం ఉల్–ముల్క్ స్వతంత్రుడై అసఫ్ జాహి వంశం స్థాపించడంతో హైదరాబాద్ సంస్థానంలో, మెదక్ సుబాలో ప్రత్యేక జిల్లాగా ఉండేది”. (ఆంధ్ర.ప్రదేశ్.దర్శిని, 1976:1029–1030).

### i. స్వాతంత్ర్య పోరాటం

“1920 మార్చి, ఏప్రిల్ నెలల్లో ఖిలాపత్ దినాన్ని పాటించడం ద్వారా ఈ

1

జిల్లాలో నిజాము పాలనలో ఉన్న ఇతర జిల్లాల వలనే, స్వాతంత్ర్య సముపార్జనాసక్తి పెరిగినది. ఇదే సంవత్సరములో నరసింహారావు అనే ఆయన 'నీలగిరి' అనే వారపత్రికను ప్రారంభించారు. నిజాము దుష్ట పాలనకు వ్యతిరేకంగా గొంతెత్తిన మొట్ట మొదటి పత్రిక ఇదే. ఈ పత్రిక 5 సంవత్సరములు నడిచినది. వాక్ స్వాతంత్ర్యం కావాలని తీవ్రంగా పోరాడిన ఈ పత్రిక గొంతును నైజాము పాలకులు నొక్కేశారు".

"తెలంగాణాలో స్వాతంత్ర్య సమరభేరిని మ్రోగించిన ఆంధ్ర మహాసభ రెండవ సమావేశానికి ఈ జిల్లాలోని దేవరకొండ స్థావరమైనది. ఈ సమావేశం 1931లో జరిగింది". (ఆ.ప్ర.ద. 1976:1030).

## ii. పరిపాలనా విభాగాలు

### అ. పట్టణాలు

"84,674 మంది ఉన్న నల్లగొండ పట్టణం జిల్లా కేంద్రం, హైదరాబాద్ నుండి 102.99 కి.మీ. దూరంలోనూ భువనగిరి రైలు స్టేషన్ నుండి 78.86 కి.మీ. దూరంలో ఉంది. పూర్వం దీనిని నీలగిరి అని పిలిచారు. అల్లాఉద్దీన్ బహమనిషా దీనిని ఆక్రమించిన తర్వాత ఇది నల్లగొండగా మారినది. ఈ పట్టణం రెండు కొండల మధ్య ఉన్నది. ఉత్తర దిక్కున ఉన్న కొండ మీద షాలతీఫ్ సమాది, దక్షిణ దిక్కున ఉన్న పర్వతంపై కాకతీయులు నిర్మించిన బలిష్ఠమైన కోట ఉన్నాయి. అంతేగాక కాలగతిలో కక్షలకు గురై, చివరికి శిధిలాలుగా మిగిలిన అనేక కట్టడాలు, ఆలయాలు ఇక్కడి పూర్వపు ఔన్నత్యాన్ని తెలియచేస్తున్నాయి. ఇక్కడ కాకతీయులు 13వ శతాబ్దంలో నిర్మించిన ఒంటి రాతి స్తంభం చూడదగినది. దీని ఎత్తు 13 మీటర్లు. సబ్బుల తయారీ, తోళ్ళ పరిశ్రమలు ఇక్కడ ముఖ్యమైన పరిశ్రమలు. నల్లగొండకు 2.41 కి.మీ. దూరంలో ఉన్న పానగల్ చరిత్ర ప్రాధాన్యత గల ప్రదేశం. కదంబరాజు వంశానికి చెందిన ఒక శాఖ పానగల్‌ను రాజధానిగా చేసికొని పరిపాలించినట్లు చరిత్ర వల్ల తెలుస్తుంది. తర్వాత దీనిని చాళుక్య రాజైన కీర్తివర్మ జయించినాడు. కాకతీయులు ఇక్కడ నిర్మించిన ఆలయాలు, వారి నిర్మాణ చాతుర్యానికి నిదర్శనం. వీటిలో పచ్చల సోమేశ్వరస్వామి, చెన్న కేశవస్వామి దేవాలయాలు పేర్కొనదగినవి".

1

"ఇంకా ఈ జిల్లాలో 60,563 మంది జనాభాగల సూర్యాపేట, 40,701 జన సంఖ్య గల భువనగిరి; 65,836 మంది జనం ఉన్న మిర్యాలగూడాలు మునిసిపాలిటీలు. కోదాడ (33,827), ఉత్తర విజయపురి (21,286), యాదగిరి గుట్ట(11,147), రామన్నపేట(8,121), చండూరు (6,333), దేవరకొండ(21.116) ముఖ్యమైనవి". (ఆ.ప్ర.ద, 1976:1030–1031).

**ఆ. గ్రామాలు :** "ఈ జిల్లాలో 1,171 నివాస గ్రామాలు ఉన్నాయి. 1,013 గ్రామ పంచాయితీలు ఉన్నాయి". (ఆ.ప్ర.ద, 1976:1031).

**ఇ. తాలూకాలు**

"నల్లగొండ, సూర్యాపేట, నక్రేకల్, చండూరు, తుంగతుర్తి, భువనగిరి, రామన్నపేట, ఆలేరు, మోత్కూరు, మిర్యాలగూడ, కోదాడ, దేవరకొండ, హుజూర్‌నగర్, నిడమనూర్, నాంపల్లి మొదలగునవి. తాలూకాల విధానాన్ని తొలగించి జిల్లాని 1985 మే నెలలో 59 రెవెన్యూ మండలాలుగా విభజించారు".

**ఈ. అసెంబ్లీ, పార్లమెంటు స్థానములు**

"నల్లగొండ జిల్లాలో మొత్తము 12 అసెంబ్లీ స్థానములు ఉన్నవి. 1. నల్లగొండ 2.దేవరకొండ 3.నాగార్జున సాగర్ 4.కోదాడ 5.హుజూర్‌నగర్ 6.మిర్యాలగూడ 7.నక్రేకల్ 8.మును.గోడు 9.సూర్యాపేట 10.తుంగతుర్తి 11.భువనగిరి 12.ఆలేరు.

'ఈ స్థానములలో దేవరకొండ స్థానమును షెడ్యూల్డు తెగల వారికి, సూర్యాపేట, ఆలేరు స్థానములు షెడ్యూల్డు కులాల వారికి రిజర్వు చేయబడినవి".
(ఆ.ప్ర.ద, 1976:1031).

ఈ జిల్లాలో రెండు పార్లమెంటు స్థానములు ఉన్నవి. 1. నల్లగొండ 2. భువనగిరి

**iii. శాసనములు – అ. అనంతగిరి**

"కోదాడ మండలములోని అనంతగిరి గ్రామంలో ఒక శాసనం లభించినది. ఈ గ్రామం చుట్టు, ప్రక్కల ఉండే కుంటలలో 'రామ కుండము' అనే పేరు గల ఒక కుంట (లేదా బావి) ఉండేది అని ఇక్కడ ఉన్న ఒక శాసనం ద్వారా తెలుస్తుంది. ఈ శాసనాన్ని కుతుబ్ షాహీల తాలూక్ దారుడైన చంద్రభానుడు వేయించాడు. ఈయన

1

చాళుక్య వంశానికి చెందిన క్షత్రియుణ్ణి అని శాసనంలో తెలియచేశాడు. ఈయన క్రీ.శ. 1856వ సంవత్సరములో నలనామ సంవత్సర జ్యేష్ఠ బహుళ అమావాస్య రోజున వచ్చిన సూర్యగ్రహణం నాడు ఈ కుండాన్ని బాగు చేయించాడు".

అతడు వేయించిన శాసన పాఠం

"1.శ్రీ స్వస్తి శ్రీ॥శా॥శె॥ ( ) అ॥ నల నామ సంవ్వ

2.త్సర జ్యేష్ఠ బ। 30 బు । సూర్యగ్రహణ పుణ్య కాలము

3.నాడు నామ కుండ్డము పరామరిక చెశి పూడికె తీ

4.యించంగా నడమ గాడి బావి కనిపించె గనక పునరు

5.ద్ధారికము చేశిన వారు చాళుక్య వంశజ క్షత్రియుడు చంద్రు

6.భాను తా (లుఖ) దారునింగారు ॥ శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ"

(Parabrahma sastry 1992: 367-368)

**ఆ. గణపవరం**

"ఈ గ్రామంలోని శ్రీవరవర రంగనాయక స్వామి దేవాలయంలో రంగనాయక స్వామి, శ్రీదేవి, భూదేవి, మూల విరాట్ విగ్రహాలు మరియు సుమారు రెండడుగుల రంగనాయక స్వామి, శ్రీదేవి, భూదేవి, పంచలోహా విగ్రహాలు ఒక్కొక్కటి మూడేసి ఉన్నాయి. ఈ ఆలయంలో సుమారు 40 అడుగుల మరియు 18 అడుగుల ఇత్తడి తొడుగుల ధ్వజ స్తంభాలు రెండు ఉన్నాయి.

వీటిలో చిన్న ధ్వజ స్తంభం యొక్క క్రింది భాగంలో ఇత్తడి తొడుగు మీదనే ఒక శాసనం చెక్కబడి ఉన్నది".

ఆశాసన పాఠం

"1. శాలి వాహన శకవర్ష బులు

2. కల్యాది అగునేటి వర్తమా

3. న వ్యవహారిక రాక్షసనామ సం॥ ర

4. చైత్ర బ గురువారం శ్రీమ (ద్వ) రావ

5. ర పుర ఎ రంగనాయక స్వామి నా

1

6. రి సంన్నిధిన దాసాన దాసుడు కొం

7. డ పల్లి వరదయ్య సమర్పించ్ని

8. ధ్వజం.

ఈ శాసనం ప్రకారం ఈ ధ్వజ స్తంభాన్ని శా.శ. 1837 (క్రీ.శ. 1915) లో కొండపల్లి వరదయ్య అనే వ్యక్తి వేయించినాడని తెలుస్తుంది.

ఈ శాసనాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు Inscriptions of Andhra Pradesh (Nalgonda district) volume 1లో పుటలు 370–371 లో ప్రకటించారు". (Parabrahma sastry, 1992:370–371).

**ఇ. తొగర్రాయి**

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురావస్తుశాఖ వారు ప్రచురించిన, Andhra Pradesh (Nalgonda district)

volume. I లో తొగర్రాయిలో దొరికిన ఒక శాసనం ప్రకటించబడినది. ఈ శాసనం కాకతీయ రాజైన ప్రతాపరుద్ర దేవుల కాలంలో, ప్రతాపరుద్రుని నాయం కరమైన విశ్వనాథదేవుడు ఇక్కడి శివాలయానికి ఎన్నో భూములు కానుకలు ఇచ్చినట్లు తెలుపుతున్నది. ఈ విశ్వనాథదేవుని కరణం ముడిపి కంటి మల్లయ అనే వ్యక్తి ఒక పశువుల కొట్లాటలో మరణించిన తన భార్య పోసాని, సోదరులు ముడిపి కంటి మాదయ, దేవయల పేర్ల మీద క్రీ.శ. 1289లో మూడు శివలింగాలు ప్రతిష్ఠ చేయగా, వాటికి 1292లో విశ్వనాథదేవుడు గోపురాలు కట్టించి, మళ్ళీ 1296లో కొన్ని భూములను మాన్యాలుగా ఇచ్చినట్లు ఈ శాసనం తెలుపుతున్నది. ఈ శాసన కాలం క్రీ.శ. 1296". (Parabrahma sastry, 1992:263–268).

## 4. సాంస్కృతికం

i. **భాషలు :** "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మాతృభాష, అధికార భాషగా తెలు గు భాష ఉన్నది. సుమారుగా 90 శాతం మంది ప్రజల మాతృభాష అయిన తెలుగునే మాట్లాడుచున్నారు. ఆ తర్వాత సుమారుగా 10 శాతం మంది ప్రజలు తెలుగు భాషతో

1

పాటు ఉర్దూ, ఇంగ్లీషు భాషలను మాట్లాడుచున్నారు. ముస్లింలు మాట్లాడే ఉర్దూ భాషలో, జాతీయ భాష అయిన హిందీ పదాలు కూడా కలిసి ఉంటున్నాయి. ఈ జిల్లాలోని ప్రజలు విద్యార్థి దశలో స్కూళ్ళలో మాతృభాష అయిన తెలుగుతో పాటు, జాతీయ భాష అయిన హిందీని, ప్రపంచ భాష అయిన ఇంగ్లీషును చదువుతున్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, ఫ్యాక్టరీల ఆధారంగా ఈ జిల్లా ఆర్థికముగా అభివృద్ధిలో ఉన్నది. ఈ జిల్లాలో విద్యావ్యాప్తి వలన సాహిత్య, సాంస్కృతిక వికాసము జరుగుతున్నది".

### ii. మతములు

"భారతదేశం హిందూ సంస్కృతి ఎక్కువగా ఉన్న దేశం అందువలన ఈ జిల్లా లోని 90 శాతం మంది ప్రజలు హిందూ సంస్కృతిని అనుసరించుచున్నారు. ఈ జిల్లాలో హిందూ మతం ప్రధానమైన మతం. ఆ తర్వాత ఇస్లాం, క్రైస్తవ మతములు రెండవ స్థానాన్ని పొందుచున్నాయి. ఈ జిల్లాలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు సామూహికమైన ఉత్సవములు, జాతరలు, తిరునాళ్ళు అందరూ కలిసి జరుపుకుంటూ మత సహనాన్ని పాటిస్తున్నారు. అదే విధంగా వేష, భాషలలో కూడా మత సహనమును పాటించుచున్నారు. ఈ జిల్లాలో హిందువుల దేవాలయములు, ముస్లింల మసీద్‌లు, క్రైస్తవుల చర్చీలు, ముఖ్యమైన గ్రామాలలో ఉన్నాయి".

### iii. వృత్తులు

"ఈ జిల్లాలో ప్రధాన వృత్తి వ్యవసాయం. ఆహార ధాన్యాలైన వరితోపాటు, కంది, పెసర, మినుము, వేరు సెనగ, మొక్కజొన్న మొదలైన పప్పు ధాన్యాలు పండిస్తున్నారు. ఈ జిల్లాలో చాలా చెరువులు, కుంటలు, కాలువలు, నదులు ఉండటం వలన, కొన్ని వేల మంది ప్రజలు చేపలు పట్టి జీవనం సాగిస్తున్నారు. వివిధ కులములకు చెందిన వాళ్ళ కుల వృత్తులు అయిన చేతి వృత్తుల ద్వారా, వివిధ రకముల వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారు. అదే విధంగా ఈ జిల్లాలో కొంతమంది ప్రజలు కోళ్ళు, పందుల, గొర్రెల, మేకల మొదలగు వాటి పెంపకం మరియు పాడి పశువుల పోషణల ద్వారా జీవనం సాగిస్తున్నారు. అదే విధముగా మధ్యతరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు నెలకొల్పడం

1

ద్వారా కొందరికి జీవనోపాధి లభించుచున్నది. ఆర్థిక, సాంకేతిక ప్రగతి మూలంగా ఈ జిల్లా పారిశ్రామికంగా ఉన్నత స్థాయిలో ఉన్నది".

**iv. యాత్రాస్థలములు – చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత**

**అ. భువనగిరి**

"భువనగిరి హైదరాబాద్‌కు 51 కి.మీ.ల దూరంలో ఉన్నది. ఇక్కడ నిర్మించ బడిన ఒక కోట క్రింది భాగాన భువనగిరి పట్టణం ఉన్నది. ఈ కోట ఒకే రాతిపై కట్టినారు. కాకతీయుల రాణి రుద్రమ్మ, ఆమె మనుమడు ప్రతాపరుద్రుడి చరిత్రలు ఈ కోటకు సంబంధించి ఉన్నవి. తూర్పు దక్షిణ దేశం నుండి ఇందు లోకి ప్రవేశించడం చాలా కష్టం. పశ్చిమ చాళుక్య రాజైన ఆరవ త్రిభువన మల్ల విక్రమాదిత్యుడు ఈ కోటను నిర్మించినాడని తెలుస్తున్నది. అందుచేతనే ఈ పట్టణమునకు త్రిభువనగిరి అని పేరు పెట్టినారు. కాలక్రమేణ ఆ పేరు భువన గిరి గాను, ఆ తర్వాత భోన్‌గిరి గాను రూపాంతరము చెందినది. దీనిని మంచి విహార యాత్రా స్థలంగా భావించి ప్రజలు దర్శిస్తున్నారు. ఈ పట్టణం మట్టి పాత్రల తయారీకి ప్రసిద్ధి చెందినది".

(ఆ.ప్ర.ద, 1976:1031)

**ఆ. కొలనుపాక**

"హైదరాబాద్ నుండి కాజీపేట వెళ్ళే మార్గంలో ఉన్న ఆలేరు రైల్వేస్టేషన్ నుండి 6.44 కి.మీ. దూరంలో ఉన్న కొలనుపాక మరో చూడతగిన స్థలం. 93.29 చదరపు కి.మీ. వైశాల్యం కలిగిన ఊరు. ఒకప్పుడు భోగ భాగ్యాలు ఉండిన నగరం. ఇక్కడ నిర్మించిన అనేక ఆలయములు, కోటలు, దేవాలయములు శిథిలములను ఇంకా ఇక్కడ చూడవచ్చు. ఈ స్థలమునకు చరిత్ర ప్రాముఖ్యత ఉన్నది. పురావస్తుశాఖ వారు నిర్వహించిన త్రవ్వకములలో ఒకే చోట 13 పెద్ద పెద్ద స్తంభములు లభించినాయి. ఈ స్తంభములపై కొన్ని శాసనములు చెక్కబడి ఉన్నాయి. వీటిని స్థానిక సోమేశ్వరస్వామి ఆలయ ప్రాంగ ణములో ఉన్న పురావస్తు ప్రదర్శనశాలలో ఉంచారు. స్తంభాలపై చెక్కబడిన శాసనాలను బట్టి నేటి ఈ గ్రామం వివిధ పేర్లతో పిలువబడేది అని తెలుస్తుంది. కొలను

1

పాక, కొట్టాయపాక, కొల్లిపాక, బింబావతి పురం, వ్యాఖ్యాన నగరం అనేవి ఒకప్పటి పేర్లు. ఇక్కడ ఉన్న జైన మందిరం ప్రజలకు పెద్ద ఆకర్షణ మరియు యాత్రా స్థలం. ఈ గ్రామానికి 1.6 కి.మీ. దూరంలో ఉన్న కట్టమీద నిలబడి ధనమల్లి అని పిలిస్తే శోకతప్తమైన శబ్దం లాంటి దేదో వినిపిస్తుంది. అయితే ఇది ప్రతిధ్వని అని తెలుసుకోడానికి దరిదాపుల్లో కొండచరియలు గాని, బండరాళ్ళుగాని కానరావు. ఇక్కడ మహావీరుని జైన మందిరాన్ని దర్శించడానికి దేశం నలుమూలల నుండి జైనులు ఇక్కడికి వస్తున్నారు". (ఆ.ప్ర.ద, 1976: 1031–1032).

**ఇ.పోచంపల్లి**

"బీబీనగర్ రైలు స్టేషను నుండి 9.66 కి.మీ., భువనగిరి నుండి 14.48 కి.మీ. దూరంలో పోచంపల్లి ఉంది. ఆచార్య వినోబాభావే భూదానోద్యమం 1950లో ఇక్కడే ప్రారంభమైనది". (ఆ.ప్ర.ద, 1976: 1032).

**ఈ.యాదగిరి పల్లి**

"హైదరాబాద్– కాజీపేట మార్గంలో ఉన్న రాయగిరి రైలు స్టేషను నుండి 4.82 కి.మీ., భువనగిరి నుండి 12.87 కి.మీ., హైదరాబాద్ నుండి 64.37 కి.మీ. దూరంలో యాదగిరి పల్లి ఉంది. హైదరాబాద్, కాజీపేటల నుండి ఈ గ్రామానికి మంచి రోడ్డు రవాణా సౌకర్యం ఉంది. ఇక్కడ లక్ష్మీనరసింహ స్వామి కొలువై ఉన్న యాదగిరి గుట్ట ముఖ్యమైనది. ఈ యాదగిరి లేదా యాదగిరి గుట్ట పైనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని యాదవులు నిర్మించినారని ప్రతీతి. నరసింహస్వామి దర్శనార్థమై నలుమూలల నుండి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. కొండపైకి నడచివెళ్ళిడానికి మెట్లు, వాహనాలపై వెళ్ళడానికి రోడ్డు కూడా ఉన్నాయి". (ఆ.ప్ర.ద, 1976: 1032).

**ఉ.మేళ్ళ చెరువు**

"ఇది హుజూర్‌నగర్ నుండి 9.6 కి.మీ., ఖమ్మం రైలు స్టేషను నుండి 67.60 కి.మీ. దూరంలో ఉన్నది. ఈ గ్రామానికి 19.31 కి.మీ. దూరంలో ముక్త్యాల ఉంది. ఇక్కడి నుండి కృష్ణానదిలో విజయవాడకు పడవలో వెళ్ళవచ్చును. కాకతీయులు నిర్మించిన

1

స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయం ఇక్కడ ప్రసిద్ధి చెందినది. ఈ ఆలయంలో శివలింగం తెల్లరంగులో ఉండి 1.83 మీటర్ల ఎత్తు ఉంటుంది. దీని వృత్తవ్యాసం 0.34 మీటర్లు. ఈ లింగం పెరుగుతూ ఉంటుందని స్థానికులు నమ్ముతారు. ప్రతి 0.305 మీటర్ల పెరుగుదలకు దీనిపై ఒక గీత ఏర్పడుతుంది. ఈ లింగంపై ఆరు గీతల్ని కుంకుమతో అలంకరిస్తారు". (ఆంధ్ర.ప్రదేశ్.దర్శిని, 1976 :1032).

**ఊ.వాడపల్లి**

"ఇది మిర్యాలగూడకు 24.14 కి.మీ. దూరంలో ఉన్నది. నల్గొండ, గుంటూరు సరిహద్దుల్లో మూసీ, కృష్ణాలు సంగమించిన చోట ఈ స్థలం ఉన్నది. ఈ ప్రాంతంలో కృష్ణానదిని దాటించే పడవల వాళ్ళు నివసించే వారు. అందువలన దాన్ని వాడపల్లి అని పిలిచేవారు. తర్వాత దాన్ని తురకలు వజీరాబాద్‌గా మార్చారు. ఇక్కడ కాకతీయ ప్రతాపరుద్రుడు నిర్మించిన ఒక కోట ఉంది. శిధిలావస్థలో ఉన్నప్పటికీ దీనిని చూసిన వారు, ఆనాటి నిర్మాణ చాతుర్యాన్ని, మతపరమైన నమ్మకాల్ని, సాంఘీక కట్టుబాట్లను సులభంగా ఊహించవచ్చు. ఇక్కడ శ్రీ నరసింహస్వామి, ఆగతేశ్వరస్వామి ఆలయాలు ముఖ్య మైనవి. పంచనరసింహులలో వాడపల్లి నరసింహస్వామి ఒకడు. మిగిలిన నాలు గు దేవాలయాలు మట్టపల్లి, వెద్దరి, మంగళగిరి, కేతవరంలలో ఉన్నాయి. నర సింహస్వామి విగ్రహం ముందు మూడు దీపాలు వెలుగుతూ ఉంటాయి. మధ్యలో ఉన్న దీపం సరిగ్గా విగ్రహం నాసిక క్రింద రెప రెప లాడుతూ ఉంటుందనే భ్రమ కలుగుతుంది. శ్రీ అగస్తేశ్వరస్వామి ఆలయంలో ఉన్న శివలింగంపై పగులు ఉంది. దానిలో ఎప్పుడూ నీరు నిండి ఉంటుంది. ఈ నాటిని తొలగించిన మురుక్షణాన మళ్ళీ నిండిపోతుంది. అయితే 12.192 మీటర్ల ఎత్తులో ఉన్న శివలింగంలోకి నీరు ఎలా చేరుతుంది అనేది ఎవరికి అర్థంకాని ప్రశ్న". (ఆంధ్ర.ప్రదేశ్.దర్శిని, 19761032).

1

# నల్లగొండ జిల్లా
# గ్రామ నామములు
# భాషా పరిశీలన

# II. నల్లగొండ జిల్లా గ్రామ నామములు - భాషా పరిశీలన

## 1. సంధి పరిశీలన, సంధి స్వరూపం

త్వరితోచ్చారణలో అవ్యవహితంగా వచ్చిన శబ్దాల్లో జరిగే ధ్వనుల మార్పిడి సంధి. వ్యవహిత ఉచ్చారణలో పదాల మధ్య సంధి ప్రవర్తించదు. స్వరలోపమూ, దాని ఫలితంగా దగ్గరగా వచ్చిన వర్ణాల్లో సమీకరణాది మార్పులు తెలుగు సంధిలో జరుగుతాయి. పూర్వ పద అంత్య వర్ణానికి, పరపద ఆది వర్ణానికి సంధి జరుగుతుంది. అచ్చుకు అచ్చు పరమైనప్పుడు (అచ్చు+అచ్చు) గానీ, అచ్చుకు హల్లు పరమైనప్పుడు గానీ, (అచ్చు+హల్లు), హల్లుకు అచ్చు పరమైనప్పుడు గానీ, (హల్లు+అచ్చు), హల్లుకి హల్లు పరమైనప్పుడు గానీ సంధిలో మార్పు జరుగుతంది.

"పూర్వ పరస్వరంబులకుంబర స్వరం బేకాదేశం బగుట సంధి యనంబడు" అన్న చిన్నయ సూరి సూత్రం చాలా పరిమిత పరిధిని కలిగి ఉంది.

"కొన్ని అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడు, కొన్ని పదాలు కలిసి వాక్యంగా ఏర్పడేటప్పుడు వాటిలో ధ్వనులు పరస్పర ప్రభావం వలనో లేక చారిత్ర కారణాల వలనో మార్పు చెందుతూ ఉంటాయి. ఇటువంటి మార్పును సంధి అంటా రు. ఇంగ్లీషులో దీన్ని మార్ఫో ఫోనెమిక్స్ అంటారు". (సుబ్రహ్మణ్యం.పి.యస్. 1984:75) ఇది భాషలో సంహితాదశలో జరిగే మార్పులను సూచిస్తుంది.

## 2.సంస్కృత సంధులు

### i. సవర్ణ దీర్ఘ సంధి

సంధిలో సవర్ణమైన అచ్చులు కలిసినప్పుడు, వాటి దీర్ఘాచ్చు ఒక్కటే రావడం జరుగుతుంది.

అ+అ=ఆ

ప్రథమావయవంలోని పదాల మధ్య

ఉదాహరణకు: కంకన+అల.గూడెం= కంకనాల.గూడెం

1

ఇటువంటి సంధి 4 గ్రామనామములలో కన్పిస్తుంది.

ప్రథమ, ద్వితీయావయవాల మధ్య

ఉదాహరణకు: మేడ+అరం= మేడారం

అ+ఆ=ఆ

ప్రథమావయవంలోని పదాల మధ్య

ఉదాహరణకు: అప్ప+ఆజి.పేట= అప్పాజి.పేట

### ii. గుణ సంధి

సంధిలో అ,ఆ లకు ఇ,ఈ లు పరమైనప్పుడు 'ఏ' ఆదేశంగా వస్తుంది.

ప్రథమావయవంలోని పదాల మధ్య

అ+ఈ=ఏ

ఉదాహరణకు: గంగ+ఈశ్వర.పురం=గంగేశ్వర.పురం

ఇటువంటి సంధి 3 గ్రామ నామములలో కన్పిస్తుంది.

ప్రథమ, ద్వితీయావయవాల మధ్య

అ+ఈ=ఏ

ఉదాహరణకు: సర్వ+ఈశ్వర.పురం= సర్వేశర.పురం

### iii. అనునాసిక సంధి

'త' కారానికి 'న' పరమైనప్పుడు వర్గానునాసికమైన 'న' ఆదేశంగా వస్తుంది.

ప్రథమావయవంలోని పదాల మధ్య

ఉదాహరణకు: జగత్+నాథ.పురం= జగన్నాథపురం.

### iv. విసర్గ సంధి

విసర్గకు చకారం పరమైతే 'శ' కారం ఆదేశంగా వస్తుంది.

ప్రథమావయవంలోని పదాల మధ్య

ఉదాహరణకు: హరి:+చంద్ర.పురం= హరిశ్చంద్ర.పురం

## 3.తెలుగు సంధులు

తెలుగులో సాధారణంగా కనిపించే పరరూప సంధే, గ్రామనామాలలో కూడా ఎక్కువగా కనిపిస్తుంది.

1

## i. అచ్సంధి

(అచ్చు+అచ్చు)

ప్రథమావయవంలోని పదాలలో

<u>అ+అ:</u> రామ+అన్న.పేట= రామన్నపేట

ఇటువంటి సంధి 13 గ్రామనామాలలో కనిపిస్తుంది.

<u>అ+ఆ:</u>

ఉదాహరణకు: కొండ+ఆరం= కొండారం

ఇటువంటి సంధి 6 గ్రామ నామాలలో కనిపిస్తుంది.

ప్రథమ, ద్వితీయావయవాల మధ్య

<u>అ+అ</u>

ఉదాహరణకు: రేగ+అట్ల= రేగట్ల

ఇటువంటి సంధి 4 గ్రామ నామాలలో కనిపిస్తుంది.

<u>అ+ఆ</u>

ఉదాహరణకు: దుగ్య+ఆల= దుగ్యాల

ఇటువంటి సంధి 3 గ్రామ నామాలలో కనిపిస్తుంది.

<u>అ+ఊ</u>

ఉదాహరణకు: కొండ+ఊరు= కొండూరు.

ఇటువంటి సంధి 16 గ్రామ నామాలలో కనిపిస్తుంది.

<u>ఇ+ఊ</u>

ఉదాహరణకు: అల్లి+ఊరు= అల్లూరు.

ఇటువంటి సంధి 3 గ్రామ నామాలలో కనిపిస్తుంది.

<u>ఉ+ఊ</u>

ఉదాహరణకు: చిత్తలు+ఊరు= చిత్తలూరు

ఇటువంటి సంధి 4 గ్రామ నామాలలో కనిపిస్తుంది.

1

## ii. హల్సంది

అజంతాలైన తెలుగు పదాంశాలకు హలాది రూపాలు పరమైనప్పుడు, పూర్వ పదాంతంలోని చివరి అచ్చు లోపించడం వలన, పూర్వ రూపం హలంతం అవుతుంది. పూర్వ రూపంలోని చివరి హల్లుకు, పర రూపంలో మొదటి హల్లు కు సంహిత ఏర్పడి హల్సంధి కార్యాలు జరుగుతాయి.

డ్డు+ల> డ్ల

ఉదాహరణకు: ఎడ్ల.పురం (ఎడ్డు+లు)

డ+ల> ళ్ళ

ఉదాహరణకు: తాళ్ళ. సింగారం (తాడి+లు)

ర్ర+ల> ర్ల

ఉదాహరణకు: ఉర్ల గొండ(ఉరు+లు)

ండు+రా> డ్రా

ఉదాహరణకు: గండ్రాయి. వాని గూడ (గండు+రాయి)

లు+రా> ల్రా

ఉదాహరణకు: మొగల్రాజ. కోట (మొగలు+రాజ)

### అ. పదమధ్యాజ్లోపం

ఉదాహరణకు: i. వేటు < వేలుపు. (వేల్పు.పల్లి)

ii. కాల్వ < కాలువ. (కాల్వ.పల్లి)

### ఆ. అక్షర లోపం

ఈ క్రింది గ్రామ నామాలలోని పరరూపములోని ప్రథమాక్షరానికి లోపం కన్పిస్తుంది.

ఉదాహరణకు: బేత+వోలు= బేతోలు

### ఇ. అచ్చు లోపం

ప్రథమ, ద్వితీయావయవాలు ఒక పదంగా కూడునప్పుడు అచ్చుగాని, హల్లు గాని పరంగా ఉంటే పూర్వాచ్చుకు లోపం రావడం జరుగుతుంది.

1

హల్లు పరమైతే

ఉదాహరణకు: i. గుర్రము+పోడు > గుర్రం.పోడు

ii. అన్నము+పట్ల > అన్నం.పట్ల

iii. ఇద్దము+పల్లి > ఇద్దం.పల్లి

ఈ విధమైన సంధి 10 గ్రామనామాలలో కనిపిస్తుంది.

### ఈ. ద్విత్వ లోపం

అక్క, అన్న, అప్ప, అమ్మ పదాంశాలు గల గ్రామనామాల్లో ద్విత్వలోపం వైకల్పికం. అన్న రూపంలో అజ్లోపం కూడా కన్పిస్తుంది.

ఉదాహరణకు : i. అక్కెన.పల్లి (అక్కె+అన్న)

ii. తమ్మన.కోట (తమ్మ+అన్న)

iii. గంగన.పాలెం (గంగ+అన్న)

### ఉ. అంత్యాక్షర లోపం

ప్రథమ, ద్వితీయావయవాలు ఒక చోట కూడినప్పుడు ప్రథమావయవం చివరి అక్షరం లోపిస్తుంది.

ఉదాహరణకు :- హనుమంతుల+పల్లి > హనుమంతుపల్లి

### ఊ. లోప దీర్ఘత

అయ్య పరమైనప్పుడు తత్పరాక్షరంలో హ్రస్వాచ్చు ఉంటే ద్విత్వ లోపం. పూర్వాచ్చుకు దీర్ఘం వైకల్పికం.

ఉదాహరణకు: i. పుల్లయ్య+పాలెం> పుల్లయ> పుల్లాయ

ii. సూరయ్య+ పేట> సూరయ> సూరాయ

iii. వెంకటయ్య+ గూడెం> వెంకటయ > వెంకటాయ

### ఋ. అంత్యాక్షర లోపం, స్వర దీర్ఘం

అయ్య పరమైనప్పుడు అంత్యాక్షరం పూర్తిగా లోపించి, పూర్వ స్వరానికి దీర్ఘం వస్తుంది.

ఉదాహరణకు: నరసయ్య+పురం > నరస > నరసా.పురం

1

**ఋ. 'వ'కార లోపం**

ప్రథమావయవానికి 'వరం' పరమైనప్పుడు, ఉత్తర పదాది 'వ' కారం లోపిస్తుంది

ఉదాహరణకు : i. యర్ర+వరం > యర్ర+రం > యర్రారం

ii. యాచ+వరం > యాచ+రం > యాచారం

**ఎ. మహాప్రాణం అల్పప్రాణంగా మారడం**

పద మధ్యంలోని మహాప్రాణం, అల్పప్రాణంగా మారుతోంది.

ఉదాహరణకు:- మొఘలాయి. కోట > మొగలాయి.కోట

**ఏ. అల్పప్రాణం మహాప్రాణం మారడం**

పదమధ్య అల్ప ప్రాణం, మహాప్రాణంగా మారుతోంది.

ఉదాహరణకు : మల్లి.కార్జున.పురం > మల్లి కార్జున పురం

**iii.ఆగమాలు**

కావ్య భాషలో వలే గ్రామ నామాలలో కూడా క,న,య,వ,ట ఆగమాలు కనబడుతున్నాయి.

**అ.'క' ఆగమం**

కడప, నెల్లూరు జిల్లా గ్రామ నామాలలో 'కు' ఆగమం క్వాచిత్కం అని చెప్పబడినది. (విశ్వనాథ రెడ్డి. కేతు; 1976:93; చంద్ర శేఖర్ రెడ్డి. ఉగ్రాణం; 1989:20) 'ఒక ఊరి కథ'లో యార్లగడ్డ బాల గంగాధరరావు గారు 'కు' ఆగమం లేదని 'ఆవకూరు'లోని 'కూరు' < కుఱ్ఱు నుండి వచ్చిందని అభిప్రాయ పడినారు. 'కూరు' ద్వితీయావయవం కల్గిన గ్రామనామములు 3 ఉన్నాయి.

ఉదాహరణకు : ఊటుకూరు, ఆత్మకూరు

**ఆ.'న' ఆగమం**

ఈ జిల్లాలో 'న' ఆగమంతో ఒక గ్రామనామం ఉన్నది.

ఉదాహరణకు : కూ+ఊరు > కూనూరు

పై గ్రామనామంలో 'ఊరు' పరమవుతున్నప్పుడు 'న' ఆగమంగా కనిపిస్తుంది.

**ఇ.'య' ఆగమం**

1

ఈ జిల్లా గ్రామ నామాలలో 3 'య' ఆగమంగా వచ్చిన రూపాలున్నాయి.

ఉదాహరణకు : i. చిట్టి+ఆల > చిట్టి.యాల > చిట్యాల

ii. చింత్రి+ఆల > చింత్రి.యాల > చింత్ర్యాల

iii. చిమిరి+ఆల > చిమిరి.యాల > చిమిర్యాల

**ఈ.'వ' ఆగమం**

ఈ జిల్లా గ్రామ నామములలో 3 చోట్ల ప్రథమ, ద్వితీయావయవాల సంయోగములో 'వ' కారం ఆగమంగా వస్తుంది.

ఉదాహరణకు i. పెద్ద+ఊరు > పెద్దవూరు

ii. కొత్త+ఊరు > కొత్తవూరు

iii. తిరు+ఊరు > తిరువూరు

**ఉ.'ట' ఆగమం**

ఈ జిల్లా గ్రామ నామాలలో 'ట' ఆగమంగా 6 గ్రామ నామములు ఉన్నాయి. అజంత ప్రథమావయవ విశేషణాలకు 'ఊరు' పరమగుచున్నప్పుడు 'ట' ఆగమంగా వస్తుంది.

ఉదాహరణకు: i. పొద్దు+ట్+ఊరు = పొద్దుటూరు

ii. ఉత్త+ట్+ఊరు = ఉత్తటూరు

iii. ఏదు+ట్+ఊరు = ఏదుటూరు

iv. టంగు+ట్+ఊరు = టంగుటూరు

**iv.ఆదేశాలు**

**అ.పదాది 'య' కారం ఆదేశం**

తెలుగులో పదాదిన 'య' కారం లేదని చిన్నయ సూరి చెప్పగా, గ్రామ నామములలో 'య' కారం ఆదిలో కనబడుతున్నది.

ఉదాహరణకు: i. ఎర్రంపల్లి > యర్రంపల్లి

ii. ఎర్ర.వరం > యర్రవరం

iii. ఎడ్లపురం > యడ్లపురం

1

iv. ఎడవల్లి > యడవల్లి

**ఆ.'ఏ' కారం ఆదేశం**

ప్రథమ, ద్వితీయావయవాలు ఒకే పదంగా కూడునప్పుడు, పూర్వ పదాంతాచ్చుకు 'ఏ' కారం ఆదేశంగా వస్తుంది.

ఉదాహరణకు: i. సూర+పల్లి > సూర+ఏ+పల్లి > సూరేపల్లి

ii. వీర+పల్లి > వీర+ఏ+పల్లి > వీరేపల్లి

iii. అక్క+పల్లి > అక్క+ఏ+పల్లి > అక్కేపల్లి

iv. కొమ్మ+పల్లి > కొమ్మ+ఏ+పల్లి > కొమ్మేపల్లి

**ఇ.దీర్ఘం ఆదేశం**

ప్రథమ, ద్వితీయావయవాలు ఒకే పదంగా కూడునప్పుడు, పూర్వ పదాంతాచ్చుకు దీర్ఘం ఆదేశంగా వస్తుంది.

ఉదాహరణకు: i. గంగ+పురం > గంగాపురం

ii. ఎల్ల+పురం > ఎల్లా.పురం

iii. పర్వత+పురం > పర్వతా.పురం

ఇట్టివి మొత్తం 7 గ్రామ నామములు ఉన్నాయి.

**ఈ.స్వరాదేశం**

ద్విత్వం లోపించిన పదాంతవర్ణానికి స్వరం (ఇ కారం) ఆదేశంగా వస్తుంది.

ఉదాహరణకు: వెంకటాయ+పాలెం > వెంకటాయ్+ఇ+పాలెం= వెంకటాయి పాలెం

**ఉ.ఉత్వానికి అత్వం ఆదేశం**

పూర్వ పదాంత ఉత్వానికి అత్వం ఆదేశంగా వస్తుంది.

ఉదాహరణకు: i. దోమలు+పల్లి > దోమల పల్లి

ii. తొండలు+వాయి > తొండల వాయి

ఇట్టివి 4 గ్రామ నామములు ఉన్నాయి.

**ఊ. 'పు' ఆదేశం**

1

కర్మధారయము నందలి 'ము' వర్ణమునకు 'పు' ఆదేశంగా వస్తుంది.

ఉదాహరణకు:  కనుము+ఊరు > కనుపు+ఊరు > కనుపూరు

ఇటువంటి సంధి ఒక్క గ్రామ నామములో కన్పిస్తుంది.

**ఋ.  సరళాదేశం**

ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళములు ఆదేశముగా వచ్చును.

ఉదాహరణకు: i. నల్ల+కొండ > నల్లగొండ

ii. మంగని+తండ > మంగని దండ

iii. ఆమన+కల్లు > ఆమనగల్లు

**ౠ. గసడదవా దేశం**

ప్రథమ మీది 'క త ప' లకు 'గ ద బ' లు ఆదేశంగా వస్తున్నాయి.

ఉదాహరణకు: i. లోతు+కుంట > లోతుగుంట

ii. యడ్ల+పల్లి > యడ్ల వల్లి

iii. మంగలి+తండ > మంగలి దండ

**V.  ఔప విభక్తికాలు**

ఇ, టి, తి వర్ణాలని ఔప విభక్తికాలు అని అంటారు.

'టి' చేరినవి,

ఉదాహరణకు: i. ఏరు+ఊరు > ఏటూరు

ii. తాడి+పల్లి > తాటి పల్లి

'తి' చేరినవి,

ఉదాహరణకు: ఇందుర్రు+తి.పాడు > ఇందుర్తి పాడు

'ఇ' చేరినవి,

ఉదాహరణకు: స్వాముల వారు +ఇ.లింగోటం > స్వాముల వారి లింగోటం.

**Vi.ఏకవచన, బహువచన రూపాలు**

1

**అ. ఏక వచన రూపాలు**

ఉదాహరణకు: i. గంట్ర వాడు+ఇ+గూడెం > గంట్రవాని గూడెం

ii. గోగు వాడు+ఇ+గూడెం > గోగువాని గూడెం

**ఆ.బహువచన రూపాలు**

ఉదాహరణకు: i. గంజి వారు+ఇ.కొత్తపల్లి > గంజివారి కొత్తపల్లి

ii. బుగ్గావారు+ఇ+గూడ > బుగ్గవారి గూడ

**4.గ్రామ నామముల రూప నిర్మాణ పరిశీలన**

గ్రామ నామాలలో కనిపించే నామ వాచకాలను 4 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి. i.తత్సమాలు ii.తద్భవాలు iii.దేశ్యాలు iv.అన్యదేశ్యాలు

**i.తత్సమాలు**

తత్సమ నామ వాచకాలను సంజ్ఞా నామాలనీ, సామాన్య నామాలనీ రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

**అ.సంజ్ఞా నామాలు**

ఉదాహరణకు: రామా.పురం, క్రిష్ణా నగర్

**ఆ.సామాన్య నామాలు**

ఉదాహరణకు: గుండ్ల.పల్లి, రాజా. పేట

**ii.తద్భవాలు**

తద్భవ నామ వాచకాలను సంజ్ఞా నామాలనీ, సామాన్య నామాలనీ రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

**అ.సంజ్ఞా నామములు**

ఉదాహరణకు:- సూర్యా.పేట, నర్సింహా.పురం

**ఆ.సామాన్య నామములు**

ఉదాహరణకు: మాటూరు, ఏపూరు

**iii.దేశ్యాలు**

1

దేశ్యాలైన తెలుగు వాచకాలను సంజ్ఞా నామాలనీ, సామాన్య నామాలనీ రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

**అ.సంజ్ఞా నామములు**

ఉదాహరణకు:– అక్కెన.పల్లి

**ఆ.సామాన్య నామములు**

ఉదాహరణకు:– కనుమూరు

**iv.అన్య దేశ్యాలు**

అన్య దేశ్యాలను కూడా సంజ్ఞా నామములనీ, సామాన్య, నామములనీ వర్గీకరించవచ్చు.

**ఆ.సంజ్ఞా నామములు**

ఉదాహరణకు:– ఇబ్రహీం.పేట, హుస్సేన్ బాద్, సుల్తాన్.పూర్ హుజూర్‌నగర్

**ఆ.సామాన్య నామములు**

ఉదాహరణకు:– అమీనాబాద్, దొర.పల్లి

ఆబాద్, దొర వంటి అన్య దేశాలు, ద్వితీయావయవాలలో కనిపిస్తున్న అన్యదేశ్య సామాన్య వాచకాలు; ముస్లిం, ఆంగ్లేయుల పరిపాలనా ప్రభావాన్ని అన్యదేశ్య గ్రామ నామములు తెలియచేస్తున్నాయి.

**V.సర్వ నామములు**

నల్లగొండ జిల్లా గ్రామ నామములలో ఈ క్రింది సంబధార్థక సర్వనామ రూపాలు కన్పిస్తున్నాయి.

**అ.ఏక వచన రూపాలు**

(పుం)– వాని (< వాన్+ఇ) < (వాడు+ఇ)

ఉదాహరణకు: గంద్రవాని గూడెం, గోగువాని గూడెం

**ఆ.బహువచన రూపాలు**

ఉదాహరణకు: i. గంజివారి కొత్తపల్లి

ii. బుగ్గవారి గూడ

1

సర్వ నామాలు గ్రామ నామములలో నామవాచకాలకు బదులుగా వచ్చే అవకాశం లేదు. వాని, వారి, వాండ్ల అను రూపాలు వ్యక్తినామ, కుటుంబనామ, కుల నామములకు అనుబంధంగా వస్తాయి. ఈ విధంగానే గాని, గారి రూపాలు కూడా వ్యక్తి నామములకు మాత్రం అనుబంధంగా వస్తాయి.

ఉదాహరణకు:- పుల్లయ్య గాని పాలెం, నారాయణప్ప గారి గూడెం.

**బహువచన రూపాలు**

**<u>పూజ్యార్థక 'లు' చేరిన రూపాలు</u>**

ఉదాహరణకు:- పెద్ద రావుల వారి పల్లి, స్వాముల వారి లింగోటం!

**బహువచన రూపాలు - రకాలు**

బహువచనానికి, 'అ' కారం పరమైన రూపాలు

లు+అ=ల

ఉదాహరణకు :- ముత్యాల.పల్లి, పూసల.పాడు

బహువచన ప్రత్యయం పరంతో పదాంత 'ము' వర్ణానికి లోపం, పూర్వ స్వరానికి దీర్ఘం.

ఉదాహరణకు:- i. జంగము+లు. పల్లి > జంగాల.పల్లి

ii. వంగము+లు. పల్లి > వంగాల.పల్లి

**vi. విశేషణాలు**

నల్లగొండ జిల్లా గ్రామ నామములలో కనిపించే విశేషాణాలు. 1. కేవల విశేషాణాలని 2. సంఖ్యావాచక విశేషణాలని 3. విశేషణ స్థానంలో వచ్చే నామములని 3 రకాలుగా వర్గీకరించవచ్చు.

**1. కేవల విశేషణాలు**

వీటిని పరిమాణ, పౌర్వాపర్య, వర్ణ, దిక్సూచక విశేషణాలుగా పునర్వర్గీకరించుకోవచ్చు.

**అ. పరిమాణ సూచకాలు**

ఉదాహరణకు:- చిన్న- చిన్న. నెమిల

1

చిట్టి– చిట్యాల

పెద్ద– పెద్ద. కందుకూరు

**ఆ.పౌర్వా పర్య సూచకాలు**

ఉదాహరణకు: కొత్త– కొత్తపల్లి, కొత్త గూడెం, పాత– పాత కొండారం

**ఇ. వర్ణ సూచకాలు**

ఉదాహరణకు: ఎర్ర– ఎర్ర బల్లి, ఎర్ర.వరం

తెల్ల– తెల్ల బెల్లి, తెల్ల దేవర. పల్లి

**ఈ.దిక్సూచకాలు**

ఉదాహరణకు: తూర్పు – తూర్పు పల్లి

పడమర – పడమర.పల్లి, పడమటి.సోమారం

నడిమి – నడిగూడెం, నడికుడి

**2.సంఖ్యావాచక విశేషణాలు**

ఉదాహరణకు: ఏడు – చొల్లేడు (చొల్లు+ఏడు)

**3. విశేషణ స్థానంలో వచ్చే నామములు**

విశేషణ స్థానంలో సంజ్ఞానామాలు, సామాన్య నామాలు వస్తాయి. ఇవి తత్సమ, తద్భవ, దేశ్య, అన్య దేశ్యాలుగా ఉండవచ్చు.

**అ.సంజ్ఞా నామములు**

తత్సమాలు – రామా.పురం, కృష్ణానగర్

తద్భవాలు – సూర్యా.పేట, నర్సింహా.పురం

దేశ్యాలు – అక్కెన.పల్లి, కొండా.పురం

అన్య దేశ్యాలు – ఇబ్రహీం.పేట, హుస్సేన్ బాద్

**ఆ.సామాన్య నామములు**

తత్సమాలు – గుండ్ల.పల్లి, రాజాపేట

తద్భవాలు – మాటూరు, ఏటూరు

దేశ్యాలు – టంగుటూరు, కనుమూరు

అన్యదేశ్యాలు– అమీనా బాద్, దొర.పల్లి

1

# 5. గ్రామ నామముల నిర్మాణ పరిశీలన

## గ్రామ నామములు




1

## 5. గ్రామ నామముల నిర్మాణ పరిశీలన

అకారాది గ్రామనామ నిఘంటువులో ఇచ్చిన 1171 గ్రామ నామాలని నిర్మాణ దృష్ట్యా కొన్ని ముఖ్య రకాలుగా విభజించ వచ్చు. ఈ అధ్యాయంలో గ్రామ నామాలలోని వివిధ అవయవాల విశ్లేషణ, వాటి పరస్పర సంబంధాన్ని చర్చిస్తూ గ్రామ నిర్మాణాన్ని కొన్ని శాఖా చిత్రాల ద్వారా ప్రదర్శించడమైనది.

నిర్మాణ దృష్ట్యా నల్లగొండ జిల్లా గ్రామ నామములు ప్రధానంగా రెండు రకాలు.

1. అసమస్తాలు 2. సమస్తాలు (నామ బంధాలు)

### 1. అసమస్తాలు

అసమస్తాలైన గ్రామ నామములు ఏకైక స్వతంత్ర పదాంశ రూపాలు.

ఉదాహరణకు:- నెమలి, అడవి, కోన, దిండి, మదక, లోయపోదు, నున్న, గురజ, పెదన, మహేశ్వరం, గంద్రం, గాబ, కీసర, కలగర.

పైన పేర్కొన్న అసమస్తాలని కేవలం సంజ్ఞావాచకాలనే చెప్పవచ్చు.

అడవి, కోన- అటవీసూచి; మదక - భూ సూచి;

మహేశ్వరం - దేవతాసూచి, గురజ- వృక్ష సూచి.

### 2. సమస్తాలు (నామ బంధాలు)

ఇవి రెండు లేదా రెంటికి మించిన పదాంశాలతో కూడిన సమస్త రూపాలైన గ్రామ నామములు. వీటిని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. అస్పష్ట నామ బంధాలు 2. స్పష్ట నామ బంధాలు

### 1. అస్పష్ట నామ బంధాలు

ప్రథమ, ద్వితీయావయవాలలో ఏదో ఒక దానికి గానీ, రెండిటికి గాని వ్యుత్పత్తి నిర్ణయించడం అసాధ్యమైన వాటిని గ్రామ నామాలలో అస్పష్ట నామబంధాలుగా పేర్కొనవచ్చు.

ఉదాహరణకు:- గంద్రం, రాపర్ల, కాకర్ల

1

ఇవి నిర్మాణ సంబంధమైన అస్పష్ట నామబంధాలు కావు. వ్యుత్పత్తి సంబంధమైనవి.

**2. స్పష్ట నామబంధాలు**

ఇవి నామబంధాలలోని అవయవాల సంబంధమూ, వాటి అర్థ నిర్ణయమూ స్పష్టముగా చెప్పగలిగినవి. ఇవన్నీ గ్రామ నామ ద్వితీయావయవంతో కూడిన రూపాలు. ప్రథమ, ద్వితీయావయవాల మధ్య ఉండే సంబంధాన్ని పురస్కరించుకొని ఈ స్పష్ట నామబంధాలను 3 రకాలుగా విభజించుకోవచ్చు.

i. సంబంధార్థ నామబంధాలు ii. స్థలార్థక నామబంధాలు

iii. విశేషణ సూచక నామ బంధాలు

**సంబంధార్థక నామబంధాలు**

ప్రథమావయవంలో కనిపించే సామాన్య నామ, వృక్ష, జంతు, దేవతా, వ్యక్తి నామ, కుటుంబనామ, కుల, భాషా వర్గ, మత, గ్రామనామ, స్థలనామ, సంఘటనాత్మక సూచక నామములను, దీనికి ఉదాహరణగా తీసుకోవచ్చును.

| | | |
|---|---|---|
| సామాన్య నామ సూచి | : | గుడి బండ, టంగుటూరు |
| వృక్ష సూచి | : | మర్రి గూడెం, మామిడి.పల్లి |
| జంతు సూచి | : | గుర్రం పోడు, కోతుల.పురం |
| దేవతానామ సూచి | : | కామాదేవి గౌరారం |
| వ్యక్తినామ సూచి | : | అప్పాజి.పేట |
| ఇంటిపేరు సూచి | : | బుగ్గావారి గూడ |
| కులనామ సూచి | : | బ్రాహ్మణ.పల్లి, మంగలి.పల్లి |
| గణనామ సూచి | : | భీక్యాతండ |
| మతనామ సూచి | : | మహ్మదాబాద్, దొర.పల్లి |
| గ్రామ నామ సూచి | : | తిప్పర్తి, కొండూరు |
| స్థలనామ సూచి | : | పాటి మట్ల, నేల మర్రి |
| సంఘటనాత్మక సూచి | : | పెండ్లి పాకల, ఇద్దం.పల్లి |

ప్రథమావయవంలోని వ్యక్తి నామములకు గౌరవ అర్థమైన 'గారు' కొన్ని

1

గ్రామ నామములలో చేరుతుంది. మరికొన్ని గ్రామ నామములలో చేరదు.

ఉదాహరణకు:– సింగారెడ్డి గారి పాలెం, రామన్న. పేట

గౌరవార్థకమైన 'గారు' మాత్రమే కాకుండా, సమూహ సూచియైన (పుం, స్త్రీ. బహువచనం) వారు. వాండ్లు; కుటుంబ, కుల నామములకు చేరతాయి.

నిమ్నార్థకమైన వాడు, నిమ్నార్థక రూపాల మీద సంబంధ అర్థక ప్రత్యయం అ,ఇ చేరడం నిత్యం.

కుల నామములు:– కమ్మ వారి పల్లి

నిమ్నార్థక సూచకలు:– గోగువాని గూడెం, చెన్నంనేని వాని పల్లి

కుటుంబ నామములు:– తిప్పర్తి వారి పల్లి, బుగ్గా వారి గూడ

సంబంధార్థక నిర్మాణ పద్ధతులు– శాఖా చిత్రాలలో

## 1. వ్యక్తి నామ సూచి

నామం + నామం

నామబంధం

సోమరాజు గూడ

## 2. ఇంటి పేరు సూచి

నామ బంధం

గంజివారి కొత్త.పల్లి

## 3. గ్రామ నామ సూచి

నామ బంధం

నామం నామం నామం

1 బొమ్మల రామ వరం

## 4. కుల నామ సూచి




## 5. సంఘటనాత్మక సూచి




## 6. స్థల నామ సూచి




## నామ బంధాలలో కారకశ్లేష

అ. (i) **నామ బంధం** (ii) **నామ బంధం**




1

ఆ. (i) **నామ బంధం**




(ii) **నామ బంధం**




ఇ. (i) **నామ బంధం**




(ii) **నామ బంధం**




**ఈ. నామ బంధం**




1

## ii. విశేషణాత్మక నామ బంధాలు

విశేషణ సహిత నామ బంధాలలో వర్ణ, సంఖ్య, పౌర్వాపర్య, దిక్, పరిమాణ సూచక విశేషణాలు గ్రామనామ ప్రథమావయవంలో వస్తాయి.

ఉదాహరణకు:– తూర్పు పల్లి, పడమటి పల్లి, పడమటి సోమారం, తెల్లదేవర పల్లి, పెద్దవూర, చొల్లేడు.

విశ్లేషణాత్మక నామ బంధాలు – శాఖా చిత్రాలలో

అ. **వర్ణ విశేషణ నామబంధం**

నామం నామం నామం

తెల్ల దేవర పల్లి

ఆ. **సంఖ్యా విశేషణ నామ బంధం**

నామం నామం

చొల్ల ఏడు

ఇ. **దిక్సూచక విశేషణం**

నామ బంధం

నామం నామం

పడమటి పల్లి

ఈ. **పౌర్వాపర్య విశేషణం**

నామ బంధం

నామం నామం నామం

పాత కొండ వరం

ఉ. **పరిమాణ సూచక విశేషణం**

నామ బంధం

నామం నామం

పెద్ద వూర

1

# 6. గ్రామ నామముల అర్థ పరిశీలన

## గ్రామ నామములు

- సామాన్య నామ సూచకాలు
  - వర్ణనాత్మక
    - సాంస్కృతిక నామములు
      - దేవతా
      - వాస్తు
      - మంగళ
      - సాంస్కృతిక
      - సాదృశ్య
      - బిరుద
      - వృత్తి
      - పరిపాలన
    - విశేషణ సూచక నామములు
      - వర్ణ
      - సంఖ్య
      - దిక్
      - పౌర్వాపర్య
      - పరిమాణ
    - నైసర్గిక నామములు
      - జల
      - పర్వత
      - ఉన్నత భూ
      - అటవి
      - భూ
      - వృక్ష
      - జంతు
      - శిలా
  - సంఘటనాత్మక
- సంజ్ఞా నామ సూచకాలు
  - వ్యక్తి
  - కుల
  - ఇంటిపేరు
  - మత
  - భాషావర్గ
  - గ్రామనామ
  - స్థలనామ

1

## 6.గ్రామ నామముల అర్థ పరిశీలన

నల్లగొండ జిల్లా గ్రామ నామములను, వాటి అర్థాన్ని బట్టి వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు. ఈ వర్గీకరణ వలన గ్రామ నామములు ఏర్పడటానికి కారణమైన భౌగోళిక, సాంస్కృతిక విశేషాలు, మత, సాంఘిక, చారిత్రక వివరాలు, ప్రజల నాగరికత, ప్రజల జీవనం కొంత వరకు తెలుస్తాయి.

నల్లగొండ జిల్లా గ్రామ నామములను రెండు ప్రధాన వర్గాలుగా విభజించవచ్చు.

1. సామాన్య నామ సూచక గ్రామాలు
2. సంజ్ఞానామ సూచక గ్రామాలు

### 1.సామాన్య నామ సూచక గ్రామాలు

ప్రథమావయవంలోని సామాన్య నామముల వైవిధ్యాన్ని బట్టి వీటిని మరలా రెండు ముఖ్యమైన రకాలుగా విభజించవచ్చు.

i. వర్ణనాత్మక నామములు ii. సంఘటనాత్మక నామములుగ

### i.వర్ణనాత్మక నామములు

ప్రథమావయవంలో వర్ణనాత్మక విశేష్యం లేదా విశేషణం ఉన్న గ్రామ నామములు. వీటిని మూడు రకాలుగా విభజించవచ్చు.

అ. నైసర్గిక నామములు

ఆ. సాంస్కృతిక నామములు

ఇ. విశేషణ సూచక నామములు

### అ.నైసర్గి నామములు

విశేషణ స్థానంలో లేదా ప్రథమావయవ స్థానంలో ఉండే నైసర్గిక నామములని అర్థాన్ని బట్టి 7 రకాలుగా విభజించవచ్చు.

### 1.జల సూచక నామములు

ఉదాహరణకు:- తోపు చర్ల, దామెర చర్ల, మేళ్ళ చెరువు, సిద్ద సముద్రం వంటివి 18 గ్రామ నామములు ఉన్నాయి.

1

**2.పర్వత సూచక నామములు**

ఉదాహరణకు:- పర్వత గిరి, నంది కొండ, రాచకొండ, మూట కొండూరు వంటివి 21 గ్రామ నామములు ఉన్నాయి.

**3.అటవి సూచక నామములు**

ఉదాహరణకు:- అడవి దేవుల పల్లి, అడవి బొల్ల వరం వంటివి నాలుగు గ్రామ నామములు ఉన్నాయి.

**4.భూ సూచక నామములు**

గ్రామాలు వెలసిన ప్రదేశపు నేల ఎటువంటిదో తెల్పేవి ఈ గ్రామ నామములు.

ఉదాహరణకు:- నేల మర్రి, పాటి మట్ల, భూదెమర్ల పల్లి, నేల పట్ల వంటివి 9 గ్రామ నామములు ఉన్నాయి.

**5.వృక్ష సూచక నామములు**

ఉదాహరణకు:- తుమ్మకుంట, పిల్లల మర్రి, రావిపాడు, నేల మర్రి వంటివి 30 గ్రామ నామములు ఉన్నాయి.

**6.జంతు సూచక నామములు**

ఉదాహరణకు:- నెమలిపురి, బోదల దిన్నె, పాము కుంట, పాముల పహాడ్ వంటివి 33 గ్రామ నామములు ఉన్నాయి.

**7.శిలా సూచక నామములు**

ఉదాహరణకు:- కొమర బండ, రాయిపల్లి, బండ కింది పల్లి, రాతిపల్లి వంటివి 13 గ్రామ నామములు ఉన్నాయి.

**ఆ.సాంస్కృతిక నామములు**

విశేషణ స్థానంలో గల దేవత, వాస్తు, మంగళ, సాంస్కృతిక, సాదృశ్యబోధక గ్రామ నామములు ఈ వర్గంలోకి వస్తాయి. ఈ గ్రామనామములు ప్రజల సంస్కృతి, నాగరికతలను తెలియచేస్తాయి. ఇవి 6 రకములు.

**1.దేవతా సూచక నామములు**

వీటిని రెండు రకాలుగా విభజించవచ్చు.

1

i. పురుష దేవతా సూచకాలు ii. స్త్రీ దేవతా సూచకాలు

**i. పురుష దేవతా సూచకాలు**

ఉదాహరణకు:- రామాపురం, వెంకట్రామాపురం, క్రిష్ణానగర్,వెంకటాద్రిపాలెం వంటివి 10 గ్రామ నామములు ఉన్నాయి.

స్త్రీ దేవతా సూచకాలు

ఉదాహరణకు:- గంగాపూర్, కామాదేవి గౌరారం వంటివి నాలుగు గ్రామ నామములు ఉన్నాయి.

2. వాస్తు సూచక నామములు

ఉదాహరణకు:- కోట పహాడ్, కోట మర్తి, తమ్మన కోట, మొగలాయి కోట వంటివి 7 గ్రామ నామములు ఉన్నాయి.

3. మంగళ సూచక నామములు

ఉదాహరణకు:- తిరుమల గిరి, తిరుమల పూర్ వంటివి 4 గ్రామ నామములు ఉన్నాయి.

4. బిరుద సూచక నామములు

ఉదాహరణకు:- పెద్ద రావుల పల్లి, కొక్కొరాయల గూడెం, రావుల పల్లి, రాజా రావు పేట వంటివి 6 గ్రామ నామములు ఉన్నాయి.

5. వృత్తి సూచక నామములు

ఉదాహరణకు:- కుమ్మరి కుంట కాల్వ, మంగలి పల్లి, మంగలితండ వంటివి 6 గ్రామ నామములు ఉన్నాయి.

**6. పరిపాలనా సూచక నామములు**

ఉదాహరణకు:- రాజాపేట, దొరపల్లి, అమీనా బాద్ వంటివి 7 గ్రామ నామములు ఉన్నాయి.

**ఇ. విశేషణ సూచక నామములు**

విశేషణ సూచక నామములను 5 రకాలుగా వర్గీకరించవచ్చు.

**i. వర్ణ సూచక నామములు**

1

తెల్ల బెల్లి, తెల్ల దేవర పల్లి, ఎర్ర బల్లి, ఎర్ర.వరం వంటివి 10 గ్రామ నామములు ఉన్నాయి.

**ii. సంఖ్యా సూచక నామములు**

ఉదాహరణకు :- చౌల్లేడు. ఒక్క గ్రామ నామము ఉన్నది.

**iii. దిక్సూచక నామములు**

ఉదాహరణకు:- తూర్పు పల్లి, పడమటి పల్లి, నడిగూడెం, పడమటి సోమారం వంటివి 19 గ్రామ నామములు ఉన్నాయి.

**iv. పౌర్వాపర్య సూచక నామములు**

ఉదాహరణకు:- కొత్త గూడెం, కొత్త పల్లి, పాత కొండారం వంటివి 8 గ్రామ నామములు ఉన్నాయి.

**V. పరిమాణ సూచక నామములు**

ఉదాహరణకు:- చిన్న నెమిలి, చిన్న మాదారం, చిన్న కందుకూర్, పెద్ద కాపర్తి, పెద్ద దేవుల పల్లి, పెద్ద నెమిలి, పెద్దవూర వంటివి 23 గ్రామ నామములు ఉన్నాయి.

**ii. సంఘటనాత్మక నామములు**

ఉదాహరణకు :- పెండ్లి పాకల, ఇద్దం.పల్లి

**2. సంజ్ఞానామ సూచక గ్రామములు**

ఈ సంజ్ఞా నామములను సంబంధార్థక నామములు అనవచ్చు. వీటిని ఏడు రకాలుగా విభజించవచ్చు.

(అ) వ్యక్తినామ సూచకాలు (ఆ) కుల సూచకాలు (ఇ) ఇంటిపేరు సూచకాలు (ఈ) మత సూచకాలు (ఉ) భాషా వర్గ సూచకాలు (ఊ) గ్రామనామ సూచకలు
(ఋ) స్థలనామ సూచకాలు

**అ. వ్యక్తి నామ సూచకాలు**

ఇది సాధారణముగా ఆ సమాజములోని వ్యక్తుల ప్రాధాన్యాన్ని బట్టి ఏర్పడతాయి. వీటిని పురుష నామ సూచకాలు, స్త్రీ నామ సూచకాలు అని రెండు రకములుగా విభజించవచ్చు.

1

### i. పురుష నామ సూచకాలు

ఉదాహరణకు:- వీరారెడ్డి.పల్లి, ఇబ్రహీం.పూర్, అప్పాజి.పేట, వెంకట్రామా. పూర్ వంటివి 60 గ్రామ నామములు ఉన్నాయి.

### ii.స్త్రీ నామ సూచకలు

ఉదాహరణకు:- అమ్మ గూడ, గంగా.పూర్, కాశమ్మ.కుంట, కామాదేవిగౌరారం వంటివి 11 గ్రామ నామములు ఉన్నాయి.

### ఆ.కులనామ సూచకాలు

కుల నామ సూచకాలు ఆధారంగా ఏర్పడిన గ్రామ నామములు 40 వరకు ఉన్నాయి. ఇందులో కమ్మ, కాపు, రెడ్డి, గొల్ల, గమండ్ల (గౌడ), దాసరి, పెరిక, ముత్తరాశి, ఎరుకల, సెట్టి, బ్రాహ్మణ, సాలి మొదలగు కుల నామములతో వివిధ గ్రామ నామములు కనబడుతున్నాయి.

ఉదాహరణకు:- పెరక కొండారం, బ్రాహ్మణ పల్లి, మంగలి.పల్లి, వీరారెడ్డి పల్లి, కమ్మ పల్లి, వెలమ గూడ, కుమ్మరి కుంట కాల్వ, కుర్మపల్లి, కోమటి కుంట, గొల్ల పల్లి, చాకిరాల, గట్టికల్లు, దాసరి నెమలి పూర్, దూది వెంకట పూర్, సెట్టి గూడ మొదలగునవి.

### ఇ.ఇంటిపేరు సూచకాలు

ఉదాహరణకు:- మన్నెవారి తుర్కపల్లి, గంజివారి కొత్తపల్లి, బుగ్గావారి గూడ, తిప్పర్తి వారి పల్లి వంటివి 23 వరకు ఉన్నాయి.

### ఈ.మతనామ సూచకాలు

ఉదాహరణకు:- జైన్ పల్లి, బుద్దారం, మహ్మదాబాద్, దొరపల్లి వంటివి 10 గ్రామ నామములు ఉన్నాయి.

### ఉ.భాషావర్గ సూచకాలు

ఉదాహరణకు:- తుర్క పల్లి, తుర్కల షాపూర్ వంటివి 4 గ్రామ నామములు ఉన్నాయి.

### ఊ.గ్రామనామ సూచకలు

ఉదాహరణకు:- ధర్మారం, పస్నూర్, పజ్జూరు, చేపూరు వంటివి 70 గ్రామ నామములు ఉన్నాయి.

1

ఋ. స్థలనామ సూచకాలు

ఉదాహరణకు: – పాటిమట్ల, నేలపట్ల, రేగుల గడ్డ, నేలమర్తి వంటివి 10 గ్రామ నామములు ఉన్నాయి.

1

# గ్రామ నామముల
# భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక
# పరిశీలన

# IV. గ్రామ నామములు-భౌగోళిక, సాంస్కృతిక, చారిత్రక పరిశీలన

## 1. గ్రామ నామములు-భౌగోళిక విశేషములు

గ్రామ నామముల పరిశీలన కేవలం భాషా చరిత్రకు సంబంధించింది మాత్రమే కాదు. ఇది సాంఘిక చరిత్రకూ, సామాజిక విజ్ఞానానికి ఉపకరించే విజ్ఞానం. గ్రామ నామముల పరిశీలన వలన భాషా విశేషాలే గాక, భాషేతరమైన సామాజికాంశ అంతర్భాగాలైన భౌగోళిక విశేషాలు, సాంస్కృతిక విశేషాలు, చారిత్రక విశేషాలు అనేకం తెలుస్తాయి. గ్రామ నామములను బట్టి వ్యక్తమయ్యే భౌగోళిక (నైసర్గిక) విశేషాలను ఈ అధ్యాయంలో చర్చించడమైనది. శిలా, పర్వత, అటవి, భూ, ఉన్నత భూ, జల, వృక్ష సూచక గ్రామ నామముల ప్రథమ, ద్వితీయావయవాలు, ఈ జిల్లాలోని బౌగోళిక స్థితిగతుల స్వరూపాల్ని వ్యక్తం చేస్తున్నాయి.

నల్లగొండ జిల్లాలోని నైసర్గిక నామ సూచకాలైన గ్రామ నామాలని పరిశీలించడం ద్వారా జిల్లా నైసర్గిక స్వరూపం కొంత వరకు తెలుస్తుంది. గ్రామ నామములలోని నైసర్గిక సూచకాలు రెండు విధాలుగా ఉంటాయి. 1.నైసర్గిక సూచక గ్రామ నామ ద్వితీయవయవాలైన భూ,జల, వృక్ష, జంతు మొదలగు వాటితో ఏర్పడిన గ్రామాలు.

2.నైసర్గిక నామములైన ఊరు, పల్లె, పురం వంటి జనపద సూచకాలు చేరి ఏర్పడిన గ్రామ నామములుగా విభజించవచ్చు.

పై రెండు రకాల గ్రామ నామములని 4 రకాలుగా విభజించవచ్చు. 1. భూవర్గ సూచకాలు 2. జల నామ సూచకాలు 3. వృక్షనామ సూచకాలు 4. జంతునామ సూచకాలు

### 1. భూవర్గ సూచకాలు

ఇందులో అటవీ సూచకాలు, పర్వత సూచకాలు, ఉన్నత భూ, శిలా, భూస్థితి సూచకాలు అంతర్భాగాలుగా ఉంటాయి.

### i. అటవీ సూచకాలు

అటవీ సూచక ప్రథమ, ద్వితీయావయవాలు గల గ్రామనామాలని బట్టి అడవి దగ్గరగా, అడవిలో ఏర్పడిన గ్రామాలుగా భావించవచ్చు.

1

ఉదాహరణకు:- అడవి దేవులపల్లి, అడవి బొల్లవరం మొదలగునవి.

## ii. పర్వత సూచకాలు

వీటిని పర్వత సూచక గ్రామ నామ ద్వితీయావయవాలు, గ్రామ నామములు గా విభజించవచ్చు.

**పర్వత సూచక గ్రామనామ ద్వితీయావయవాలు**

బండ- కొమర బండ(ఈ అనుబంధంతో 6 గ్రామాలు ఉన్నాయి)

పర్వ- పర్వత గిరి(ఈ అనుబంధంతో ఒక గ్రామం ఉంది)

గిరి- తిరుమల గిరి( ఈ అనుబంధంతో 9 గ్రామాలు ఉన్నాయి)

కొండ- నందికొండ(ఈ అనుబంధంతో ఒక గ్రామం ఉంది)

పర్వత సూచక గ్రామ నామములు 21 ఉన్నాయి.

## iii. భూ సూచకాలు

ఇవి 10 గ్రామ నామములు ఉన్నాయి

ఉదాహరణకు:- పాటిమట్ల, నేలమర్రి, నేలపట్ల మొదలగునవి.

**భూ సూచక ద్వితీయావయవాలు**

మట్ల -1, పాక -1, దోనె -1, పల్లి -2, పట్ల -1, మర్రి -1 గ్రామాలని కలిగి ఉన్నాయి.

**2. జల వర్గ సూచకాలు**

జల సూచక గ్రామ నామములు 16 ఉన్నాయి.

ఉదాహరణకు:- తోపుచర్ల, సిద్ద సముద్రం, జల, మేళ్ళ చెఱువు మొదలగునవి.

**జల సూచక ద్వితీయ అవయవాలు**

సముద్రం-1, చెరువు -3, గడ్డ -1, కొలను -1, గట్టు -1, కాల్వ -1, కుంట/ గుంట -4, కలు -4, గుండం -1, పూడి -2, సాగర్ -1, చెర్ల -1, ఏరు -1, మడుగు -1, పురం -1, ఒడ్డు -1 మొదలగు గ్రామ నామములు ఉన్నాయి.

**3. వృక్ష వర్గ సూచకాలు**

వృక్ష సూచక గ్రామ నామ వర్గంలో రకరకాల పంటలకు, పండ్లకు, వన

1

మూలికలకు సంబంధించిన వృక్ష నామములే కాక, గడ్డ జాతులు దర్శనమిస్తాయి. ఈ విభాగంలో 100 వరకు గ్రామ నామములు ఉన్నాయి.

కూరగాయలు

ఉదాహరణకు:- దోస పహాడ్, దొండపాడు అనే రెండు గ్రామ నామములు ఉన్నాయి.

తాటి -7, రావి-3, వేము -4, మర్రి -6, అల్లి -1, ఆముదాలు -1, ఆవ -1, ఆకు -1, ఈదు -2, టేకు -3, ఉల్లి -1, తుమ్మ -4, గరిక -1, గుమ్మడి -1, నిమ్మ -3, చింత -4, జొన్న -1, తక్కెడ -1, దిరిశన -1, నేరేడు -1, నువ్వు -2, ప్రత్తి -1, పెసర 1, బూరుగ -1, మారేడు -1, మునగ -2, మెంతి -1, మేడు -2, మోదుగ -1, వెలగ -1, వడ్లు -3, శనగ -1, కంది -4, కంచె -3, కలవ -2, చందర్ల -1, బొబ్బర్లు -1, కనుము -3, గూడ -4, గోగు -1, పుచ్చ -1, ప్రత్తి -1, మొదలగునవి.

ఇటువంటివి మరికొన్ని గ్రామ నామములు ఉన్నాయి. కొన్ని వృక్షాలు పెరిగిన చోటులను, కొన్ని ప్రాంతాలలో పండే పంటల ప్రాంతాలను పరిశీలించి చూస్తే, ఆ గ్రామాలు ఏర్పడిన విధము తెలుస్తుంది. ఏ కృక్షాలు ఎక్కడ పెరిగినాయో, ఏ మొక్కలు ఎక్కడ ఉండేవో, మానవుల కారణంగా అక్కడ అవి లేకుండా పోయాయో తెలుసుకోవడానికి గ్రామ నామములు ఉపయోగపడుతున్నాయి.

### 4. జంతు వర్గ సూచకాలు

ఈ జిల్లా గ్రామ నామ ప్రథమ అవయవాలలో కొన్ని జంతునామాలని, మరికొన్ని పక్షినామాలని, కొన్ని సరీసృప (పాము) నామాలని కలిగి ఉన్నాయి.

జంతువుల పేర్లు -16, పక్షుల పేర్లు -8, సరీసృపాల పేర్లు -9 గ్రామ నామములు జంతువర్గానికి చెందినవి ఉన్నాయి.

#### i. జంతు నామ సూచకాలు

ఉదాహరణకు:- గుర్రం -2, నక్క -1, ఎనుము -1, చీమ -1, కోతి -2, పులి -4, కుందేలు -1, కుక్క -2, కోతి-2, దుప్ప -2, మొదలగు గ్రామ నామములు జంతువుల పేర్లతో ఉన్నాయి.

1

### ii. పక్షినామ సూచకాలు

ఉదాహరణకు:- నెమలి -2, బుర్క -1, బోదలు -1, గద్ద -1, గోరెంక -1, కోకిల -1, మొదలగు గ్రామ నామములు పక్షుల పేర్లతో ఉన్నాయి.

### iii. సరీసృప (పాము) నామ సూచకాలు

ఉదాహరణకు:- ఈ జిల్లాలో నాగు పాము పేర్లతో 9 గ్రామ నామములు ఉన్నాయి.

## 2. గ్రామ నామములు - సాంస్కృతిక విశేషములు

నల్లగొండ జిల్లాలోని గణ, కుల, మత సూచాలైన గ్రామ నామములు భారత దేశ చరిత్రలో సర్వత్రా కనిపించే వ్యవస్థల స్వరూపాన్ని తెలియచేస్తున్నాయి. జిల్లాలోని గ్రామ నామములలో కుల సూచక గ్రామ నామములు 26 వరకు ఉన్నాయి.

### అ. గణ వ్యవస్థ

గణ వ్యవస్థను తెలియచేసే గణాలతో ఏర్పడిన గ్రామ నామములు 3 ఉన్నాయి.

ఉదాహరణకు: లంబాడీ-3

గ్రామ నామపరంగా చూస్తే లంబాడీలు క్రమంగా ప్రాముఖ్యతను కలిగి యున్నట్లు తెలిస్తున్నది.

### ఆ. కుల వ్యవస్థ

ఈ జిల్లాలో 13 కులాల పేర్లతో గ్రామ నామములు ఉన్నాయి.

ఉదాహరణకు:- గౌడ- 7, శెట్టి/కోమటి -3, రెడ్డి -9, కమ్మ -1, దాసరి -2, కాపు -3, నాయుడు -1, కుమ్మర -2, పెరిక -2, జంగం -1, రాజు/రాచ -4, సాలి -2, గొల్ల -4, ఒడ్డెర -1 మొదలగు గ్రామ నామములు ఉన్నాయి.

### ఇ. మత వ్యవస్థ

కొన్ని మతాల పేర్లు కూడా ఈ జిల్లా గ్రామ నామములలో కనబడతాయి.

ఉదాహరణకు:- మహమ్మదీయ -2, జైన -1, బౌద్ధ -1.

వ్యక్తి నామముల యొక్క కుల సూచకాలు కొన్ని ఉన్నాయి. అలాంటి వాటిలో

1

రెడ్డి –7, శెట్టి –1, రాజు –1, రావు –3 మొదలగునవి ముఖ్యమైనవి. వీటిని బట్టి కూడా కొన్ని కులాల వ్యాప్తిని కొంత వరకు తెలుసుకోవచ్చు.

ఈ జిల్లా గ్రామ నామములపై ఇతర భాషల ప్రభావం చాలా తక్కువనియే చెప్పవచ్చు. ఎందుకంటే భౌగోళికంగా ఏ రాష్ట్ర సరిహద్దుకు చేరువలో లేకపోవడం వలన జరిగినది. అయితే పాలనాపరంగా ఉర్దూ, ఇంగ్లీషు భాషల ప్రభావం కొంతవరకు కనబడుతున్నది.

మహ్మదాపురం, జైన్‌పల్లి, బుద్ధారం మొదలగు గ్రామ నామముల వలన ఆ మతాల వ్యాప్తిని తెలుసుకోవచ్చు.

వ్యక్తి నామముల, దేవతా నామముల ద్వారా ఈ జిల్లాలో ప్రధాన మతమైన హిందూ మత ప్రాబల్యం తెలుస్తుంది.

**ఈ. వాస్తు విశేషాలు**

వాస్తు, దుర్గ సూచకాలైన గ్రామ నామములు, ద్వితీయావయవ నామములు ఈ జిల్లాలోని వాస్తు విశేషాలను తెలియచేస్తున్నాయి.

ఉదాహరణకు:– తమ్మన కోట, మొగలాయి కోట, కోటమర్తి, కోట పహాడ్ మొదలగు 4 గ్రామ నామముల ఉన్నాయి.

**ఉ. సంఘటనాత్మక విశేషాలు**

ఉదాహరణకు:– పెండ్లిపాకల, ఇద్దం.పల్లి మొదలగునవి.

**ఊ. విశేషాలు**

గ్రామ నామముల సాంస్కృతిక విశేషాల పరిశీలన ద్వారా కుల వ్యవస్థ, హిందూ మతాధిక్యం తెలుస్తున్నాయి. జైన, బౌద్ధ మతాల వ్యాప్తి ఎంత వరకు ఉందో తెలుస్తుంది. అదే విధంగా కొన్ని గ్రామాలలోని చర్చీల, మసీదుల ద్వారా క్రిష్టియన్ల, ముస్లింల వ్యాప్తి తెలుస్తుంది.

ఈ జిల్లాలోని గ్రామ నామములని ఆధారం చేసుకొని కొలను పాక, జైన్‌పల్లి, బుద్ధారంలలో తవ్వకాలు జరిపితే జైన, బౌద్ధ మతాల అమూల్య విశేషాలు
1 బయటపడవచ్చు.

## 3. గ్రామ నామములు – చారిత్రక విశేషాలు

దేశ చరిత్ర పాలకుల జీవితాలను బట్టి రచింపబడుతుంది. కానీ గ్రామ నామములని బట్టి చూస్తే, పాలకులు మాత్రమే కాకుండా, జనులలో పేరు ప్రఖ్యాతులు కలిగి ఉన్న మహనీయులెందరో ఉన్నారని, పాలకుల పేర్లవలే వీరి పేర్లు కూడా గ్రామ నామములుగా నిలిచిపోయినాయని తెలుస్తుంది. ఆ కీర్తి పురుషులకే కాక స్త్రీలకు కూడా లభించినట్లు, ఆ గ్రామ నామముల ద్వారా తెలుస్తుంది.

నల్లగొండ జిల్లా గ్రామ నామముల ప్రథమ అవయవాలలో కనిపించే వ్యక్తి నామములను, ఇంటి పేర్లను పరిశీలించినప్పుడు, కొన్ని గ్రామ నామములకు సంబంధించిన ఐతిహాసిక, చారిత్రక విశేషాలు ఉండే శాసన, గ్రంథస్థ సాక్ష్యాలను గమనించినచో, స్థానిక చరిత్రలో ఆ వ్యక్తులు, కుటుంబాల ప్రభావం కొంత వరకు అర్థమవుతుంది. గ్రామ నిర్మాణానికి సహాయం చేసిన వ్యక్తి పేరు తో మరియు కుటుంబం పేరుతో కొన్ని గ్రామ నామములు ఏర్పడినాయి.

### i. వ్యక్తి నామ సూచకాలు

నల్లగొండ జిల్లా గ్రామ నామములలో వ్యక్తినామ సూచక గ్రామ నామములు 61 వరకు ఉన్నాయి. వీటిలో పురుషనామ సూచకాలు 47, స్త్రీ నామ సూచకాలు 14. కీర్తి కాంక్షగల పాలకులు గ్రామ నిర్మాణం చేసి, తమ పేర్లు పెట్టుకున్న గ్రామాలు కొన్ని కన్పిస్తున్నాయి.

పరిపాలకులు నుండి గౌరవ సూచకంగా గ్రామాలను పొంది, తమ పేర్లతో వ్యవహరించుకున్న కొన్ని గ్రామాలు కూడా కనిపిస్తున్నాయి.

ఉదాహరణకు:– ధర్మారెడ్డి పల్లి, గౌస్.నగర్

### ii. కుటుంబనామ (ఇంటిపేరు) సూచకాలు

నల్లగొండ జిల్లా గ్రామ నామాలలో కనిపించే ఇంటిపేర్లవి (కుటుంబ నామములు) 37 వరకు ఉన్నాయి. వీటిలో గ్రామ నిర్మాణానికి తోడ్పడిన కుటుంబాలతో ఏర్పడినవి కొన్ని కనిపిస్తాయి. వ్యక్తి నామములే కుటుంబ నామములుగా గ్రామ నామములలో

1

కనిపిస్తాయి. గ్రామ నామాలలో కనిపించే ఇంటిపేర్లు గలవాళ్ళు ఇప్పుడు ఈ గ్రామంలో లేకపోయినా, వారి పేర్లతో గ్రామాలు ఉండటం, వారి యశస్సు, కుటుంబాల ప్రాముఖ్యత తెలిసింది.

ఉదాహరణకు:- బుగ్గావారి గూడ, గంజివారి కొత్తపల్లి, మన్నెవారి తుర్కపల్లి.

### iii. బిరుద సూచకాలు

గొప్ప పరిపాలకుల పేర్లతో లేక బిరుద సూచకాలతో ఏర్పడిన కొన్ని గ్రామాలు కనిపిస్తాయి. వీటి వలన ఆ పరిపాలకుల ప్రభావం తెలుస్తుంది.

ఉదాహరణకు:- పెద్దరావుల పల్లి, రావుల పల్లి, రాజారావుపేల మొదలగునవి.

### iv. జమీందార్ల పేర్లతో ఏర్పడిన గ్రామ నామములు

నల్లగొండ జిల్లాలోని వ్యక్తి నామములతో ఏర్పడిన గ్రామ నామముల పరిశీలన చాలా ముఖ్యమైంది. చారిత్రక ఆధారాలు లభించిన వరకు వీటిని వివరించడం జరిగింది. నల్లగొండ జిల్లాలో జమీందార్ల పేర్లతో ఏర్పడిన కొన్ని గ్రామ నామములు కనిపిస్తున్నాయి. ఈ జిల్లాలోని ముఖ్యమైన జమీందారులు గల గ్రామాలు రాజాపేట, దొరపల్లి, నడిగూడెం మొదలగునవి. ఇరువంశాల వారు రాజ బిరుదాంకితులే అని తెలిసింది.

### v. సంస్కృతీకరణం

సంస్కృత భాషా ప్రభావం గ్రామ నామముల విషయంలో ఎక్కువగా లేకపోయినా, తగు మాత్రంగా ఉందని చెప్పవచ్చును. గ్రామ నామములలోని తత్సమ, తద్భవ పదజాలం ఈ విషయాన్ని తెలియచేస్తున్నది. అదే విధంగా ఈ జిల్లాలోని అనంతగిరి, గణప వరం గ్రామాలలో లభించిన శాసనాల ద్వారా సంస్కృతా భాషా ప్రభావం తెలుస్తున్నది.

తెలుగు గ్రామ నామముల విషయంలో సంస్కృతీకరణ ప్రభావం క్రీ.శ. 3-4 శతాబ్దాల మధ్యకాలం నుండే కనిపిస్తుందని అని చెప్పవచ్చు.

### vi. పునార్నామ కరణం

గ్రామ నామములకు ఏర్పడే నామాంతరాలు లేదా మారుపేర్లు సాధారణంగా ఒక భాషా ప్రాంతం మీద అన్య భాషా ప్రభావాన్ని, ఒక సంస్కృతి మీద అన్య సంస్కృతి

1

ఆధిక్యతను తెలియచేస్తాయి. అదే విధముగా పాలక జాతి ప్రాధాన్యాన్ని తెలియచేస్తాయి.

ఆధునిక కాలంలో స్థానిక నామములను పునరుద్ధరించుకొనే ప్రయత్నాలు సాగుతున్నాయి.

ఉదాహరణకు:- బొంబాయి > ముంబాయి గాను, మద్రాసు > చెన్నైగాను, త్రివేంద్రం > తిరువనంత పురంగాను పునరుద్ధరింపబడినాయి.

దేశీయ ప్రభువుల పునర్నామకరణంలో సంస్కృత భాషా ప్రాధాన్యము, సార్వ భౌమత్వ ప్రతిష్ఠాపనా ప్రయత్నమూ, కీర్తి కాంక్ష తెలుస్తున్నాయి. అదే విధంగా మహమ్మదీయ పాలకుల పునర్నామకరణంలో పాలక మనస్తత్వమూ, ఉర్దూ భాషా ప్రభావము తెలుస్తున్నది. అదే విధముగా ఆంగ్లేయ పాలకుల పునర్నామ కరణంలో పరిపాలక మనస్తత్వమూ, ఆంగ్ల (ఇంగ్లీషు) భాషా ప్రభావం తెలుస్తున్నది.

## Vii. పునురుక్తి

ఒకే పేరుతో ఒకటికి మించిన గ్రామాలు ఉండటం కూడా గ్రామనామ పరిశీలనలో ప్రత్యేకంగా కనిపించే అంశం. వేర్పాటుగా గుర్తించడానికి వీలుగా చిన్న,పెద్ద లేదా కొత్త, పాల అనే విశేషణాలు చేరతాయి. ఇటువంటి విశేషణాలు చేరకుండా ఉన్న గ్రామాలు కూడా ఈ జిల్లాలో కనిపిస్తాయి. ఒకే పేరు గల గ్రామాలు కొన్ని వేరు వేరు మండలాలో ఉంటే, మరి కొన్ని ఒకే మండలంలో ఉండటం కూడా చూడవచ్చు.

ఉదాహరణకు:- కొత్తపల్లి పేరుతో -4, చింతపల్లి పేరులో -3, గోపాల.పురం పేరుతో 4, బ్రహ్మణ పల్లి పేరుతో 3 గ్రామ నామములు ఉన్నాయి.

## Viii. లోక నిరుక్తి

గ్రామ నామముల పరిశీల అర్థ దృష్ట్యా ఆసక్తికరమైన పరిశీలన లోకనిరుక్తి () ప్రతి భాషలోను స్థల నామములకు, లోకనిరుక్తి లేదా జన నిరుక్తులు కనిపిస్తాయి. ప్రతి వారు తమ ఊరి పేరుకు ఏదో ఒక వ్యుత్పత్తిని చెప్పాలని ప్రయత్నించడం, ఆ పేరును ఎవరో ఒక ప్రసిద్ధ వ్యక్తికి ముడిపెడుతూ ఉండడం చేస్తారు. ఈ విధంగా కృత్రిమంగా ఏర్పరచిన వ్యుత్పత్తినే లోక నిరుక్తి అంటారు. ఇతర గ్రంథాల ద్వారా, క్షేత్ర పర్యటన

1

ద్వారా సేకరించిన లోకనిరుక్తులను ప్రథమావయవ నిఘంటువులో తెలియ చేశాను.

ఉదాహరణకు:– కూచి పూడి గ్రామం. ఈ గ్రామం కోదాడ మండలంలో ఉంది.

ఈ గ్రామంలో మొదట జాగీర్దార్లుగా పిలువబడే 'శెట్టి' ఇంటి పేరు గల వారి ఇండ్లు 10 ఉండేవి. వీరు మున్నూరు కాపు కులస్థులు. ఈ శెట్టి వారు గ్రామం దగ్గరలో ఉన్న పెద్దమ్మ కుంట చెరువు వాగులో చేపలు పట్టుకుంటూ జీవించే వారు.

ఒక రోజు ఒక మహర్షి ఈ ఊరి మార్గంలో వెళుతూ స్నానానికై ఈ ఊరి చెరువు దగ్గరలో ఉన్న బావికి వచ్చాడు. అప్పుడే అక్కడ పశువులు కాస్తున్న శెట్టి వారు ఈ మహర్షిని చూశారు. మహర్షి స్నానానికై బావిలోకి దిగేటప్పుడు, తన దగ్గర ఉన్న తాళ పత్ర గ్రంథాలు, ఇతర సామాగ్రిని బావిపైన పెట్టాడు. మహర్షి ఏమి చేస్తున్నాడో గమనిస్తున్న శెట్టివారు బావి దగ్గరికి వచ్చి, అక్కడ ఉన్న తాళ పత్ర గ్రంథాలు మహర్షి వచ్చే లోపు చదివారు. మహర్షి బావిలోంచి పైకివచ్చి శెట్టివారు తాళపత్ర గ్రంథాలు చదివారని తెలుసుకున్నాడు. మహర్షి కోపంగా శెట్టి వారిని చూస్తూ " ఈ గ్రంథాలని చదివి మీరు పొందిన శక్తి యుక్తులన్నీ, మీ తరం వరకు మాత్రమే ఉపయోగపడతాయని, మీ తరువాత తరం వారికి ఉపయోగపడకుండా ఉంటాయని" శపించాడు.

మహర్షి తాళపత్ర గ్రంథాలను చదివి పొందిన పరిజ్ఞానంతో ఈ శెట్టివారు 'భాగోతం' ఆడేవారు. వీరు ఆడే భాగోతాన్ని 'కూచిపూడి భాగోతం' అని అంటారు.

మహర్షి తాళ పత్ర గ్రంథాల సహాయంతో కూచిపూడి భాగోతం నేర్చుకున్న శెట్టివారు, కూచిపూడి భాగోతులుగా అనేక బహుమతులు, ప్రశంసలు అందుకున్నారు. అందువలన ఈ శెట్టి వారు ఈ గ్రామానికి 'కూచిపూడి' అని నామకరణం చేసుకున్నారు అని గ్రామ ప్రజలు ఈ లోకనిరుక్తిని తెలియచేశారు.

1

# గ్రామనామ ప్రథమావయవ వ్యుత్పత్తి నిఘంటువు

# V. నల్లగొండ జిల్లా గ్రామనామ ప్రథమావయవాల నిఘంటువు

## (First Elements of the Village Names of Nalgonda District)

గ్రామము పేరు : మండలము పేరు ; సంబంధార్థనామ బంధము

1. అంగడి. పేట : చూండూరు ; బీ వాణిజ్య కేంద్రసూచి

సరుకులు, వస్తువులు అమ్మేడి చోటునే 'అంగడి' అంటారు.

2. అంజన. పల్లి : త్రిపురవరం ; స్త్రీనామ సూచి

" హనుమంతుని తల్లి పేరు అంజన ". ( శబ్దరత్నాకరము, 1994 : 5)

3. అంతం. పేట : మర్రిగూడ ; గ్రామనామ సూచి

"అంతం అంటే తుది అని అర్థము ". చివరని, పని పూర్తికావటాన్ని 'అంతం' అంటారు. ( శబ్దరత్నాకరము, 1994 : 8)

4. అంబటి. పల్లి : అనుముల ; స్త్రీ నామ సూచి

"అంబ అంటే స్త్రీ అని అర్థము". (అంబ+అక~అంబ+అక్క) అంబ-పార్వతి, పూజ్యార్థం(~అక్క) ( శబ్దరత్నాకరము, 1994 : 10)

5. అంబాల : గుండాల ; గ్రామనామ సూచి

"అంబు అంటే బాణము అని అర్థము". ( శబ్దరత్నాకరము, 1994 : 11)

6. అక్కెన. పల్లి : నార్కెట్ పల్లి ; స్త్రీనామ సూచి

"అక్క అంటే పెద్దదియగు తోడపుట్టినది, పూజ్యస్త్రీఅని అర్థము".

( శబ్దరత్నాకరము, 1994 : 12)

7. అచ్చం. పేట : చందం పేట ; గ్రామనామ సూచి

వాడు అచ్చం నాలాగే ఉన్నాడు అంటారు. అచ్చం అంటే పోలిక అనిఅర్థము.

8. అచ్చం. పేట : దేవరకొండ ; చూ. ఆరో. 7

9. అజ్మా. పూరు : పెద్ద పల్లి అడిసెర్ల ; గ్రామనామ సూచి

1

10. అడవి దేవుల.పల్లి : దామెర చర్ల ; అటవి,స్థలనామ సూచి

"అటవినే అడవి,అరణ్యము అంటారు". ( శబ్దరత్నాకరము, 1994 : 19 )

11. అడవి.బొల్ల.వరం : నక్రెకల్ ; చూ. ఆరో. 10

12. అడి.వేముల : జాజిరెడ్డి గూడెం ; గ్రామనామ సూచి

"అడి అంటే అధికము అని అర్థము". ( శబ్దరత్నాకరము, 1994 : 22 )

13. అడ్డ.గూడురు : మోత్కూర్ ; స్థలనామ సూచి

అడ్డకట్ట (అడ్డము+కట్ట) ఏరు,చెరువులోని నీళ్ళు బయటికి పోకుండా కట్టెడు ఆనకట్ట.

14. అడ్లూర్ : శాలిగౌరారం ; చూ.ఆరో. 13

15. అనంత.గిరి : కోదాడ ; పురుష దేవతా నామ సూచి

అనంత.గిరి అనే పేరు హనుమంతుని పేరు మీద ఏర్పడినదని గ్రామస్తులు తెలియచేశారు. ఈ గ్రామంలో చాలా రాతిబండల మీద చెక్కిన హనుమంతుని విగ్రహాలు ఉన్నాయి.అందువలన ఈ గ్రామానికి అనంతగిరి అనే పేరు ఏర్పడినదని గ్రామప్రజలు తెలియచేశారు.

"అనంత అంటే మేర లేనిది, ఆకాశము అని అర్థములు".

( శబ్దరత్నాకరము, 1994 : 30 )

16. అనంత.వరం : గుండాల ; చూ.ఆరో. 15

17. అనంత.వరం : తిరుమల గిరి ; చూ.ఆరో. 15

18. అనంత.వరం : నల్లగొండ ; చూ.ఆరో. 15

19. అనంత.వరం : పెన్‌పహడ్ ; చూ.ఆరో. 15

20. అనంత.వరం : బీబీనగర్ ; చూ.ఆరో. 15

21. అనంత.వరం : భువన.గిరి ; చూ.ఆరో. 15

22. అనాజి.పురం : చింత.పల్లి ; గ్రామనామ సూచి

1

23. అనాజి.పురం : పెన్‌పహడ్ ; చూ.ఆరో.22

24. అనాజి.పూర్ : భువన.గిరి ; చూ.ఆరో.22

25. అనాజి.పూర్ : మోత్కూర్ ; చూ.ఆరో.22

26. అనుముల : అనుముల ; ధాన్య మరియు పురుష దేవతానామ సూచి

అనమల గుండు+ఆ~అనమన గుండ్ల<హనుమన గుండు+లు+ఆ) హనుమ అంటే ఆంజనేయుడు.అనుములు ధాన్యమును రైతులు పండిస్తారు.అందువలన ఈ గ్రామానికి అనుముల అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"అనుము అంటే ధాన్య విశేషము". ( శబ్దరత్నాకరము, 1994 : 36 )

27. అన్నం.పట్ల : బీబీనగర్ ; ఆహార, ధాన్యనామ సూచి

ఈ గ్రామంలోని ప్రజలు వరి బియ్యంతో తయారు చేసిన అన్నాన్ని భుజిస్తారు.అందువలన ఈ గ్రామానికి 'అన్నం పట్ల' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

28. అన్నప.రెడ్డి.గూడ : వేముల.పల్లి ; కుల,వ్యక్తినామ సూచి

"అన్న అంటే అగ్రజుడు అని అర్థము". అన్న అంటే కుటుంబములోని ప్రథమ(జ్యేష్ఠ) సంతానం.

29. అన్న.వరం : అనుముల ; చూ.ఆరో.28

30. అన్న.వరం : త్రిపురవరం ; చూ.ఆరో.28

31. అన్న.వరం : తుంగతుర్తి ; చూ.ఆరో.28

32. అన్న.వరం : నల్లగొండ ; చూ.ఆరో.28

33. అన్న.వరం : పెన్.పహాడ్ ; చూ.ఆరో.28

34. అన్న.వరం : మిర్యాలగూడ ; చూ.ఆరో.28

35. అన్నారి.గూడెం : మోతె ; చూ.ఆరో.28

1

36. అన్నారి.గూడెం : నల్లగొండ ; చూ.ఆరో.28

37. అన్నె.పర్తి : నల్లగొండ ; గ్రామనామ సూచి

38. అప్పాజి.పేట : నల్లగొండ ; వ్యక్తినామ సూచి

39. అబ్దుల్లా.నగర్ : పోచం.పల్లి ; ముస్లిం వ్యక్తినామ సూచి

40. అమర.వరం : హుజూర్ నగర్ ; స్త్రీనామ సూచి

"అమరవతి అంటే స్త్రీ, ఇంద్రుని పట్టణము అని అర్థములు". అమర పేరు మీద ఏర్పడిన అమరావతి పట్టణం ఉన్నది. (శబ్దరత్నాకరము,1994 :46)

41. అమ్మ.గూడ : నల్లగొండ ; స్త్రీనామ సూచి

"అమ్మ అంటే తల్లి, పూజ్యస్త్రీ అని అర్థములు".(శబ్దరత్నాకరము,1994 :47) పిల్లల కన్న తల్లిని అమ్మ అంటారు. అమ్మను గుర్తు చేసుకొను విధంగా ఈ గ్రామానికి అమ్మగూడ అనే పేరు ఏర్పడినదని గ్రామప్రజలు తెలియచేశారు.

42. అమ్మను.బోలు : ఆలేరు ; చూ. ఆరో. 41

43. అమ్మన.బోలు : కట్టండూర్ ; చూ.ఆరో.41

44. అయిటి.పాముల : కట్టంగూర్ ; కీటక నామ సూచి

45. అడ్డూర్ : వలిగొండ ; గ్రామనామ సూచి

"అడ్డు అంటే కంఠము మరాయు సమీపము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :56)

46. అలంగా.పురం : నేరేడు చర్ల ; స్థలనామ సూచి

"అలంగము అంటే కోట ప్రాకారపు గోడకు ఆధారముగా మట్టి చేతగాని, రాళ్ళ చేతగాని కట్టబడినది". (శబ్దరత్నాకరము,1994 :56)

47. అల్లా.పూర్ : చౌటుప్పల్ ; పురుష దేవతానామ సూచి

ఈ గ్రామం ముస్లింల దేవుడు అల్లాపేరు మీద ఏర్పడినదని గ్రామ ప్రజలు తెలియచేసినారు.

1

48. అల్వాల : అనుముల ; వంశనామ సూచి

ఇంటి పేరు మీద ఈ గ్రామం ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేసినారు.

49. అల్లి.పురం : మఠంపల్లి ; వస్తునామ సూచి

అల్లిక అంటే అల్లుట అని అర్థము. గ్రామాలలో ఎరుకల కులం వాళ్ళు ఈత మట్టలతో, చువ్వలతో మరియు వెదురు చువ్వలతో తట్టలను, బుట్టలను అల్లి ప్రజలకు అమ్ముతారు. అందువలన ఈ గ్రామనికి 'అల్లి పురం' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"అల్లిక అంటే అల్లుట అని అర్థము" (శబ్దరత్నాకరము,1994 :60)

50. అల్లూర్ : మేళ్ళచెఱువు ; చూ.ఆరో.49

51. అవంగా.పురం : త్రిపురవరం ; గ్రామనామ సూచి

52. ఆకారం : జాజిరెడ్డి గూడెం ; గ్రామనామ సూచి

"ఆకారం అంటే రూపము అని అర్థము". మానవుల, పశువుల, వస్తువుల యొక్క రూపము వలన గ్రామనామము ఏర్పడినదని గ్రామ ప్రజలు తెలియచేశారు.

53. ఆకారం : శాలిగౌరారం ; చూ.ఆరో.52

54. ఆకు.పాముల : మునగాల ; కీటక నామ సూచి

చెట్లమీద ఉండే ఆకులలో కనిపించే ఆకుపాముల వలన 'ఆకుపాముల' అనే పేరు గ్రామనికి ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

55. ఆగ.మోత్కూర్ : వేములపల్లి ; గ్రామ నామ సూచి

56. ఆత్మ.కూరు : ఆత్మకూర్(యమ్) ; మనుష్య సంబంధ సూచి

మానవులు చనిపోయిన తర్వాత 'ఆత్మలు' నరకానికి లేదా స్వర్గానికి వెళ్తాయని, అందువలన ఈ గ్రామానికి ఆత్మకుర్ అనే పేరు ఏర్పడినదని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"ఆత్మ అంటే జీవుడు, బ్రహ్మము, మనస్సు అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :77)

1

57. ఆత్మ.కూర్ : ఆత్మకూర్(యస్) ; చూ.ఆరో. 56

58. ఆమన,గల్లు : వేములపల్లి ; పాన(త్రాగే)నామ సూచి

గల్లు అంటే కల్లు అని అర్థము. తాటి, ఈత చెట్లనుండి లభించిన కల్లును ప్రజలు త్రాగుతారు. అందువలన ఈ గ్రామనికి ఆమనగల్లు అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

59. ఆమ్లూర్ : గుర్రం.పోడు ; గ్రామనామ సూచి

60. ఆల.గడప : మిర్యాలగూడ ; గ్రామనామ సూచి

61. ఆలి.నగర్ : పోచంపల్లి ; ముస్లిం వ్యక్తి నామ సూచి

ఈ గ్రామంలో 'ఆలి' అనే పేరు గల ముస్లిం వ్యక్తి నివసించటం వలన, ఈ గ్రామానికి ఆలి.నగర్ అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

62. ఆలేరు : ఆలేరు ; జలనామ సూచి

"నది అంటే ఏఱు, ఆమడకు మీఱి పాఱెడి యేఱు అని అర్థము". ఈ గ్రామం ప్రక్కనుండి 'ఏరు' వెళ్ళటం వలన, ఈ గ్రామానికి 'ఆలేరు' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు. (శబ్దరత్నాకరము,1994 :80)

63. ఇండ్లూరు : తిప్పర్తి ; స్థల నామ సూచి

ఈ గ్రామంలో నిర్మింపబడిన ఇండ్ల(ఇల్లుల)వలన, ఈ గ్రామానికి 'ఇండ్లూరు' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

64. ఇందుగల : తిప్పర్తి ; స్థలనామ సూచి

"ఇందు అంటే అడగు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :95)

65. ఇందుర్తి : మర్రిగూడ ; చూ.ఆరో.64

66. ఇంద్రియాల : పోచం.పల్లి ; పురుష దేవతానామ సూచి

ఇంద్రుడు అనే దేవుని పేరు మీద, ఈ గ్రామానికి ఇంద్రియాల అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

1

67. ఇక్కుర్తి : ఆలేరు ; గ్రామనామ సూచి

"ఇక్కువ అంటే ఉనికి, జాడ అని అర్థము". (శబ్దరత్నాకరము, 1994 :96)

68. ఇట్క్యాల : వేముల.పల్లి ; గ్రామనామ సూచి

69. ఇటుకల.పహాడ్ : జాజిరెడ్డి గూడెం ; స్థలనామ సూచి

ఇల్లు నిర్మించుకొనుటకు అవసరమైన ఇటుకలను మట్టితో తయారు చేస్తారు.అందువలన ఈ గ్రామానికి 'ఇటుకల పహాడ్' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

70. ఇటుకల.పహాడ్ : శాలిగౌరారం ; చూ.ఆరో.69

71. ఇడికుడ : చండూరు ; గ్రామనామ సూచి

"ఇడికుడక అంటే భక్ష్యవిశేషము అని అర్థము".(శబ్దరత్నాకరము, 1994 :98)

72. ఇద్దం.పల్లి : దేవరకొండ ; సంఘటనాత్మక సూచి

పూర్వము రాజుల కాలములో ఈ గ్రామంలో యుద్ధములు జరుగుట వలన 'ఇద్దం.పల్లి' అను పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"ఇద్ధము అంటే పరిశుద్ధము, ప్రకాశితము అని అర్థములు".

(శబ్దరత్నాకరము, 1994 :99)

73. ఇను.పాముల : కేతెపల్లి ; కీటకనామ సూచి

74. ఇప్పర్తి : మునుగోడు ; గ్రామనామ సూచి

"ఇప్ప అంటే మధూకము అని అర్థము". (శబ్దరత్నాకరము, 1994 :99)

75. ఇప్పాల.గూడెం : కేతెపల్లి ; గ్రామనామ సూచి

76. ఇబ్రహీం.పూర్ : తుర్కపల్లి ; ముస్లిం వ్యక్తినామ సూచి

ఈ గ్రామంలో నివసించిన ముస్లిం పెద్ద మనిషి పేరు మీద, ఈ గ్రామం ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

1

77. ఇబ్రహీం.పేట : అనుముల ; చూ.ఆరో.76

78. ఇమామ్.పేట : సూర్యాపేట ; ముస్లిం వ్యక్తి నామ సూచి

79. ఇరికి.గూడెం : దామెర చర్ల ; గ్రామ నామ సూచి

పూర్వం ఈ గ్రామంలోని దారులు (రోడ్లు), ఇరుకుగ(దారుల స్థలం కొద్దిగా ఉండటం) ఉండటం వలన, ఈ గ్రామనికి 'ఇరికి గూడెం' అనే పేరు వచ్చిందని గ్రామప్రజలు తెలియ చేశారు.

"ఇఱికి అంటే బాలక్రీడా విశేషము అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :101)

80. ఇరుగంటి.పల్లి : కనగల్ ; వస్తునామ సూచి

భోజనాలు చేసేటప్పుడు ఉపయోగించే 'గంటే' పేరు మీద ఈ గ్రామానికి 'ఇరుగంటి పల్లి' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

81. ఇలా.పురం : మిర్యాల గూడ ; స్త్రీనామ సూచి

"ఇల అంటే స్త్రీ, నేల, ఆవు అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :102)

82. ఇస్మయిల్.పల్లి : కట్టంగూర్ ; ముస్లిం వ్యక్తినామ సూచి

83. ఇస్తాల.పూర్ : ఆత్మకూర్(యస్) ; వృక్షనామ సూచి

కొంతమంది మనుషులు విస్తరాకులు తయారు చేసి అమ్ముతారు. ఆ విస్తరాకులలో భోజనాలు చేస్తారని, అందువలన ఈ గ్రామానికి ఇస్తాల.పూర్ అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియ చేశారు.

84. ఇస్కిల్ల : రామన్న.పేట ; గ్రామనామ సూచి

85. ఉంద్రు.గొండ : చివ్వెంల ; పర్వత నామ సూచి

"ఉంద్రము అంటే గుంద్రము, వర్తులము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :109)

1

86. ఉట్ల.పల్లి : పెద్ద వూర ; గ్రామనామ సూచి

"ఉట్ల బొద్ది ఒక చెట్టు పేరు". (శబ్దరత్నాకరము,1994 :113)

ఇంటిలో త్రాళ్ళతో ఉట్లను కట్టి, ఆ ఉట్లలో భోజనం, కూరలు పెట్టుటం వలన, ఈ గ్రామానికి 'ఉట్లపల్లి' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

87. ఉత్త.టూరు : రామన్న.పేట ; గ్రామనామ సూచి

"ఉత్త అంటే శూన్యము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :114)

88. ఉప్ప.లంచ : జాజిరెడ్డి గూడెం ; గ్రామనామ సూచి

"ఉప్పన అంటే రసం అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :126)

89. ఉప్ప.లంచ : శాలిగౌరారం ; గ్రామనామ సూచి

90. ఉప్పర.పల్లి : చింతపల్లి ; కులనామ సూచి

త్రవ్వి, గోడలు పెట్టి బ్రతికెడు జాతి వలన, ఈ గ్రామానికి 'ఉప్పర.పల్లి' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"వీళ్ళను ఉప్పరవాడు, ఉప్పరది అంటారు". (శబ్దరత్నాకరము,1994 :126)

91. ఉప్పల.పహాడ్ : కేతెపల్లి ; గ్రామనామ సూచి

"ఉప్పలి అంటే కీడు, ఆపద అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :127)

92. ఉమ్మా.పూర్ : చింతపల్లి ; గ్రామనామ సూచి

"ఉమ్మ అంటే ఉబ్బ, ఊష్మము అని అర్థములు" (శబ్దరత్నాకరము,1994 :60)

93. ఉరుమట్ల : చిట్యాల ; గ్రామనామ సూచి

"ఉరు అంటే శ్రేష్ఠమగు, తగు అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :130)

94. ఉర్లు.గొండ : మోతె ; పర్వతనామ సూచి

"ఉరలు అంటే దొర్లు, కాఱు, రాలు అని అర్థములు"

(శబ్దరత్నాకరము,1994:129)

1

95. ఉల్వాయ,పాలెం : దామెర చర్ల ; గ్రామనామ సూచి

96. ఊకోండ : మునుగోడు ; గ్రామనామ సూచి

ఎవరైనా ఏడ్చినప్పుడు కాని, గొడవలు పెట్టుకున్నప్పుడు కాని, వారి బంధువులు ఓదారుస్తూ ఊకోండి, ఊకోండి అంటారని గ్రామప్రజలు తెలియచేశారు.

97. ఊట్ల.పల్లి : గుర్రంపోడు ; గ్రామనామ సూచి

"ఊట అంటే ఊరెడు నీరు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :137)

98. ఊట్ల.పల్లి : మిర్యాలగూడ ; చూ.ఆరో. 97

99. ఊటు.కూరు : జాజిరెడ్డి గూడెం ; గ్రామనామ సూచి

"ఊటు అంటే వానచినుకుల చేత కలిగిన చెమ్మ అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :137)

100. ఊటు.కూర్ : నిడమనూరు ; చూ.ఆరో. 99

101. ఊటు.కూర్ : శాలిగౌరారం ; చూ.ఆరో.99

102. ఎక్లాస్ ఖాన్.పేట : నడిగూడెం ; వ్యక్తినామ సూచి

103. ఎను.బాముల : ఆత్మకూర్ (యస్) ; జంతునామ సూచి

"ఎనుము అంటే బఱ్ఱె, దున్న, ఎనుపెంటి, ఎనుపోతు అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :153)

104. ఎన్నారం : రామన్నపేట ; గ్రామనామ సూచి

105. ఎపల్లెసింగ.వరం : హుజూర్‌నగర్ ; గ్రామనామ సూచి

106. ఎరసాని.గూడ : కట్టంగూర్ ; స్త్రీనామ సూచి

"ఎర అంటే ఆహారము, బలి, వ్యసనము అర్థములు","సాని అంటే అధిపురాలు, వేశ్య, మేదరసాని, దొరసాని అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :154,1091)

107. ఎఱ్ర.బల్లి : నిడమనూరు ; కీటక నామ సూచి

"ఎఱ్ఱ అంటే ఎఱుపు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :155)

1

ఇండ్లలో బల్లులు ఉంటాయి. పూర్వము ఎఱ్ఱని రంగు గల బల్లులు ఎక్కువగా ఉండటం వలన, ఈ గ్రామానికి ఎఱ్ఱ.బల్లి అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

108. ఎఱ్ఱ.వరం : గుండ్లపల్లి ; వర్ణ సూచి

ఎఱ్ఱని రంగులో భూమి ఈ గ్రామంలో ఉండటం వలన, ఎఱ్ఱనేల వలన ఎఱ్ఱ.వరం అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

109. ఎర్కరాం : సూర్యాపేట ; గ్రామనామ సూచి

"ఎఱుక అంటే తెలివి, పరిచయం, సోదె, గుఱుతు, జోస్యము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :155)

110. ఎలి.కట్ట : చిట్యాల ; స్థలనామ సూచి

చెరువులలో నీరు నిలిచి ఉండుటకు చుట్టూ, కొన్ని వైపుల మట్టితో, రాళ్ళతో ఆనకట్టలు కడతారు. అందువలన ఈ గ్రామానికి 'ఎలికట్ట' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

111. ఎల్లంకి : రామన్నపేట ; గ్రామనామ సూచి

"ఎల్ల అంటే పొలిమేర అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :157)

112. ఎల్ల.గిరి : చౌటుప్పల్ ; చూ.ఆరో. 111

113. ఎల్లారెడ్డి.గూడ : నార్కెట్ పల్లి ; కుల,వ్యక్తి నామసూచి

ఎల్లారెడ్డి అనే పేరు గల రాజకీయ నాయకుని పేరుమీద, ఈ గ్రామానికి 'ఎల్లారెడ్డి గూడ' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

114. ఎల్లా.పురం : నేరేడు చర్ల ; చూ.ఆరో. 111

115. ఎల్లా.పురం : పెద్ద అడిసెర్లపల్లి ; చూ.ఆరో. 111

116. ఎల్లా.పూర్ : అనుముల ; చూ.ఆరో. 111

117. ఎల్లారం : నేరేడు చర్ల ; చూ.ఆరో. 111

1

118. ఏండ్ల.పల్లి : సూర్యపేట ; గ్రామనామ సూచి

ఏండ్లు అంటే సంవత్సరములు అని అర్థము.

119. ఏటూరు : తిరుమల గిరి ; జల నామసూచి

"ఏటిఱెడు (ఏఱు+ఱేడు)అంటే సముద్రుడు అని అర్థము". (శబ్దరత్నాకరము, 1994 : 161)

ఏరునే ఏటి అని, ఏటి దగ్గర అని అంటారు.

120. ఏదులూరు : కట్టంగూర్ ; జంతునామ సూచి

"ఏదు అంటే ముండ్ల పంది అని అర్థము". (శబ్దరత్నాకరము, 1994 : 162)

121. ఏపూరు : ఆత్మకూర్(యస్) ; గ్రామనామ సూచి

"ఏపు అంటే ఆధిక్యము, విజృంభణము అని అర్థములు". (శబ్దరత్నాకరము, 1994 : 163).

122. ఏపూరు : చిట్యాల ; చూ.ఆరో. 121

123. ఏపూరు : దేవరకొండ ; చూ.ఆరో. 121

124. ఐల.పూర్ : చివ్వెంల ; వృక్షనామ సూచి

"ఐలారము అంటే మూలికావిశేషము, ఐలేయము అంటే నూగుదోస అని అర్థములు".

(శబ్దరత్నాకరము, 1994 : 167)

125. ఒరవని : నార్కెట్‌పల్లి ; గ్రామనామ సూచి

126. ఓగోడు : నక్రెకల్ ; గ్రామనామ సూచి

"ఓగు అంటే కీడైనది అని అర్థము". (శబ్దరత్నాకరము, 1994 : 181)

127. కంకనాల.గూడెం : నారాయణపూర్ ; వస్తునామ సూచి

కొంతమంది ప్రజలు చేతులకు కంకనాలను ధరిస్తారు. "కంకణము అంటే ముత్తేములు ,పగడములు అని అర్థములు". (శబ్దరత్నాకరము, 1994 : 187)

128. కంకనాల.పల్లి : తిప్పర్తి ; చూ.ఆరో. 127

129. కంద.గట్ల : ఆత్మకూర్(యస్) ; వృక్షనామ సూచి

"కంద అంటే కందగడ్డ అని అర్థముల". (శబ్దరత్నాకరము, 1994 : 190)

1

130. కంది.బండ : మేళ్ళచెఱువు ; ధాన్యనామ సూచి

ప్రజలు కందులను తింటారు.

131. కందు.కూరు : గుండ్ల పల్లి ; చూ.ఆరో.130

132. కంప.సాగర్ : త్రిపుర.వరం ; వృక్షనామ సూచి

"కంప అంటే ముండ్ల మండ అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :191)

కొన్ని చెట్లకు కంప (ముల్లులు)ఉంటుంది.చెట్లకు ఉండే కంపవలన ఈ గ్రామానికి 'కంపసాగర్' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

133. కంపాల.పల్లి : త్రిపురవరం ; చూ.ఆరో.132.

134. కంబల.పల్లి : చందం పేట ; గ్రామనామ సూచి

"కంబళి అంటే ఎద్దు అని, కంబాలాట అంటే బాలికా క్రీడా విశేషము (అచ్చనగండ్లు) అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :192)

135. కట్టం.గూర్ : కట్టంగూర్ ; స్థలనామ సూచి

చెఱువులకు, నదులకు మట్టి మరియు రాళ్ళతో ఆనకట్టలు కడతారు.

136. కడ.పర్తి : నక్రెకల్ ; గ్రామనామ సూచి

"కడ అంటే దిక్కు, అంతము, దూరము అని అర్థములు".(శబ్దరత్నాకరము,1994 :197)

137. కన.గల్ : కనగల్ ; పాన(త్రాగే)నామ సూచి

గల్ నే కల్ అంటారు. కల్ అంటే కల్లు అని అర్థము. "కణ అంటే స్త్రీ,యాగ,జిలకఱ అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :201)

138. కనుము.కల్ : పోచంపల్లి ; పాన(త్రాగే)నామ సూచి

"కనుము అంటే తృణవిశేషము అని అర్థము. తృణము అంటే గడ్డి, పైరు అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :499)

139. కన్నె.కల్ : నిడమనూరు ; స్త్రీనామ సూచి

"కన్నె అంటే పెండ్లికాని పడుచు అని అర్థము. కన్నె అంటే కన్నియ అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :207)

1

140. కమ్మ.పల్లి : గుండాల ; కులనామ సూచి

141. కరివి.రాల : తుంగతుర్తి ; గ్రామనామ సూచి

"కరివె అంటే కకుభము, ఏఋమద్ది, వీణె కరివె, రాగ భేదము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :192)

142. కరివి.రాల : నడిగూడెం ; జల నామ సూచి

143. కల.కోవ : మునగాల ; గ్రామనామ సూచి

"కల అంటే స్వప్నము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :219)

144. కల్మల.చెఋవు : గరిడెపల్లి ; జలనామ సూచి

145. కల్లు.పల్లి : దామెరచర్ల ; పాన(త్రాగే)నామ సూచి

ఈ గ్రామంలోని గౌండ్లకులం వాళ్ళు తాటి, ఈత చెట్లనుండి కల్లు తీసి అమ్ముతారు. అందువలన ఈ గ్రామానికి 'కల్లుపల్లి' అని పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

146. కల్లుముంతల.పాడు : దేవరకొండ ; చూ.ఆరో.145

147. కల్లూరు : నేరేడు చర్ల ; చూ.ఆరో.145

148. కల్మేర : కట్టంగూర్ ; గ్రామనామ సూచి

149. కస్తాల : చండూర్ ; గ్రామనామ సూచి

"కస్తి అంటే దు:ఖము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :228)

150. కాంచన.పల్లి : నల్లగొండ ; గ్రామనామ సూచి

"కాంచనము అంటే బంగారుఅని, కాంచని అంటే స్త్రీ, పసుపు అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :230)

151. కాంచన.పల్లి : మోత్కూర్ ; చూ.ఆరో.150

152. కాంచన.పల్లి : వలిగొండ ; చూ.ఆరో.150

153. కాగితరామచంద్రా.పురం : నడిగూడెం ; వ్యక్తినామ సూచి

1

ఈ గ్రామానికి దగ్గరలోని నాయకన్ గూడెం గ్రామంలో పేపర్ మిల్లు ఉంది. అందువలన ఈ గ్రామానికి ఆ పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

154. కాచారం : గుర్రంపోడు ; వస్తునామ సూచి

"కాచము అంటే గాజుపూస, గాజుమన్ను అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :233).

155. కాచారం : దేవరకొండ ; చూ.ఆరో. 154

156. కాచారం : యాదగిరి గుట్ట ; చూ.ఆరో. 154

157. కాచరాజ్.పల్లి : చందంపేట ; వ్యక్తినామ సూచి

158. కాపరాయి.పల్లి : ఆత్మకూర్(యమ్) ; శిలానామ సూచి

159. కాపు.గల్లు : కోదాడ ; కులనామ సూచి

160. కాప్రాయి.పల్లి : పోచంపల్లి ; శిలానామ సూచి

161. కామాదేవి.గౌరారం : ఆలేరు ; స్త్రీదేవతానామ సూచి

162. కామారెడ్డి.గూడెం : త్రిపురవరం ; కుల, వ్యక్తినామ సూచి

"కాముడు అంటే మన్మథుడు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :237)

కామం అంటే శారీరక కోరిక తీర్చుకోవడం అని అర్థము.

163. కామె.పల్లి : గుండ్లపల్లి ; చూ.ఆరో. 162

164. కామె.పల్లి : వేములపల్లి ; చూ.ఆరో. 162

165. కాలువ.పల్లి : గరిడెపల్లి ; జలనామ సూచి

ఈ గ్రామానికి దగ్గరలోనుండి కాలువ నీళ్ళు పోవుట వలన, ఈ గ్రామానికి ఆ పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

166. కాల్వ.కుంట్ల : మునుగోడు ; చూ.ఆరో. 165

167. కాల్వ.పల్లి : ఆత్మకూర్(యమ్); చూ.ఆరో. 165

168. కాల్వ.పల్లి : గుర్రంపోడు ; చూ.ఆరో. 165

1

169. కాల్వ.పల్లి : మిర్యాల గూడ ; చూ.ఆరో. 165

170. కాల్వ.పల్లి : రాజాపేట ; చూ.ఆరో. 165

171. కాల్వల.దిన్నె : నేరేడు చర్ల ; చూ.ఆరో. 165

172. కాల్వల.పల్లి : మనుగోడు ; చూ.ఆరో. 165

173. కాల్వల.పాలెం : వేములపల్లి ; చూ.ఆరో. 165

174. కాశమ్మ.కుంట : వలిగొండ ; స్త్రీనామ సూచి

పూర్వం ఈ గ్రామంలో పెద్దమనిషిగా ఉన్న కావమ్మ అనే స్త్రీవలన, ఈ గ్రామనామము ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

175. కాసరా.బాద్ : సూర్యాపేట ; వృక్షనామ సూచి

"కాసర అంటే చెట్టు పేరు అని, కాసరము అంటే మహిషము, ఎనుపోతు అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :243)

176. కాసాన్.గోడ : కేతెపల్లి ; గ్రామనామ సూచి

177. కాస్ల.పురం : మనుగోడు ; గ్రామనామ సూచి

178. కిష్ఠా.పురం : మిర్యాల గూడ ; పురుష దేవతానామ సూచి

179. కిష్ఠా.పురం : మనుగోడు ; చూ.ఆరో.178

180. కుంకుడు.పాముల : రామన్నపేట ; వృక్ష, కీటకనామ సూచి

కుంకుడు కాయల రసంతో స్త్రీలు,పురుషులు తల స్నానం చేయుట వలన, గ్రామానికి ఆ పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

181. కుంట.పల్లి : తుంగతుర్తి ; జలనామ సూచి

ఈ గ్రామంలోని కుంటలో నీళ్ళు, చెట్లు ఉండటం వలన, ఈ గ్రామానికి ఆ పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

182. కుందేళ్ళ.తిరుమలగిరి : నాంపల్లి ; జంతు,శిలానామ సూచి

183. కుక్కాడమ్ : తుంగతుర్తి ; జంతునామ సూచి

1

184. కుక్కాడమ్ : వేముల పల్లి ; చూ.ఆరో. 183

185. కుడకుడ : చివ్వెంల ; గ్రామనామ సూచి

186. కుడభక్ష్.పల్లి : మర్రిగూడ ; గ్రామనామ సూచి

187. కుత్బుషా.పురం : గరిడెపల్లి ; వ్యక్తినామ సూచి

పూర్వం ఆంధ్రప్రదేశ్‌ను పరిపాలించిన ముస్లిం పరిపాలకులలో కుత్బుషా నవాబు ఒకరు. అతని పేరు మీద గ్రామనామము ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

188. కుత్బుషా.పూర్ : గుండ్లపల్లి ; చూ.ఆరో. 187

189. కుదవన్.పూర్ : నల్లగొండ ; గ్రామనామ సూచి

"కుదవ అంటే తాకట్టు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :257)

190. కుపాస.పల్లి : అనుముల ; గ్రామనామ సూచి

191. కుమన్‌దాని.గూడ : చందూరు ; స్త్రీనామ సూచి

192. కుమ్మరి.కుంట.కాల్వ : అనుముల ; కులనామ సూచి

పూర్వం ఈ గ్రామంలో నివసించిన కుమ్మరి కులం వాళ్ళకి పెద్ద కుంట ఉండటం వలన, ఈ గ్రామానికి ఆ పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

193. కురాయుడు : చింతపల్లి ; గ్రామనామ సూచి

194. కురు.మర్తి : కట్టంగూర్ ; గ్రామనామ సూచి

195. కుర్మ.పల్లి : చింతపల్లి ; కులనామ సూచి

"కురుమ అంటే గొఱ్ఱె వెంట్రుకలతో(బొచ్చుతో) కంబళినేయు గొల్ల జాతి. కురుమవాడు".

(శబ్దరత్నాకరము,1994 :260)

196. కుర్రారం : రాజాపేట ; జంతునామ సూచి

"కుఱ్ఱ అంటే కోడెయెను పోతు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :261)

197. కూచిపూడి : కోదాడ ; భూనామ సూచి

పూర్వము ఈ గ్రామములో కూచిపూడి నాట్యము చేసేవారు ఉండటం వలన, ఈ గ్రామానికి ఆ పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

1

198. కూడలి : మోతె ; గ్రామనామ సూచి

"కూడలి అంటే రెంటి, మూటి కూడిక (కూడలి త్రోవ) అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :265)

199. కూనూర్ : భువనగిరి ; గ్రామనామ సూచి

"కూన అంటే పిల్ల, బిడ్డ అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :265)

200. కూరెల్ల : ఆత్మకూర్(యమ్) ; గ్రామనామ సూచి

"కూరు అంటే కలుగు, పొందు అని అర్థములు" (శబ్దరత్నాకరము,1994 :265)

201. కేతె.పల్లి : నాంపల్లి ; గ్రామనామ సూచి

202. కేతె.పల్లి : చందంపేట ; చూ.ఆరో. 201

203. కేతె.పల్లి : నాంపల్లి ; చూ.ఆరో. 201

204. కేశంనేని.పల్లి : పెద్దఅడిసెర్లపల్లి ; వంశనామ సూచి

కేశంనేని ఇంటిపేరు గల వాళ్ళు గ్రామపెద్దలు కాబట్టి, ఈ గ్రామానికి కేశంనేని అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

205. కేశరాజ్.పల్లి : తిప్పర్తి ; వ్యక్తినామ సూచి

206. కేశవ.పురం : నిడమనూరు ; పురుష దేవతా నామ సూచి

"కేశవుడు అంటే విష్ణువు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :271)

కేశవుడు అంటే విష్ణువు. ఈ గ్రామంలో కేశవుని దేవాలయం ఉండటం వలన, ఈ గ్రామనామము ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

207. కేశవా.పురం : తుంగతుర్తి ; చూ.ఆరో. 206

208. కేశవా.పురం : నడిగూడెం ; చూ.ఆరో. 206

209. కేశవా.పూర్ : దామెర చర్ల ; చూ.ఆరో. 206

210. కేసారం : భువనగిరి ; జంతునామ సూచి

"కేసరి అంటే సింహము, మృగము అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :271)

1

211. కేసారం : సూర్యాపేట ; చూ.ఆరో.210

212. కొంపల్లి : అనుముల ; స్థలనామ సూచి

"కొంప అంటే ఇల్లు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :276)

213. కొంపల్లి : మునుగోడు ; చూ.ఆరో.212

214. కొంకతిమ్మని అన్నారం : సూర్యాపేట ; వ్యక్తినామ సూచి

"కొంకనక్క అంటే చిన్న జాతినక్క అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :274)

215. కొండ.గడప : మోత్కూర్ ; పర్వతనామ సూచి

216. కొండభీమన.పల్లి : దేవరకొండ ; పర్వత, వ్యక్తినామ సూచి

217. కొండమల్లె.పల్లి : దేవరకొండ ; వృక్షనామ సూచి

218. కొండ.మడుగు : బీబీనగర్ ; పర్వతనామ సూచి

219. కొండారం(కె) : నల్లగొండ ; చూ.ఆరో.218

220. కొండా.పూర్ : చండూర్ ; చూ.ఆరో.218

221. కొండా.పురం : చిలుకూరు ; చూ.ఆరో.218

222. కొండా.పూర్ : గుర్రంపోడు ; చూ.ఆరో.218

223. కొండా.పూర్ : తుర్కపల్లి ; చూ.ఆరో.218

224. కొండూరు : మర్రిగూడ ; చూ.ఆరో.218

225. కొండ్ర.పోలు : దామెరచర్ల ; స్థలనామ సూచి

"కొండ్ర అంటే మళ్ళించి దున్నిన చాలు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :276)

226. కొంతాల. పల్లి : త్రిపురవరం ; గ్రామనామ సూచి

"కొంత అంటే కొంచెము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :276)

227. కొక్కి.రేని : మునగాల ; వస్తునామ సూచి

నీళ్ళు చేదే పనిముట్లకు కొక్కెములు ఉంటాయి. వాటి పేరుమీద ఈ గ్రామానికి పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

1

228. కొక్కి.రేని : రామన్నపేట ; చూ.ఆరో. 227

229. కొక్కొరాయల.గూడెం : చింతపల్లి ; వ్యక్తినామ సూచి

"కొక్కె అంటే ఒక చెట్టు పేరు". (శబ్దరత్నాకరము, 1994 :277)

230. కొత్త.గూడెం : నారాయణపూర్ ; పౌర్వాపర్య సూచి

231. కొత్త.గూడెం : మిర్యాలగూడెం ; చూ.ఆరో. 230

232. కొత్త.పల్లి : అనుముల ; చూ.ఆరో. 230

233. కొత్త.పల్లి : చందంపేట ; చూ.ఆరో. 230

234. కొత్త.పల్లి : దామెరచర్ల ; చూ.ఆరో. 230

235. కొత్త.పల్లి : నల్లగొండ ; చూ.ఆరో. 230

236. కొప్పోల్ : కేతెపల్లి ; గ్రామనామ సూచి

"కొప్పు అంటే తలయందు దోపిన వెంట్రుకల ముడి, వింటికొన, ఇంటి నడికొప్పు అని అర్థములు". (శబ్దరత్నాకరము, 1994 :280)

237. కొప్పోల్ : గుర్రంపోడు ; చూ.ఆరో. 236

238. కొమర.బండ : కోదాడ ; వృక్ష,శిలానామ సూచి

"కొమరులు అంటే మేలు దూలము మీది గుజ్జులు". (శబ్దరత్నాకరము, 1994 :281)

239. కొమ్మె.పల్లి : దేవరకొండ ; వృక్షనామ సూచి

పూర్వం ఈ గ్రామంలో రకరకాల చెట్లు ఉండేవని, ఆ చెట్ల యొక్క కొమ్మలను గుర్తుచేసి కొనుటకు, 'కొమ్మెపల్లి' అనే పేరు ఈ గ్రామానికి ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

240. కొరటి.కల్ : ఆత్మకూర్(యమ్) ; పాన(త్రాగే) నామ సూచి

"కొఱ అంటే కొఱత, ప్రయోజనము, మత్స్యవిశేషము, శిల్పము అని అర్థములు".

(శబ్దరత్నాకరము, 1994 :282)

241. కొరటి.కల్ : మునుగోడు ; చూ.ఆరో. 240

242. కొర్ల.పహాడ్ : కేతెపల్లి ; వృక్షనామ సూచి

కంది చేలలోని కంది చెట్లను నరికి వేసినపుడు, వాటి మొండెములు (చెట్ల క్రింది భాగము) మిగులుతాయి. వాటిని 'కొర్లు' అని అంటారు. కొర్లు పేరు మీద 'కొర్ల' అనే పేరుతోఈ గ్రామనామము ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

243. కొలను.పాక : ఆలేరు ; జలనామ సూచి

ఈ గ్రామంలో పూర్వము పెద్ద నీటి కొలను ఉండేదని, ఆ కోనేటిలో నీరు సంవత్సరమంతా ఉండేదని, అందువలన ఈ గ్రామానికి 'కొలను.పాక' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"కొలను అంటే గుంట, సరస్సు అని అర్థములు".

(శబ్దరత్నాకరము, 1994 :284)

244. కొల్లూరు : ఆలేరు ; గ్రామనామ సూచి

"కొల్లకత్తె అంటే కొల్ల పెట్టునది (ఆడుది)అని, కొల్లకాడు అంటే కొల్ల పెట్టువాడు అని, కొల్ల అంటే దోపుడు అని అర్థములు". (శబ్దరత్నాకరము, 1994 :285)

245. కోట.పహాడ్ : ఆత్మకూర్(యస్) ; స్థలనామ సూచి

పూర్వము రాజుల పరిపాలన కాలములో, కొన్ని గ్రామములలో, పట్టణములలో కోటలు నిర్మించుకొని రాజ్య పరిపాలన నిర్వహించినారు. రాజులు పూర్వము ఈ గ్రామంలో 'రాజావారికోట' నిర్మించుట వలన, ఈ గ్రామానికి 'కోట పహాడ్' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

246. కోట.మర్తి : మోత్కూర్ ; చూ.ఆరో. 245

247. కోతలూర్ : పెద్దవూర ; పనినామ సూచి

వడ్లు ధాన్యము ద్వారా బియ్యము వస్తాయి. వడ్లు నానపోస్తే మొక్కలు వస్తాయి. మొక్కలను నాటువేస్తే, అవి పెరిగి వడ్లు వస్తాయి. వడ్లు లభించాలంటే వరికోయాలి. వరి కోయటాన్నే 'వరి కోతలు' అంటారు. ఈ వరి కోతల పేరు మీద ఈ గ్రామానికి 'కోతలూర్' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

1

248. కోతుల.పురం : నారాయణ పూర్ ; జంతునామ సూచి

పూర్వం ఈ గ్రామంలో చాలా కోతులు ఉండేవని, అందువలన ఈ గ్రామానికి 'కోతుల.పురం' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

249. కోతులారం : మనుగోడు ; చూ.ఆరో.248

250. కోత్ల.పూర్ : గుర్రంపోడు ; చూ.ఆరో.247

251. కోదాడ : కోదాడ ; వృక్షనామసూచి

"కోదాడ అంటే తాళవృక్ష విశేషము". (శబ్దరత్నాకరము,1994 :286)

252. కోన.పురం : తుర్కపల్లి(యమ్) ; అటవీనామ సూచి

"కోన అంటే అడవి అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :289)

253. కోనేర్.పూర్ : అనుముల ; జలనామ సూచి

"కోనేఱు (కోన+ఏఱు)అంటే చుట్టు మెట్లుగల నలుచదరపు గుంట,పుష్కరిణి అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :288)

254. కోమటి.కుంట : తుర్కపల్లి(యమ్) ; కులనామ సూచి

ఈ గ్రామంలోని కోమటి కులం వాళ్ళకి పెద్దకుంట ఉండటం వలన, ఈ గ్రామానికి 'కోమటి కుంట'అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"కోమటి అంటే వైశ్యుడు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :289)

255. కోమటి.కుంట : నేరేడు చర్ల ; చూ.ఆరో.254

256. కోయల.పహాడ్ : వేములపల్లి ; పక్షినామ సూచి

"కోయిల అంటే కోకిలము అను పక్షి అని అర్థము" (శబ్దరత్నాకరము,1994 :289)

257. కోసల.మర్రి : అనుముల ; వృక్షనామ సూచి

"కోసలము అంటే ఒకానొక దేశము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :292)

258. ఖాజి.రామారం : తిప్పర్తి ; వ్యక్తినామ సూచి

259. ఖానా.పురం : కోదాడ ; గ్రామనామ సూచి

1

260. ఖాన్.పూర్ : గుండ్లపల్లి ; వ్యక్తినామ సూచి

ఈ గ్రామంలో నివసించిన ముస్లిం వ్యక్తి ఖాన్ పేరుమీద,'ఖాన్.పూర్' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

261. ఖైరత్.పూర్ : చౌటుప్పల్ ; గ్రామనామ సూచి

262. గంగన.పాలెం : తిప్పర్తి ; వ్యక్తినామ సూచి

263. గంగా.పూర్ : గుండాల ; స్త్రీ, జలనామ సూచి

"గంగ అంటే స్త్రీ, ఏఱు అనే అర్థములు ఉన్నాయి. అదే విధంగా పంచగంగలు ఉన్నాయి. కావేరి, తుంగభద్ర, కృష్ణవేణి, గౌతమి, భాగీరథి,ఆకాశగంగ మందాకిని, "పాతాళగంగ భోగవతి అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :308)

264. గంగా.పూర్ : వలిగొండ ; చూ.ఆరో.263

265. గంజివారి.కొత్త.పల్లి : నూతనకల్ ; వంశనామ సూచి

గంజి ఇంటిపేరు గల వాళ్ళు ఈ గ్రామంలో నివసిస్తున్నారు. పూర్వం వాళ్ళు పెద్ద మనుషులు.వారి ఇంటి పేరు గుర్తుగా గ్రామ నామము ఏర్పడిందని, ఆ ఇంటి పేరు గల వాళ్ళు తెలియచేశారు.

"గంజి అంటే అన్నం రసము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :308)

266. గండ్రవాని.గూడ : వేములపల్లి ; వంశనామ సూచి

గండ్ర ఇంటిపేరు గల వాళ్ళు ఈ గ్రామంలో నివసిస్తున్నారు. వారి ఇంటిపేరు గుర్తుగా ఈ గ్రామనామము ఏర్పడిందని, ఇంటిపేరు గల వాళ్ళు తెలియచేశారు. పరుశరాముని చేతిలో గండ్రగొడ్డలి ఉంటుంది. గొడ్డలితో చెట్లను నరుకుతారు.

267. గంద.మల్ల : తుర్కపల్లి(యమ్) ; వృక్ష,స్త్రీనామ సూచి

"గందపు.మ్రాను (గందము+మ్రాను)అంటే చందన వృక్షము అని అర్థము.మల్ల అంటే మంటి(మట్టి) కంచము, సానిక అని అర్థములు" (శబ్దరత్నాకరము,1994 :310,849)

268. గజలా.పూర్ : త్రిపురవరం ; జంతునామ సూచి

"గజాననుడు అంటే వినాయకుడు, ఏనుగు మోము సామి అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :313)

269. గట్‌నెమలి.పూర్ : పెద్దఅడిసెర్లపల్లి ; పక్షినామ సూచి

270. గట్లమల్లె.పల్లి : నాంపల్లి ; వృక్షనామ సూచి

271. గట్టి.కల్ : ఆత్మకూర్(యస్) ; పాన(త్రాగే)నామ సూచి

కొంతమంది నీళ్ళు కలపని తాటి, ఈతకల్లు త్రాగుతారు. నీళ్ళు కలపని కల్లునే గట్టి కల్లు అంటారు. అందువలన ఈ గ్రామానికి 'గట్టి.కల్'అనే పేరు ఏర్పడిందని గ్రామంలో గౌండ్ల కులం వాళ్ళు తెలియచేశారు.

272. గట్టుప్పల్ : చండూరు ; స్థలనామ సూచి

"గట్టు అంటే తీరము, కొండ అని అర్థములు" (శబ్దరత్నాకరము,1994 :313)

273. గడ్డంవారి.యడ.వల్లి : కనగల్ ; వంశనామ సూచి

ఈ గ్రామంలో గడ్డం ఇంటిపేరు గలవాళ్ళు నివసిస్తున్నారు. వీరు పూర్వం గ్రామపెద్దలు. అందువలన ఈ గ్రామానికి 'గడ్డంవారి యడ.వల్లి' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచూశారు.

274. గడ్డి.కొండారం : తిప్పర్తి ; పర్వత,వృక్షనామ సూచి

వరిగడ్డి నుండి వరి ధాన్యము అభిస్తుంది. వరిధాన్యము రాలిపోయిన తర్వాత వరి గడ్డి మిగులుతుంది. వరి గడ్డిని పశువులు తింటాయి. ఈ గ్రామం ప్రక్కనే పెద్ద గుట్ట ఉన్నది. ఈ పెద్ద గుట్టనే కొండ అంటారు. అందువలన ఈ గ్రామానికి 'గడ్డి కొండారం' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచెశారు.

275. గడ్డి.పల్లి : గరిడెపల్లి ; వృక్షనామ సూచి

276. గణప.వరం : కోదాడ ; పురుష దేవతానామ సూచి

ఈ గ్రామంలో వినాయకుని గుడి, రాతి విగ్రాహాలు చాలా ఉండటం వలన, ఈ గ్రామానికి 'గణప వరము'అనే పేరు ఏర్పడిందని కొంతమంది గ్రామప్రజలు తెలియచేశారు.

1

కాకతీయ ప్రభువు గణపతిదేవుని పేరుమీద, ఆ రోజులలో ఈ గ్రామానికి.

'గణపతి పురం' అనే పేరు ఏర్పడింది. కాకతీయుల తరువాతి కాలంలో 'గణపతి పురం' అనే పేరును 'గణప వరం' గా మార్చుకున్నారని గ్రామప్రజలు తెలియచేశారు.

"గణపతి దేవుడు, యాదవ రాజుల నుండి విముక్తి పొంది, క్రీ.శ. 1199లో రాజయ్యాడు. గణపతి దేవుడు శూరుడు, రాజనీతిజ్ఞుడు. ఆంధ్రదేశమునేకచ్ఛత్రాధిపత్యమున పాలించినవాడు. దక్షిణా పథమున వ్యాపించి యున్న తెలుగు భూభాగములను తనయేలుబడి లోనికి తెచ్చుకొనుటకు సైన్యమును సమయాత్త పరచి, దిగ్విజయ యాత్రకు బయలు దేరినాడు. క్రీ.శ.1201 ప్రాంతమున ఈ యాత్రలారంభమైనవి".

(శాస్త్రి.బి.ఎన్.1986:124)

ఈ గణపవరం గ్రామంలోని శ్రీవరవర రంగనాయకస్వామి దేవాలయంలో రెండు ధ్వజ స్తంభాలు ఉన్నాయి. వీటిలో చిన్న ధ్వజ స్తంభం యొక్క కింది భాగంలో ఇత్తడి తొడుగు మీదనే ఒక శాసనం చెక్కబడి ఉన్నది. ఈ శాసనం ప్రకారం ఈ ధ్వజ స్తంభాన్ని శా.శ.1837 (క్రీ.శ.1915)లో కొండపల్లి వరదయ్య అనే వ్యక్తి వేయించాడని తెలుస్తున్నది. (parabrahma sastry, 1991: 370-371)

"గణపతి అంటే వినాయకుడు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :315)

277. గణప.వరం : మునగాల ; చూ.ఆరో. 276

278. గద్య.గౌరారం : చింతపల్లి ; గ్రామనామ సూచి

"గద్యము అంటే వచనము, చెప్పదగినది అని అర్థములు".(శబ్దరత్నాకరము,1994 :317)

279. గన్.పల్లి : పెద్దఅడిసెర్లపల్లి ; వస్తునామ సూచి

తుపాకినే గన్ అంటారు. తుపాకిపేరు మీదనే ఈ గ్రామనామము ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

280. గన్పూర్ : పెద్దఅడిసెర్లపల్లి ; చూ.ఆరో.279

281. గరిడె.పల్లి : గరిడె పల్లి ; స్థలనామసూచి

"గరిడి అంటే సాము, సాము కూటము, చోటు, సమీపము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :320)

1

282. గాజి.నగర్ : దేవరకొండ ; గ్రామనామ సూచి

"గాజె అంటే ధాన్యము పోయుటకు మట్టియెఱలచే నేర్పఱచిన బొట్ట అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :324)

283. గాజుల.మల్కా.పురం : పెన్ పహాడ్ ; కుల, వస్తునామ సూచి

గాజులను అమ్మెడు కులమునకు చెందిన బలిజెలు ఈ గ్రామంలో నివసిస్తున్నారు. వారు పూర్వం గ్రామ పెద్దమనుషులు. వారి ఇంటి పేరు గాజుల. అందువలన ఈ గ్రామానికి 'గాజుల మల్కాపురం' అనే పేరు ఏర్పడిందని గ్రామ బలిజెలు తెలియచేశారు.

"గాజుల వాండ్రు అంటే గాజులమ్మెడు బలిజెలు. బలిజె అంటే శూద్ర జాతి విశేషము (బలిజె వాడు, బలిజెది)అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :324,784)

284. గానుగ.బండ : గరిడేపల్లి ; ధాన్యనామ సూచి

"గానుగ అంటే నూనెదీసెడి యంత్రము, పరంజము అని అర్థములు. గానుగ పిండి అంటే తెలికపిండి అని అర్థములు. తెలికలు అంటే నువ్వులు అని అర్థము. తెలికవాడు అంటే గాండ్లవాడు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :325,505)

285. గానుగు.పల్లి : నాంపల్లి ; చూ.ఆరో. 284

286. గానుగు.బండ : తుంగతుర్తి ; చూ.ఆరో.285

287. గాయంవారి.గూడ : చివ్వెంల ; వంశనామ సూచి

గాయం ఇంటిపేరు గల వాళ్ళు ఈ గ్రామంలో పెద్దమనుషులు.వారి ఇంటిపేరు గుర్తుగా గ్రామనామము ఏర్పడిందని గాయం వాళ్ళు తెలియచేశారు. గాయము అంటే కత్తిలోనగువాని తాకుడు అని, క్షతి అని అర్థములు.

"క్షతి అంటే స్త్రీ, గాయము, నాశము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :302,325)

288. గార్నె.కుంట : పెద్దవూర ; స్థలనామ సూచి

1

"గారె అంటే అచ్చుము మినుపపప్పు వడ అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :326)

289. గుంజలూరు : చివ్వేంల ; వృక్షనామ సూచి

చెట్లనుండి చిన్నవి, పెద్దవి గుంజలు లభిస్తాయి. గుంజలతో ఇల్లు, పశువుల పాకలు నిర్మిస్తారు. పూర్వము గుంజల యొక్క ప్రాముఖ్యత వలన, గుంజలూరు గ్రామనామము ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"గుంజ అంటే స్త్రీ, గురిజ, ఉప్పళము, తప్పెట అని అర్థములు. గురిజ అంటే గుంజ అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :331,340)

290. గుంటి.పల్లి : చందం పేట ; స్థలనామ సూచి

"గుంటి అంటే చేనిభాగము, దున్న మొదలగువానికేర్పఱచుకొన్న భాగము. గుంట అంటే కొలను, పల్లము, భూపరిమాణ విశేషము, చెఱువు అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :332)

291. గుంట.పల్లి : నిడమనూరు ; చూ.ఆరో.290

292. గుండాల : గుండాల ; గ్రామనామ సూచి

"గుండ అంటే గుడ్డ యొక్క రూపాంతరము. గుండగి అంటే నీరుకోడి. గుండాడు అంటే దాసుడు. గుండము అంటే నిప్పులగుంట. గుండా అంటే ధీరుడు అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :332)

293.గుండేబోయిన.గూడెం : నేరేడు చర్ల ; శరీర సంబంద సూచి

"గుండె అంటే హృదయము, మనసు అని అర్థములు".(శబ్దరత్నాకరము,1994 :332)

294. గుండ్ల.పల్లి : గుండ్లపల్లి ; శిలానామ సూచి

ఈ గ్రామం చుట్టుప్రక్కల చిన్నవి, పెద్దవి గుట్టలు ఉన్నాయి. ఆ గుట్టల మీద చిన్నవి, పెద్దవి గుండ్లు ఉన్నాయి. అందువలన పూర్వము వాటి గుర్తుగా 'గుండ్ల పల్లి' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

1

"గుండు అంటే గుండ్రపుఱాయి, తూనికగుండు, పిరంగి గుండు, కపిలెగుండు, పెద్దఱాయి, కొండ అని అర్థములు" (శబ్దరత్నాకరము,1994 :332)

295. గుండ్ల.పల్లి : నల్లగొండ ; చూ.ఆరో.294

296. గుండ్ల.పల్లి : మఠంపల్లి ; చూ.ఆరో.294

297. గుండ్ల.పాడు : నేరేడు చర్ల ; చూ.ఆరో.294

298. గుండ్ల.సింగారం : నూతనకల్ ; చూ.ఆరో.294

299. గుండ్రం.పల్లి : చండూరు ; శిలానామ సూచి

"గుండ్రాయి (గుండు+ఱాయి)అంటే పొత్తరము అని అర్థము. పొత్తరము అంటే నూఱెడు గుండ్రాయి అని అర్థము. గుండ్రము అంటే వర్తులము అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :333,735)

300. గుండ్రాం.పల్లి : చిట్యాల ; చూ.ఆరో.299

301. గుంపులు : చివ్వెంల ; గ్రామనామ సూచి

ఈ గ్రామంలోని ప్రజలు, జంతువులు, పశువులు, గుంపులు, గుంపులుగా కనిపించటం వలన, ఈ గ్రామానికి 'గుంపుల' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"గుంపు అంటే ప్రాణిసమూహము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :333)

302. గుగ్గిల్లా.పూర్ : చందంపేట ; ధాన్యనామ సూచి

కందులు, పెసలు, మినుములు ఉడకపెడితే గుగ్గిళ్ళు తయారు అవుతాయి. ఈ గుగ్గిళ్ళను ప్రజలు తింటారు. పూర్వము ప్రజలు తినే గుగ్గిళ్ళ పేరుమీద, ఈ గ్రామానికి 'గుగ్గిల్లాపూర్' అనే పేరు ఏర్పడిందని గ్రామప్రజలు తెలియచేశారు.

"గుగ్గిళ్ళు అంటే ఉడుక వేసిన సెనగలు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :334)

303. గుజ్జ : నారాయణపూర్ ; గ్రామనామ సూచి

"గుజ్జు అంటే అనుక గురస ద్రవ్యము, గుంటక గుజ్జు, దూలపు గుజ్జు, బండి పఱపు గుజ్జు, పాపటపు గుజ్జు అని అర్థములు. గుజ్జు మామిడి అంటే పొట్టిదినుసు మామిడి అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :334)

1

304. గుడి.పల్లి : పెద్దఅడిసెర్ల పల్లి ; స్థలనామ సూచి

ఈ గ్రామంలో ఒక పెద్ద గుడి, చిన్నవి కొన్ని గుళ్లు ఉన్నాయి. అందువలన ఈ గ్రామానికి 'గుడిపల్లి' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"గుడి అంటే దేవాలయము అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :335)

305. గుడి.మల్కా.పురం : నారాయణాపూర్ ; చూ.ఆరో.304

306. గుడి.మల్కా.పురం : మేళ్ళచెఋవు ; చూ.ఆరో.304

307. గుడి.పురి : తిరుమలగిరి ; చూ.ఆరో.304

308. గుడి.బండ : కోదాడ ; చూ.ఆరో.304

309. గుడి.వాడ : కేతెపల్లి ; చూ.ఆరో.304

310. గునుగుంట్ల.పల్లి : నేరేడు చర్ల ; వంశ నామ సూచి

గునుగుంట్ల ఇంటిపేరు గలవాళ్ళు ఈ గ్రామంలో నివసిస్తున్నారు. పూర్వము వాళ్ళు గ్రామ పెద్దలు. అందువలన వారి ఇంటిపేరు గుర్తుగా గ్రామనామము ఏర్పడిందని, ఇంటిపేరు గలవాళ్ళు తెలియచేశారు.

311. గుమ్మడ.వల్లి : తుంగతుర్తి ; వృక్షనామ సూచి

గుమ్మడి చెట్లనుండి గమ్మడి కాయలు లభిస్తాయి. ఈ గుమ్మడి చెట్లవలన పూర్వము ఈ గ్రామానికి గుమ్మడ.వల్లి అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"గుమ్మడి అంటే కూశ్మాండము అని అర్థము. కూశ్మాండము అంటే గుమ్మడి, విశాచభేదము, భ్రూణవిశేషము అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :267,339)

312. గుమ్మడి.వల్లి : దేవరకొండ ; చూ.ఆరో. 311

313. గురిజాల : జాజిరెడ్డి గూడెం ; వృక్షనామ సూచి

"గురిజ అంటే గుంజ అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :340)

314. గురిజాల : శాలి గౌరారం ; చూ.ఆరో.313

1

315. గురునాథ్.పల్లి : వలిగొండ ; వ్యక్తినామ సూచి

"గురువు అంటే ఉపాధ్యాయుడు, బృహస్పతి, కులము పెద్ద, తండ్రి, తాత, అన్న, రాజు అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :340)

316. గుర్రం.పోడు : గుర్రం పోడు ; జంతునామ సూచి

పూర్వము ఈ గ్రామంలో గుర్రాలను పెంచే వాళ్ళు నివసించారని, అందువలన ఈ గ్రామానికి 'గుర్రం.పోడు' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"గుఱ్ఱము అంటే అశ్వము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :341)

317. గుర్రాల.దండి : బీబీనగర్ ; చూ.ఆరో. 316

318. గూడ.పూర్ : మునుగోడు ; గ్రామనామ సూచి

"గూడ అంటే వానకు తలమీద వేసికొనుటకై యల్లిన జమ్ము గూడ, తిరుపగూడ, నీళ్ళు చల్లెడు వెదురు బుట్ట, పూవులులోనగునవి యుంచెడు బుట్ట, మత్స్యములను పట్టెడి సాధన విశేషము, దొప్ప అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :342)

319. గూడూరు : మిర్యాల గూడ ; స్థలనామ సూచి

"గూడు అంటే పక్షిగృహము, గోడయందు దీపముంచుటకేర్పఱచిన చోటు, పంజరము, ఆకు గుడిసె అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :342)

320. గూడూర్ : బీబీనగర్ ; చూ.ఆరో. 319

321. గొట్టి.పర్తి : తుంగతుర్తి ; వృక్షనామవిశేషము

"గొట్టి అంటే ఒక దినుసు గడ్డ, కశేరుకము అని అర్థములు. కశేరుక అంటే స్త్రీ, వెన్నెముక, కమ్మరేగు, కొట్టి గడ్డ అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :227,346)

322. గొట్టి.ముక్కల : దేవరకొండ ; చూ.ఆరో. 321

323. గొనబోయిన.పల్లి : గుండ్ల.పల్లి ; వంశనామ సూచి

పూర్వము గొనబోయిన ఇంటిపేరు గల వాళ్ళు ఈ గ్రామపెద్దలు. అందువలన ఈ గ్రామనామము ఏర్పడిందని గొనబోయిన వాళ్ళు తెలియచేశారు.

1

324. గొల్ల.గూడ : ఆత్మకూర్(యస్) ; కులనామ సూచి

ఈ గ్రామంలో గొల్ల కులమునకు చెందిన చాలా కుటుంబాలవాళ్ళు నివసిస్తున్నారు. పూర్వము వాళ్ళు ఈ గ్రామ పెద్దలు. అందువలన ఈ గ్రామనామము ఏర్పడిందని గొల్ల కులం వాళ్ళు తెలియచేశారు.

"గొల్ల అంటే ద్వారాపాలకుడు, ధనపాలుడు, పశువులను మేపియు పాలు, పెరుగు అమ్మియు జీవించెడు జాతి. (గొల్లవాడు, గొల్లది), గొల్లడు అంటే గోపాలకుడు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :349)

325. గొల్ల.గూడ(ఆర్) : నల్లగొండ ; చూ.ఆరో.324

326. గొల్ల.పల్లి : వలిగొండ ; చూ.ఆరో.324

327. గోంఢ్రియాల : కోదాడ ; శబ్దనామ సూచి

ఈ గ్రామం చుట్టు అక్కడక్కడ గుట్టలు ఉన్నాయి. ఈ గుట్టల మీద పూర్వం 'మెకములు' నివసించేవి. ఇవి కుక్కలవలే ఉంటాయి. ఇవి కుక్కలను, ఆవుదూడలను, బర్రెదూడలను తింటాయి. ఇవి క్రూరమృగాలు. పూర్వం ఇవి రాత్రి సమయాలలో గోంఢ్రు, గోంఢ్రుమని పెద్దశబ్దాలు చేస్తూ అరిచేవి. ఇవి చేసే గోంఢ్రుమనే శబ్దాలు గుర్తుగా ఈ గ్రామానికి 'గోంఢ్రియాల'అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"గోంఢ్రించు అంటే పులికూయు, ఎలుగు కూయు అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :350)

328. గోకారం : వలిగొండ ; గ్రామనామ సూచి

"గోకు అంటే గీకు, గీఱు అని అర్థములు. గోకుడు పాఱ అంటే దోకుడు పాఱ అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :350)

329. గోగువాని.గూడెం : మిర్యాల గూడ ; గ్రామనామ సూచి

330. గోడ్.కొండ్ల : చింతపల్లి ; పర్వతనామ సూచి

"గోడు అంటే దు:ఖము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :351)

1

331. గోనె.కల్ : గుండ్లపల్లి ; గ్రామనామ సూచి

"గోనె అంటే అడ్డముగానడుమ గుట్టుపోసి ధాన్యమునించి యెద్దు మీద వేసెడు జనుపనార పట్టల సంచి. గోనె సంచి అంటే గోతము అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :352)

332. గోపరాజ్.పల్లి : వలిగొండ ; వ్యక్తినామ సూచి

333. గోపాల.పురం : తుర్క.పల్లి(యమ్) ;

గొల్లకులంలో జన్మించిన శ్రీకృష్ణుడినే గోపాలుడు అంటారు. ఈ గ్రామంలో గొల్లకులం వాళ్ళ కుటుంబాలు చాలా ఉన్నాయి. ఆ గోపాలుడి (శ్రీకృష్ణుని)ని గుర్తు చేసుకొనే విధంగా ఈ గ్రామనామము ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"గోపాలుడు అంటే గొల్లవాడు, రాజు అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :352)

334. గోపాల.పురం : నడిగూడెం ; చూ.ఆరో. 333

335. గోపాల.పురం : మోతె ; చూ.ఆరో. 333

336. గోపాల.పూర్ : నిడమనూరు ; చూ.ఆరో. 333

337. గోరంట్ల : నూతనకల్ ; పక్షినామ సూచి

"గోర అంటే గోరువంక పక్షి అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :352)

338. గోరంకల్.పల్లి : నక్రెకల్ ; చూ.ఆరో. 337

339. గోలన్.కొండ : ఆలేరు ; పర్వతనామ సూచి

"గోల అంటే ముగ్ధుడు, ముగ్ధ, స్త్రీ అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :353)

340. గౌరాయి.పల్లి : యాదగిరి గుట్ట ; శిలానామ సూచి

341. గౌరారం : కనగల్ ; గ్రామనామ సూచి

"గౌర అంటే బేహారి, వర్తకుడు అని; గౌరి అంటే స్త్రీ అని; గౌరు అంటే ఏనుగు అని; గౌరుడు అంటే చంద్రుడు, చందమామ అని అర్థములు".(శబ్దరత్నాకరము,1994 :355)

1

342. గౌరారం(టి) : గుండ్లపల్లి ; చూ.ఆరో.341

343. గౌస్.కొండ : గుండ్లపల్లి ; వ్యక్తి, పర్వతనామ సూచి

344. గౌస్.నగర్ : భువనగిరి ; చూ.ఆరో.343

345. చండూరు : చండూరు ; గ్రామనామ సూచి

"చండిక అంటే స్త్రీ, పార్వతి అని; చండిలుడు అంటే మంగలి, శివుడు అని; చండుడు అంటే ఒకనొక రాక్షసుడు, యమకింకరుడు అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :360)

346. చందం.పల్లి : నక్రెకల్ ; వృక్షనామ సూచి

"చందం అంటే స్త్రీ, గందము అని అర్థములు. గందపుమ్రాను (గందము+మ్రాను)అంటే చందన వృక్షము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :360)

347. చందం.పేట్ : చందంపేట ; చూ.ఆరో.346

348. చందన.పల్లి : నల్లగొండ ; చూ.ఆరో.346

349. చందు.పట్ల : చివ్వెంల ; గ్రామనామ సూచి

"చందిరుడు అంటే చంద్రుడు అని; చంద్రకి అంటే నెమలి, కవుజు అని; చంద్రము అంటే కర్పూరము, నీళ్ళు, బంగారు అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :360)

350. చందు.పట్ల : నక్రెకల్ ; చూ.ఆరో.346,349.

351. చందు.పట్ల : నూతనకల్ ; చూ.ఆరో.346,349

352. చందు.పట్ల : భువనగిరి ; చూ.ఆరో.346,349

353. చను.పల్లి : నడిగూడెం ; గ్రామనామ సూచి

354. చన్నంనేని.పల్లి : నడిగూడెం ; వంశనామ సూచి

పూర్వం చన్నంనేని ఇంటిపేరు గల వాళ్ళు ఈ గ్రామ పెద్దలు. అందువలన ఈ గ్రామనామము ఏర్పడిందని, ఇంటిపేరు గల వాళ్ళు తెలియచేశారు.

355. చన్నాయి.పాలెం : మఠంపల్లి ; గ్రామనామ సూచి

1

356. చల.కుర్తి : పెద్దవూర ; స్త్రీనామ సూచి

"చల అంటే స్త్రీ, లక్ష్మీ అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :363)

357. చలి.చీమల.పాలెం : వేములపల్లి ; కీటక నామ సూచి

358. చల్లూరు : రాజాపేట ; గ్రామనామ సూచి

359. చల్మెడ : మునుగోడు ; గ్రామనామ సూచి

360. చాంలేడు : గుర్రంపోడు ; గ్రామనామ సూచి

361. చాకిరాల : నడిగూడెం ; జలనామ సూచి

చాకలి కులం వాళ్ళు బట్టలను చాకిరేవులో ఉతుకుతారు. అందువలన ఈ గ్రామానికి 'చాకిరాల' అనే పేరు ఏర్పడిందని, గ్రామంలోని చాకలి కులం వాళ్ళు తెలియచేశారు.

362. చాడ : ఆత్మకూర్(యమ్) : గ్రామనామ సూచి

363. చామల.పల్లి : నాంపల్లి ; వృక్షనామ సూచి

"చామర పుష్పము అంటే పోకచెట్టు, మామిడి, మొగలి, ఱెల్లు అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :364)

364. చామా.పూర్ : ఆత్మకూర్(యమ్) ; వస్తునామ సూచి

"చామీకరము అంటే బంగారు, కనకము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :364)

365. చింత.కుంట : దేవంకొండ ; వృక్షనామ సూచి

పూర్వము ఈ గ్రామములో చాలా చింతచెట్లు ఉన్నాయని, ఆ చింత చెట్లకు చింతకాయలు, చింతపండ్లు చాలా ఉండేవని, అందువలన ఈ గ్రామానికి 'చింతకుంట' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"చింత అంటే 'చింత చెట్టు' అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :364)

366. చింత.గూడెం : గుర్రంపోడు ; చూ.ఆరో.365

367. చింత.పల్లి : చింతపల్లి ; చూ.ఆరో.365

1

368. చింత.పల్లి : పెద్దవూర ; చూ.ఆరో.365

369. చింత.పల్లి : మిర్యాల గూడ ; చూ.ఆరో.365

370. చింతల.పాలెం : పెద్దవూర ; చూ.ఆరో.365

371. చింతల.పాలెం : మేళ్ళచెరువు ; చూ.ఆరో.365

372. చింత్రియాల : చందం పేట ; గ్రామనామ సూచి

"చింతించు అంటే వగచు అని; వగచు అంటే శోకించు, పశ్చాత్తాపపడు, ఏడ్చు, దు:ఖించు అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :364,960)

373. చింత్రియాల : మేళ్ళచెరువు ; చూ.ఆరో.372

374. చిట్యాల : చిట్యాల ; గ్రామనామ సూచి

"చిట్ట అంటే ఆశ్చర్యము, చిన్నపొద అని; చిట్టా అంటే దినపు లెక్క అని; చిట్టి అంటే సోలయందు నాలుగవ భాగమయిన మాన విశేషము అని; చిట్టు అంటే తవుడు కలిసిన సన్ననూక అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :368,369)

375. చిట్యాల : దామెర చర్ల ; చూ.ఆరో.374

376. చిత్తంపాడు : నాంపల్లి ; గ్రామనామ సూచి

"చిత్త అంటే చిత్రానక్షత్రము, ఒక కార్తె పేరు అని; చిత్తము అంటే మనసు, మానసము, మది అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :370)

377. చిత్తలూరు : జాజిరెడ్డి గూడెం ; చూ.ఆరో.376

378. చిత్తలూరు : శాలిగౌరారం ; చూ.ఆరో.376

379. చిత్తా.పూర్ : వలిగొండ ; చూ.ఆరో.376

380. చిన.కాపర్తి : చిట్యాల ; పరిమాణ సూచి

381. చిన.పార్వతి.పురం : బొమ్మల రామవరం ; చూ.ఆరో.380

382. చిన.లక్ష్మీ.పురం : తుర్కపల్లి(యమ్) ; చూ.ఆరో.380

383. చిన.రేవలి : బీబీనగర్ ; చూ.ఆరో.380

1

384. చిన్న.అడిసెర్ల.పల్లి : దేవరకొండ ; చూ.ఆరో. 380

385. చిన్న.కందుకూర్ : చౌటుప్పల్ ; చూ.ఆరో. 380

386. చిన్న.కొండూర్ : యాదగిరి గుట్ట ; చూ.ఆరో. 380

387. చిన్న.నెమిల : నూతనకల్ ; చూ.ఆరో. 380

388. చిన్న.పడిశాల : మోత్కూర్ ; చూ.ఆరో. 380

389. చిన్న.మాదారం : కనగల్ ; చూ.ఆరో. 380

390. చిప్పాల.పల్లి : నార్కెట్ పల్లి ; గ్రామనామ సూచి

"చిప్ప అంటే కల్లు త్రాగెడు గిన్నె అని,టెంకాయ చిప్ప అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :372)

391. చిమిర్యాల : కోదాడ ; గ్రామనామ సూచి

"చిమ్మి అంటే పొగగూడు, పొగగొట్టము అని; చిమ్మి అంటే మీటు, వైచు, పొడుచుట అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :373)

392. చిమిర్యాల : నారాయణ పూర్ ; చూ.ఆరో. 391

393. చిరు.మర్తి : వేముల పల్లి ; గ్రామనామ సూచి

"చిరి అంటే చిలుక అని, చిరుక అంటే స్త్రీ, ఈల పురుగు, చిమ్మట అని అర్థములు".

394. చిర్ర.గూడుర్ : మోత్కూర్ ; గ్రామనామ సూచి

"చిట్ట అంటే కోపము అని, చిట్టి అంటే ఒక దినుసు కూరాకు అని, చిట్టు అంటే కోపము అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :375)

395. చిలుకూరు : చిలుకూరు ; గ్రామనామ సూచి

"చిలుకు అంటే చిందు, ప్రసరించు, బాణము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :376)

396. చిల్క.మర్తి : పెద్దఅడిసెర్ల పల్లి ; పక్షినామ సూచి

1

"చిలుక అంటే శుకము అని; శుకము అంటే చిలుక, దిరిసెనము అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :376,1053)

397. చిల్లా.పురం : నారాయణపూర్ ; గ్రామనామ సూచి

"చిల్ల అంటే కతకము అని; చిల్లపెంకు అంటే పగిలిన కుండ యొక్క చిన్న పెంకు అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :376,377)

398. చిల్లా.పురం : మిర్యాల గూడ ; చూ.ఆరో. 397

399. చిల్లె.పల్లి : నేరేడు చర్ల ; గ్రామనామ సూచి

400. చివ్వెంల : చివ్వెంల ; గ్రామనామ సూచి

"చివ్వ అంటే కలహము, సన్నని చిన్న నిడుపాటి కొమ్మ అని అర్థము".

(శబ్దరత్నాకరము,1994 :377)

401. చీకటి.మామిడి : బొమ్మలరామవరం ; వృక్షనామ సూచి

"చీకటి అంటే అంధకారము అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :378)

402. చీకటి.మామిడి : మనుగోడు ; చూ.ఆరో. 401

403. చీదేల : పెన్‌పహాడ్ ; గ్రామనామ సూచి

404. చీమల.కొండూర్ : భువనగిరి ; కీటక, పర్వతనామ సూచి

ఈ గ్రామం ప్రక్కన పెద్ద గుట్ట ఉన్నది. దీని చుట్టు ప్రక్కల చిన్నవి, పెద్దవి చీమల పుట్టలు ఉండేవి. పూర్వము ఆ పుట్టలలో రకరకాల చీమలు ఉండేవని, అందువలన ఈ గ్రామానికి 'చీమల కొండూర్' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"గుట్ట అంటే చిన్న కొండ, రాశి, కొండ అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :334)

405. చెట్ల.చెన్నారం : కనగల్ ; గ్రామనామ సూచి

406. చెన్నారం : కనగల్ ; గ్రామనామ సూచి

"చెన్నగి అంటే పొట్ట టెంకాయ చెట్టు, ధాన్య విశేషము అని; చెన్ను అంటే అందము, విధము అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :384)

1

407. చెన్నారం : తిరుమలగిరి ; చూ.ఆరో.406

408. చెన్నారం : దేవరకొండ ; చూ.ఆరో.406

409. చెన్నారి.గూడెం : చిలుకూరు ; చూ.ఆరో.406

410. చెరుకు.పల్లి : కేతెపల్లి ; వృక్షనామ సూచి

చెరుకు గడల వలన చెరుకు రసము, చక్కెర(పంచదార) లభిస్తుంది. పూర్వము ఈ గ్రామములోని భూములలో చెరుకు పంటను ఎక్కువగా పండించేవారని, అందువలన ఈ గ్రామానికి 'చెరుకు పల్లి' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

411. చెరుకు.పల్లి : గుండ్లపల్లి ; చూ.ఆరో.410

412. చెరువు.అన్నారం : కట్టంగూరు ; జలనామ సూచి

ఈ గ్రామం ప్రక్కన పెద్ద చెరువు ఉన్నది. ఆ చెరువును సూచించే విధంగా ఈ గ్రామము ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

"చెరువు అంటే దొరువు, నడబావి, కొలను అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :385,563)

413.చెరువు.ఘట్ : నార్కెట్‌పల్లి ; చూ.ఆరో.412

414. చెరువు.పల్లి : తిప్పర్తి ; చూ.ఆరో.412

415. చెర్ల.గౌరారం : కనగల్ ; చూ.ఆరో.412

416. చెర్ల.పల్లి : నల్లగొండ ; చూ.ఆరో.412

417. చేపూర్ : గుర్రంపోడు ; గ్రామనామ సూచి

418. చొల్లేడు : మునుగోడు ; సంఖ్యానామ సూచి

419. చొల్లేరు : యాదగిరి గుట్ట ; జలనామ సూచి

420. చౌట.పల్లి : మఠంపల్లి ; గ్రామనామ సూచి

421. చౌటుప్పల్ : చౌటుప్పల్ ; గ్రామనామ సూచి

422.. చౌదం.పల్లి : నార్కెట్ పల్లి ; గ్రామనామ సూచి

423. చౌళ్ళ.రామారం : మోత్కూర్ ; స్థలనామ సూచి

424. జంగం : నారాయణపూర్ ; కులనామ సూచి

"జంగముడు అంటే జంగమువాడు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :415)

425. జంగం.పల్లి : యాదగిరి గుట్ట ; చూ.ఆరో.424

426. జంగంరెడ్డి.గూడ : తిప్పర్తి ; చూ.ఆరో.424

427. జంగమాయి.గూడ : కనగల్ ; చూ.ఆరో.424

428. జగత్.పల్లి : పోచంపల్లి ; గ్రామనామ సూచి

"జగతి అంటే స్త్రీ, లోకము, జనము, భూమి అని అర్థములు".

(శబ్దరత్నాకరము,1994 :415)

429. జగన్నాథ.పురం : మునగాల ; పురుషదేవతానామ సూచి

430. జప్తి.వీరప్ప.గూడెం : మిర్యాలగూడ ; వ్యక్తినామ సూచి

431. జమస్తాన్.పల్లి : మునుగోడు ; వ్యక్తినామ సూచి

432. జమ్మిల.పేట : బీబీనగర్ ; గ్రామనామ సూచి

433. జయ.పల్లి : బీబీనగర్ ; గ్రామనామ సూచి

"జయ అంటే స్త్రీ, పార్వతి, గెలుపు అని అర్థములు". (శబ్దరత్నాకరము,1994 :416)

434. జల.రాజాపేట : జలనామ సూచి

"జలము అంటే నీళ్ళు అని అర్థము". (శబ్దరత్నాకరము,1994 :417)

435. జలాల్.పూర్ : తిరుమల గిరి ; వ్యక్తినామ సూచి

436. జలాల్.పూర్ : పోచంపల్లి ; చూ.ఆరో.435

437. జలాల్.పూర్ : బొమ్మలరామారం ; చూ.ఆరో.435

438. జానకి.పూర్ : మోత్కూర్ ; స్త్రీనామ సూచి

439. జానాల.దిన్నె : నేరేడు చర్ల ; గ్రామనామ సూచి

440. జాన్‌పాడు : నేరేడు చర్ల ; వ్యక్తినామ సూచి

441. జామ.పల్లి : బీబీనగర్ ; వృక్షనామ సూచి

పూర్వము ఈ గ్రామ చుట్టు ప్రక్కల చాలా జామ చెట్లు ఉండేవని, అందువలన ఈ గ్రామానికి 'జామపల్లి' అనే పేరు ఏర్పడిందని గ్రామ ప్రజలు తెలియచేశారు.

442. జిబ్లక్.పల్లి : పోచంపల్లి ; గ్రామనామ సూచి

443. జునూత్ల : గుర్రం పోడు ; గ్రామనామ సూచి

444. జూలూరు : పోచం.పల్లి ; గ్రామనామ సూచి

445. జెర్రిపోతుల.గూడెం : చిలుకూరు ; కీటకనామ సూచి

"జెఱ్ఱి అంటే పెక్కు కాళ్ళు గల ఒక పురుగు". (శబ్దరత్నాకరము,1994 :424)

446. జైకేసారం : చౌటుప్పల్ ; గ్రామనామ సూచి

447. జైన్.పల్లి : బీబీనగర్ ; మతనామ సూచి

448. టంగుటూరు : ఆలేరు ; గ్రామనామ సూచి

